nindam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఆగస్టు 3, 2025 | సంపుటి - 21 | సంచిక 319 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# పాలన పరుగులు

- క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్న కలెక్టర్లు
- సంక్షేమ, అభివృద్ధి పథకాల పరిశీలన
- నిరంతరం పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

## సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల ఫలితం



నాలుగు గోడల మధ్య కాదు... ప్రజల్లోకి వెళ్లాలి... ప్రజా సమస్యలు తెలుసుకోవాలి... ఎప్పటికప్పుడు వాటి పరిష్కారానికి కృషి చేయాలంటూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పదే పదే కలెక్టర్లు, ఇతర అధికారులకు సూచిస్తుంటారు.. కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించడం... వివిధ పథకాలపై నిరంతర పర్యవేక్షణతో కలిగే ప్రయోజనాలను ప్రతి సమావేశంలో సీఎం వివరిస్తుంటారు... కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాలు ఇప్పుడు క్షేత్ర స్థాయిలో కనిపిస్తున్నాయి.

**హైదరాబాద్, ఆగస్ట్ 2 (నినాదం):**

పాఠశాలలు, వసతిగృహాలు, ఆసుపత్రుల తనిఖీలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ ఇలా ప్రతి దానిపైనా గతంలో ఎన్నడూ లేనంతగా పర్యవేక్షణ కొనసాగుతోంది. జిల్లాల్లో కలెక్టర్ల తనిఖీలు... పర్యటనలు.. తీసుకున్న నిర్ణయాలు ఇలా ప్రతిదానిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సైతం ప్రగతి నివేదికలు తెప్పించుకుంటున్నారు. దీంతో క్షేత్ర స్థాయిలో పాలన పరుగులు తీస్తోంది...

### ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి

వాన రాకడ...ప్రాణం పోకడ ఎవరికీ తెలియదనేది పాత సామెత.. ఇప్పుడు మాత్రం వాన ఎప్పుడు వస్తుందో.. ఏ ప్రాంతంలో వస్తుందో.. గాలుల తీవ్రడ, వడగళ్లు, పిడుగులు ఎక్కడెక్కడ పడతాయో సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ముందే తెలిసిపోతోంది...దీంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కలెక్టరేట్ల నుంచి ముందుగానే జిల్లా యంత్రాగాన్ని అప్రమత్తం చేస్తున్నారు. వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుందని భావిస్తున్న మండలాల ప్రజలకు తక్షణ సహాయం అందేలా హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నారు.. దీంతో గత ఆరు నెలల్లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోలేదు. వర్షాలు,ఇతర విపత్తుల సమయంలో

▸▸తరువాయి2లో..



సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ దాసరి హరిచందన

# లారీలకు లాభం.. కమిటీలకు నష్టం

- ర్యాంపుల్లో వానాకాలం ఇబ్బందులు
- భారమౌతున్న ర్యాంపుల నిర్వహణ
- వర్షాకాలం రీచ్‌లు నడపలేమని చేతులెత్తేయబోతున్న కమిటీలు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)**

నాణానికి ఒకవైపు బొమ్మ మరోవైపు బొరుసు ఉన్నట్లే ఇసుక ర్యాంపుల్లో లాభాలతోపాటు వానాకాలం కష్టాలు, నష్టాలు కూడా కళ్ళముందు కనిపిస్తున్నాయి. వేసవిలో రెండు మూడు జెసిబీలతో ఇసుక లోడింగ్, ట్రాన్స్‌పోర్ట్ పనులు చకచకా అయ్యేవి. ఇపుడు వర్షాకాలం బురదమయమైన రోడ్డులో లారీలకు ఇసుక లోడ్ చేసి పంపడానికి 78 జెసీబీలు వాడాల్సి వస్తోంది. పరిస్థితిని బట్టి కొన్నిసార్లు పది జెసీబీలు కూడా పెట్టి పని పూర్తి చేయిస్తున్నట్లుగా కమిటీ సభ్యులు చెప్పడం గమనార్హం.

**ఇసుక ర్యాంపుల్లో వానాకాలం కష్టాలు పడలేక,**

అదనపు ఖర్చులు భరించలేక కొన్నాళ్ళపాటు ర్యాంపులు బంద్ చేయడం తప్ప మరోమార్గం లేదని రీచ్ కమిటీలు టీజీఎండీసీ అధికారులకు చెప్పి చేతులు ఎత్తేసే ఆలోచనలో ఉన్నారు. కష్టాలు, నష్టాలు తాము ప్రత్యక్షంగా ఎదుర్కొంటుంటే లారీల వాళ్ళు ఇలా వచ్చి అలా ఇసుక పట్టుకపోయి లారీ రాజధానిలో 70 నుంచి 90 వేలకు అమ్ముకొని అధిక లాభాలు పొందుతున్నారని రీచ్ కమిటీలు, రేజింగ్ కాంట్రాక్టర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటు ప్రభుత్వానికి, ఇటు ఇసుక రీచ్ కమిటీలకు మేలు చేసే సరికొత్త పాలసీ తీసుకరావాలని, లేదంటే నిర్వహణ భారమై గోదావరి తీరంలో ఇసుక ర్యాంపులు మూతపడే అవకాశం లేకపోలేదు."

వానాకాలంలో ఇసుక ర్యాంపుల నిర్వహణ తడిసి మోపెడు అవుతోందని రీచ్ కమిటీలు గగ్గోల పెడుతున్నాయి. తమని కష్టాలు, నష్టాలపాలు చేసే విధానం మారిస్తే తప్ప ర్యాంపులు వానాకాలంలో నడపలేమని కమిటీ సభ్యులు కరాకండిగా చెబుతున్నారు. వేసవిలో ఇసుక ఒడ్డుకు చేర్చడానికి లేదా లారీలకు లోడింగ్ చేసి పంపడానికి ర్యాంపుకి రెండు మూడు జెసిబీలు సరిపోతున్నాయి. ఎక్కడైనా లారీ రోడ్డు దిగినా లేదా బోల్తా పడినా ప్రోబ్లమ్ క్లియర్ చేయడానికి అదనంగా మరో జెసీబీ అది కూడా కొన్నిగంటలు పెడితే సరిపోయేది.

▸▸తరువాయి2లో..



రైతులకు అందుబాటులో

## సాంకేతిక పరిజ్ఞానం

- అన్నదాతలు ఆర్థికంగా లబ్ది పొందాలన్నదే నా లక్ష్యం
- వీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' ప్రారంభించిన సీఎం చంద్రబాబు



6

ట్రంప్ చెంప చెళ్లుమనిపించిన

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

డెడ్ ఎకనామీ అంటూ చేసిన ప్రకటనపై ఏఐ దిమ్మతిరిగే సమాధానం

భారత్ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తోందని జవాబు



6

మోడీ స్వదేశీవస్తు నినాదం

ఇతర దేశాలపై ఆధారపడకుండా సాగాలి

ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో వ్యాఖ్యలు

20వ విడత

## కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల

వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ

2



ఓబీసీ రిజర్వేషన్‌ల

## అమలుకు కట్టుబడి ఉన్నాం

బీజేపీకి చిత్తశుద్ధి లేదు • దేశ రాజధానిలో అర్డినెన్స్ జాప్యంపై ధర్నా చేస్తం • రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మల్హర్, (నినాదం):**

ఓబీసీ 42శాతం రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచెర్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

12లో..

సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల

## పునర్వ్యవస్థీకరణ

- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రేటెడ్ భవనాలు
- గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు
- రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,ఆగస్ట్2(నినాదం):**

ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీ కరించడంతో పాటు– కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు.

2లో..



కేంద్రం సహకరించకపోయినా

### ఇందిరమ్మ ఇండ్లు ఆగవు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## రైతును రారాజును చేయడమే మోదీ లక్ష్యం

- 11 ఏళ్లలో రూ.71 లక్షల కోట్లు ఖర్చు
- టెన్త్ ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తా
- సైకిళ్ల పంపిణీకి దేశవ్యాప్తంగ ప్రచారం
- ప్రభుత్వ స్కూళ్ల బలోపేతానికి మరింత కృషి
- కేంద్ర మంత్రి బండి సంజయ్

## భద్రాద్రి జిల్లాకు రాష్ట్రస్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డు

**గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)**

వెనుకబడిన జిల్లాల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ తీసుకొచ్చిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రాజ్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు అవార్డు ప్రధానం చేశారు.

3లో..



పింఛన్లు పెంచకపోతే

## గద్దెదిగి పోవాల్సిందే



- హామీల అమలుపై నిలదీయడంలో ప్రతిపక్షం విఫలం
- మహాగర్జనలో మందకృష్ణ మాదిగ

2లో..

**కొడంగల్, ఆగష్టు 02 (నినాదం)**

ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం వృద్ధులు, వికలాంగులు,వితంతువుల పింఛన్లు పెంచి ఇవ్వాలనీ, అలాచేయకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్దెదిగిపోవాలనీ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సీఎంకి సవాలు చేశాడు.

## దోచుకున్నది దాచుకోవడానికే సింగపూర్‌కు

- చంద్రబాబు 30 ఏళ్లలో 58 సార్లు సింగపూర్ టూర్
- చంద్రబాబు ఏక్ నంబర్.. బేటా దస్ నంబర్
- ఈశ్వరన్‌తో బాబుకు వాణిజ్య సంబంధాలు
- మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శలు

వివరాలు 5లో..

## లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

- బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు
- దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి
- మేము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం
- అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం
- కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్

2లో..





మంత్రి కొండా సురేఖకు

## నాంపల్లి కోర్టు షాక్

**కెటిఆర్ పరువునష్టం కేసులో క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం**



**హైదరాబాద్,ఆగస్ట్2(నినాదం):**

మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్ ఇచ్చింది. మంత్రిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఫోన్ ట్యాంపింగ్, డ్రగ్స్, టాలీవుడ్ హీరోయిన్ సమంత విడాకుల వ్యవహారంలో కొండా సురేఖ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు.

2లో..

# పాలన పరుగులు..





**మొదటిపేజీ తరువాయి**

తక్షణమే స్పందించేందుకు అత్యవసర స్పందన బృందాలను ఏర్పాటు చేశారు. ఆ బృందాలు అందు బాటులో ఉంటున్నాయి.

వర్షా కాలం కావడంతో వ్యాధుల విజృంభణ ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో జిల్లా ప్రధానసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్లు సందర్శిస్తు న్నారు... వైద్యుల హాజరు... మందుల లభ్యత, ఇతర వసతులను పరిశీలిస్తున్నారు.. ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనే సరి చేస్తున్నారు...

వర్షా కాలంలో పశువులకు సైతం వ్యాధులు వస్తుంటాయి... పశువులు, గొర్రెల పెంపకందారులకు జీవనాధరమైన గొర్రెలు, మేకలకు టీకాలు వేయిస్తు న్నారు.. ఆ శిబిరాల నిర్వహణ... మందుల పంపిణీని కలెక్టర్లు పర్యవేక్షిస్తున్నారు...

ఐటీడీఏ పరిధిలోని తండాలు, గిరిజన గూడేలను వైద్యారోగ్య సిబ్బంది సందర్శించి అక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, అవసరమైన వారిని జిల్లా, రాష్ట్ర రాజధానిల్లోని ప్రధాన ఆసుపత్రులకు తరలించడం చేయిస్తున్నారు. గిరిజన గూడేల్లో పారిశుద్ధ్యం మెరుగుకు తగిన చర్యలు తీసుకుంటు న్నారు..

కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు పాఠశాలలు, వసత ిగృహాలను పరిశీలిస్తున్నారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత పరిశీలించడంతో పాటు హాస్టళ్లలో వసతులను పరిశీలిస్తున్నారు. అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. పుస్తకాలు, యూనిఫాంల పంపిణీ, ఉపాధ్యాయుల హాజరు, విద్యా బోధన, విద్యార్థుల ప్రతిభను పరిశీలిస్తున్నారు.

సాగు కాలం కావడంతో ఎరువులు, పురుగు మందుల లభ్యత.. ఆయా దుకాణాల్లో నిల్వలు, రికార్డులను అధికారులు పరిశీలిస్తున్నారు. రైతుల అవసరాలకు తగినట్లు ఎరువుల సరఫరాకు కృషి చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సక్రమంగా అమలు చేసేందుకు కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావడంతో కలెక్టర్లు గ్రామాల్లో పర్యటిస్తూ నిర్మాణ నాణ్యత, సిమెంట్, ఇసుక లభ్యత, లబ్ధిదారులతో మాట్లాడుతూ వేగవంతమైన నిర్మాణాలకు తోడ్పడుత న్నారు.

దాదాపు దశాబ్దకాలం తర్వాత గ్రామాల్లో రేషన్ కార్డుల సరఫరా జరుగుతోంది. రేషన్ కార్డులకు సంబంధించి కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వచ్చిన దరఖాస్తులు, వాటి పరిశీలన, అర్హులకు కార్డుల జారీ, పంపిణీని స్వయంగా పర్యవేక్షిస్తుండడంతో లబ్ధి దారులు సంతోషిస్తున్నారు.

# లారీలకు లాభం.. కమిటీలకు న(క)ష్టం



**మొదటిపేజీ తరువాయి**

కానీ వర్షాకాలం వచ్చాక రోడ్లు బురదమయమై గోతులుపడి ఇసుక లారీలు ఎక్కడ దిగబడ తాయో, బురదలో కూరుకపోతాయో, రోడ్డు అక స్మాత్తుగా క్రుంగి లారీలు ఎక్కడ పడిపోతాయో, ఎటువైపు నుంచి ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియక కమిటీ సభ్యులు, కాంట్రాక్టర్లు తెగ టెన్షన్ పడుతున్నారు. గుండెల నిండా భయంతో ఇసుక ర్యాంపులు నడుపుతున్నామని వాపోతు న్నారు. ఇసుక లోడుచేసి ఇక తమ బాధ్యత అయి పోయిందని పట్టించుకోకుంటే సరిపోతుందని, అయితే మళ్ళీ ఆ లారీల వాళ్ళు తమ ర్యాంపుకి రారేమో అనే భయం. అందుకే కడుపుకి వేళకి తిండి కూడా తినకుండా దగ్గర ఉండి లారీలను ర్యాంపులోకి, ర్యాంపు నుంచి బయటకు, మరికొన్ని సార్లు మండల సరిహద్దులు దాటించ డానికి ర్యాంపు నిర్వాహకులు పడరానిపాట్లు పడుతున్నారనేది యదార్ధం. ఇవన్నీ కళ్ళ ముందు కనిపిస్తున్న దృశ్యాలు, రీచ్ కమిటీలు, రేజింగ్ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న ప్రధాన ఇబ్బందులు. వానాకాలంలో ర్యాంపుల వలన వచ్చే ఆదాయం కంటె కష్టాలు, నష్టాలే అధిక మని, ఈ బాధలు భరించలేక పోతున్నామని ఇసుక రీచ్ కమిటీల మహిళలు వాపోతున్నారు. తమని తీవ్ర ఇబ్బందులపాలు చేసే ఇసుక ర్యాంపులు వర్షాకాలంలో ప్రభుత్వం బంద్ పెడితేనే బెటర్ అనే అభిప్రాయం మెజారిటీ కమిటీలు వ్యక్తంచేస్తున్నాయి రేజింగ్ కాంట్రా క్టర్లు ఇసుక ర్యాంపుల్లో వానాకాలం అవస్థలను ఇప్పటికే రాష్ట్ర మైనింగ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినట్లు విశ్వసనీయ సమాచారం. వానాకాలం జరిగే నష్టాన్ని కొంతైనా ప్రభుత్వం భర్తీ చేసే చర్యలు తీసుకుంటుందని ఒకవైపు రేజింగ్ కాంట్రాక్టర్లు, మరోవైపు ఇసుక రీచ్ కమిటీ మహిళలు వేయికళ్ళతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం వైపు ఆశగా ఎదురుచూ స్తున్నారు. సర్కార్ నిర్ణయాన్ని బట్టి తదుపరి స్టెప్ వేయాలనేది వారి ఆలోచనగా తెలుస్తోంది.

**లాభం లారీలది.. కష్టం కమిటీలది**

వానాకాలం ఇసుక ర్యాంపుల్లో కమిటీలు, కాంట్రాక్టర్లు కష్టనష్టాలు పడుతుంటే లారీల వాళ్ళు లాభాలు గడిస్తున్నారు. ఇసుక కొనుగోలు, రవాణా ఖర్చులు కలిపి చర్ల నుంచి హైదరాబాద్‌కి చేరడానికి సుమారు 30 నుంచి 35 వేలు అవుతుంది. కానీ హైదరాబాద్‌లో ఇసుక క్వాలిటీని బట్టి ఒక్కో లారీ ఇసుక 70 నుంచి 90 వేలకి అమ్ముతున్నట్లుగా సమాచారం. గుట్టుచప్పుడు గాకుండా అదనపు బకెట్స్ వేయించుకుంటే అది డ్రైవర్లకి మరింత లాభం. దీనిని బట్టి చూస్తే లారీ ఒక్క ట్రిప్‌కే మినిమమ్ డబుల్ బెనిఫిట్ అన్నమాట. రీచ్ కమి టీలకు లేదా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కంటే లారీ యజమానులకే ఎక్కువ బెనిఫిట్ కలుగు తోందనేది వాస్తవం. అందుకే వేల సంఖ్యలో లారీలు ఇసుక కోసం ర్యాంపులకు పరుగులు తీస్తున్నాయి. లారీలకు లాభాలు తెచ్చిపెడు తున్న ప్రభుత్వం ర్యాంపుల నిర్వహణలో అష్టక ష్టాలు పడుతూ వానాకాలంలో నష్టాలు చవిచూ స్తున్న తమ గురించి ఆలోసించాలని శాండ్ రీచ్ కమిటీలు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాయి. సంబంధిత అధికారులు కూడా తమ బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోవా లని ఇసుక రీచ్ కమిటీల మహిళలు కోరుతున్నారు.

# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ



**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అను గుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరి పాలనకు ఇబ్బంది లేకుండా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టు-కొని పున ర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలి నవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టు-కొని ఒకే చోట ఇంటిగ్రే-టె-డ్ కార్యాలయాన్ని నిర్మించా లని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి , పఠాన్‌చెరువు కలిపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యా ధునిక వసతులతో కార్పోరేట్ స్థాయిలో ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు- వెల్ల డిరచారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తిం చాలని అధికారులను ఆదేశించారు. ఇంటి గ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమ వుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటగా హైద రాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేం ద్రనగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయా లను, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యా లయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాల యంగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రే-టె-డ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటు-ందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి ఈ బిల్డింగ్ నమూనాకు తుది రూపునిస్తామని, వీలైనంత త్వరితగతిన ఈ భవనానికి శంకుస్థా పన చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# రైతును రారాజును చేయడమే మోదీ లక్ష్యం

**కరీంనగర్ బ్యూరో (నినాదం):**



ఎద్దు ఏడ్చిన వ్యవసాయం... రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గత 11 ఏళ్లలో రైతుల సంక్షేమం, వ్యవసాయం, అనుబంధ రంగాలకు దాదాపు రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత మోదీ సర్కార్ కే దక్కిందన్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదం డిలో పదోతరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ, కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మట్లాడారు. రైతును రారాజు చేయడమే లక్ష్యంగా నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే కిసాన్ సమ్మాన్ నిధి పేరిట గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3.89 లక్షల కోట్లను జమ చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రములో ఇప్పటివరకు 30 లక్షల 80 వేల మందికిపైగా రైతుల ఖాతాల్లో రూ.13 వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు.ప్రధానమంత్రి కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసి నుంచి ప్రధాని నరేంద్రమోదీ చేసిన ప్రసంగాన్ని వర్చువల్ గా బండి సంజయ్ తిలకించారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతు కరీంనగర్ జిల్లాలో లక్షా 81 వేల 305 మంది రైతుల ఖాతాల్లో రూ.36 కోట్ల 26 లక్షల 10 వేలను.. ప్రపంచంలోనే ఇంత పెద్ద గొప్ప స్కీం మరొకటి లేదు. దళారులు, పైరవీలతో పనిలేకుండా నేరుగా ఏటా రూ.6 వేలను మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఢిల్లీలో ఎంపీలు సైకిళ్ల పంపిణీ గురించి అడుగుతున్నారు.. పార్లమెంట్ నియోజకవర్గంలో టెన్త్ విద్యార్థులకు అందించే సైకిళ్ల పంపిణీకి అద్భుతమైన స్పందన లభిస్తోంది. దేశవ్యా ప్తంగా విస్తృత ప్రచారం జరుగుతోంది. ఢిల్లీలో చాలా మంది ఎంపీలు ఇదే విషయంపై అడుగుతున్నారని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. సైకిళ్ల పంపిణీకి ప్రధాన కారణం ప్రజా సంగ్రామ యాత్రలో నిర్మల్ జిల్లాలో అనుభవాలేనని.. స్కూల్ వెళ్లడానికి సైకిల్ లేక చదువుకు దూరమైన విద్యార్థి దుస్థితిని చూసిన తరువాతే సైకిళ్ల పంపిణీ చేయాలనే ఆలోచన వచ్చిందన్నారు. అంబేద్కర్ లాంటి మహనీయుడు ఎన్ని అవమానాలు పడినా, సమాజం చీదరించుకున్నా, హేళనకు గురైనా చదువును వదల లేదని గుర్తు చేశారు. ఉన్నత చదువులు చదివి మనకు రాజ్యాంగాన్ని అందించారని అన్నారు. అనంతరం చొప్పదండి మండలంలోని పలువురు విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు.

**కేంద్ర మంత్రి గొప్ప సంకల్పం చేశారు**

కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ..కేంద్రమంత్రి గొప్ప సంకల్పం చేసి పార్లమెంట్ పరిధిలో పదో తరగతి విద్యార్థు లకు 20వేల సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టినందుకు ధన్య వాదాలు తెలిపారు. సైకిళ్లు పంపిణీ చేస్తున్న పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందన్నారు. త్వరలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించే ప్రత్యేక తరగతులకు వెళ్లేందుకు సైకిళ్లు ఉపయోగపడతాయన్నారు.కష్టాలు చూసి భయపడకుండా లక్ష్యం ఎంచుకొని ముందుకు సాగితే ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు సద్వి నియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. డీఈవో చైతన్య జైనీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరిగేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రిని పలువురు సన్మానించారు. అనంతరం పలువురు విద్యార్థులు కేంద్రమంత్రికి రాఖీలు కట్టారు.కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, డీఏవో భాగ్యలక్ష్మి తహసీల్దార్ నవీన్, చొప్పదండి మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఇతర శాఖల అధికారులు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ తదితరులు పాల్గొన్నారు .

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

**కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్2(నినాదం):**



మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పని చేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూ పిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు. ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడిరచారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు.ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజా రిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోం దని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు.

# దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

- సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం
- దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్
- పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది
- రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ
- 75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ
- మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం
- కాంగ్రెస్ న్యాయ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,ఆగస్ట్2(నినాదం):**

దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్య తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్య తర్వాతే వచ్చాయని తెలిపారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్య్ర కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడిర చింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయినప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు.

# పింఛన్లు పెంచకపోతే గద్దెదిగి పోవాల్సిందే

**మొదటిపేజీ తరువాయి**

శనివారం కొడంగల్ లో ఏర్పాటు చేసిన మహాగర్జన సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, నిలదీయ డంలో ప్రతిపక్ష పార్టీ కూడా అధికార పార్టీని నిలదీయడంలో విఫలమైం దని ఎద్దేవా చేశారు. వృద్ధులు, వికలాంగులు,వితంతువుల కు తాము అధి కారంలోకి వచ్చాక పింఛన్లు పెంచి ఇస్తామని గారడీ మాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి, రెండేళ్ళు గడుస్తున్నా పింఛన్లు పెంచకపో వడమేంటనీ మండిపడ్డారు. ఇచ్చిన మాటప్రకారం పింఛన్లు పెంచకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పక్కరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిందని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తుంటే, చంద్రబాబు కాలేజీలో చదువుకున్న రేవంత్ రెడ్డి ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. అడిగేవాళ్ళు అడగడం లేదని, ఇచ్చేవాళ్ళు ఇవ్వడం లేదని అధికార, ప్రతిపక్ష నాయకు లకు చురకలంటించారు. ఏళ్ళతరబడి తాను ప్రజల పక్షాన కొట్లాడుతూనే ఉన్నానని, ప్రజల కోసమే తన పోరాటం కొనసాగుతుందని అన్నారు.పిం ఛన్ల పెంపుపై ఈ నెల 13న హైదరాబాద్ లోని ఎల్బీస్టేడియం లో మహాగ ర్జన చేయబోతున్నామనీ, అప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు పెంచక పోతే ప్రభుత్వాన్ని కూలగొడతామనీ అన్నారు. ఈకార్యక్రమంలో విహెచ్ పిఎస్ జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, రాంబాబు, ఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షుడు డా"మున్నంగి నాగరాజు మాదిగ, జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివమాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు సొట్ట నరేంద్ర మాదిగ, జిల్లా అధ్యక్షుడు పిల్లికండ్ల ఆనంద్ మాదిగ,తెలంగాణ ఉద్యమ కారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎర్రన్ పల్లి శ్రీనివాస్,అంజిమాదిగ, మల్కన్న మాదిగ అంబేద్కర్ ప్రజాసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు, అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చెవిటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

**వారణాసి, నినాదం:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధా నమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు- శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతు న్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

**మొదటిపేజీ తరువాయి**

కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి సురేఖపై చర్యలు తీసుకో వాలంటూ పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రాథమిక సాక్ష్యాలను పరిశీలించిన నేపథ్యంలో కొండా సురేఖపై ఆగస్టు 21లోగా క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితురాలికి నోటీసు జారీ చేయాలని స్పష్టం చేసింది. కేటీఆర్‌పైన మంత్రి నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ కేటీఆర్ తరఫున న్యాయవాది వాదనలతో కోర్టు ఏకీభవిం చింది. ఫిర్యాదుతోపాటు సాక్ష్యుల వాంగ్మూలాలు, డాక్యుమెంట్స్‌ను పరిశీ లించిన తర్వాత ఆదేశాలు జారీ చేసింది. నిందితురాలు కొండా సురేఖపై ప్రాథమిక కేసు ఉన్నట్లు నాంపల్లి కోర్టు గుర్తించింది.

# కేంద్రం సహకరించకపోయినా ఇందిరమ్మ ఇండ్లు ఆగవు

**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉన్నాకూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడలేదని, కేంద్రం అనేక నిబంధనలతో కొర్రీలు వేస్తోందన్నారు. ఒక్కో ఇంటికి గ్రామీణ ప్రాంతాల్లో రూ. 72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 1.52 లక్షలు కేంద్రం ఇస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షలు ఇస్తుందని తెలిపారు. కేంద్రం నుంచి అరకొర సహాయంపై ఆధారపడకుండానే రాష్ట్రంలో అనుకున్న ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. కేంద్రం సూచించిన విధంగా రీసర్వే కూడా చేపట్టామని ఇది తుది దశలో ఉందన్నారు. వాస్తవానికి లబ్ధిదారుల ఎంపికలో కేంద్ర నిబంధనల కంటే రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలే పకడ్బందీగా ఉన్నాయన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు కూడా ఆశించిన స్థాయిలో పురోగతిలో ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. భూ భారతికి సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ప్రధానంగా సాదాబైనామాలకు సంబందించినవే ఉన్నాయని ఈ అంశం హైకోర్టు పరి ధిలో ఉందని కోర్టు తీర్పురాగానే పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి ఉంచామన్నారు. తెలంగాణ చరిత్ర, ఉద్యమం, కళలపై పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి పిఏ, డిప్యూటీ తహశీల్దార్ డాక్టర్ పైళ్ల నవీన్‌రెడ్డి రచించిన తెలంగాణ చరిత్ర, ఉద్యమం, కళలు మరియు సాహిత్యం ఐదవ ఎడిషన్‌ను మంత్రిగారు ఆవిష్కరించారు. పుస్తక రచయిత నవీన్ రెడ్డిని ఈ సందర్భంగా మంత్రి గారు అభినందించారు. మూస పద్ధతిని వదిలి సరి కొత్త ఆలోచనా విధానంతో ప్రస్తుత పోటీ పరీక్షలకు అనుగుణంగా పుస్తకాన్ని రచించడం అభినందనీయమన్నారు.

# కాళేశ్వరంలో కెసిఆర్ పక్కా దోషి

**సంగారెడ్డి, నినాదం:**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు. ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమ ర్శించారు. పాదయాత్రలో భాగంగా శనివారం ఆందోలు మండలం సంగు పేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నట రాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజన ర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తనకి ఇష్టం ఉన్న చోట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు.

# భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డు

**గవర్నర్ చేతుల మీదుగా అవార్డు**

**అందుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం) :** వెనుకబడిన జిల్లాల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ తీసుకొచ్చిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రాజ్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు అవార్డు ప్రధానం చేశారు. నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టబడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ ఆరు సూచికలలో మూడు సూచికలపై వంద శాతం సంపూర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అంతేకాక, గుండాల మండలం బ్లాక్ స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాక్‌లలో అగ్రస్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ అధికారి బృందాలు చేసిన సమీక్షల ఆధారంగా జిల్లా స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అవార్డు కోసం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది, ప్రజల చొరవకు గుర్తింపుగా నిలిచింది అని అన్నారు. ప్రతి గ్రామానికీ అభివృద్ధి కల్పించాలన్న సంకల్పంతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేశాయని, ప్రతి సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ముందుగానే ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చున్నారు. భవిష్యత్తులో జిల్లా మరిన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబడేలా చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు

# అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారామే ధ్యేయం

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కేపి వివేకానంద్ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల కోసం వచ్చే ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే ను కలిసేందుకు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, నాయకులకు తన క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటూ స్వయంగా వారి సమస్యలను తెలుసుకుంటూ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించేందుకు కృషి చేస్తున్నారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కు తాము నిర్వహించే శుభకార్యక్రమాలకు ఆహ్వానిస్తూ ఆహ్వన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం నుండి వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT1)
3rd Floor, Triveni Complex Abids, Hyderabad 500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/295/2020 11-03-2025

CANARA BANK
Versus
KATHULA SRIKANTH Kathula

To
(CD 1) Kathula Srikanth Kathula, K Maraiah, S/o K. Maraiah, Aged Major, H.no. 5-8-102/1, Anand Nagar, Nalgonda-508001. Nalgonda, Telangana-508001

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 1) in OA/712/2019 an amount of Rs 4047466.09 (Rupees Forty Lakhs Forty Seven Thousands Four Hundred Sixty Six And Paise Nine Only) along with pendentelite and future interest @ 14% Simple Interest Yearly w.e.f. 11/11/2019 till realization and costs of Rs 67190 (Rupees Sixty Seven Thousands One Hundred Ninety Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on 23-07-2025 at 10:30 a.m. for further proceedings.

5. In addition to the sum aforesaid, you will also be liable to pay:

(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.

(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date 11-03-2025

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT1)

### పెద్దమ్మ ఆలయా నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ

# మాజీ వైస్ ఎంపీపీ విరాళాలు



**మహేశ్వరం, ఆగస్టు 2 (నినాదం న్యూస్) :** కడ్తాల్ మండల కేంద్రంలోని ముదిరాజుల ఆరాధ్యదైవమైన అపర్ణ పెద్దమ్మ దేవాలయం నిర్మాణానికి మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తన ట్రస్ట్ 1,50,000 నగదు విరాళాల అందించగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 2,50,000 వేల రూపాయల నగదు విరాళం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం భవ్యంగా సాగాలని, భక్తులంతా ఐక్యంగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ ఆలయం ముదిరాజుల సమాజ ఆధ్యాత్మిక శక్తి కేంద్రంగా నిలవాలని కోరారు. కడ్తాల్ దైవాభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. కమ్యూనిటీ పెద్దలు మాట్లాడుతూ పెద్దమ్మ అమ్మవారి ఆశీర్వాదాలు ముదిరాజులపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం జర్పుల దశరథ్ నాయక్ ఆనంద్ చేసిన సహకారం పలువురికి ఆదర్శంగా కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘము అధ్యక్షులు కేశని యాదయ్య ముదిరాజ్, బోల సత్యనారాయణ, బాలయ్య, బుచ్చయ్య, మిగడి జంగయ్య, రాఘవేందర్, హెచ్ఆర్ మహేష్, నర్సింహ, శేఖర్, కృష్ణ, రమేష్, లాయక్ అలీ, వెంకటేష్, సైదులు పాల్గొన్నారు.

# క్రీడల పాలసీతో యువతకు సముచిత స్థానం

**మంత్రి వాకటి శ్రీహరి**



**రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 2 (నినాదం) :** యువతను క్రీడల వైపు మళ్ళిస్తూ వారికి వేరే వాటిపై దృష్టి మరలకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడానికి తెలంగాణలో క్రీడల పాలసీని తీసుకురావడం జరిగిందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకటి శ్రీహరి తెలిపారు. శనివారం హెచ్ఐసీసీలో ఫస్ట్ ఎడిషన్ తెలంగాణ స్పోర్ట్స్ కన్ క్లేవ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడలకు సముచిత స్థానం కల్పించే విధంగా తీసుకువచ్చిన ఈ పాలసీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు సముచిత స్థానం కల్పించారని అన్నారు. ఈ పాలసీ ద్వారా క్రీడలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని అన్నారు. క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ వాటి ప్రాముఖ్యతను పెంచే విధంగా నూతన క్రీడా విధానం అమలు చేయటంలో పని చేస్తామని మంత్రి తెలిపారు. ఈ పాలసీతో గతంలో క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు, దీర్ఘకాలంగా క్రీడల్లో ఉన్న వారు, క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించే వారికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ పాలసీలో పొందుపరిచిన జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహకుల సహాయ సహకారాలు తీసుకొని ఆస్థాయిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. 2036లో జరిగే ఒలింపిక్స్ ను లక్ష్యంగా చేసుకొని క్రీడాకారులకు ఆయా క్రీడలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, తమ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే విధంగా క్రీడాకారులకు విధి విధానాలను రూపొందించినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం బడ్జెట్లో క్రీడలకు ఎక్కువ నిధులు కేటాయించిందని, స్టేడియాలకు, క్రీడాకారుల వసతులకు, వసతులకు క్రీడాకారులకు కల్పించే మౌలిక వసతులకు అధిక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, అడ్వైజర్ జితేందర్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్ రంజన్, వైస్ ఛైర్మన్ మరియు ఎం.డి. సోనీ బాల, గోపిచంద్ అకాడమీ ఫౌండర్ పుల్లెల గోపీచంద్, ప్రముఖ క్రీడాకారులైన గగన్ నారంగ్, అంజు బాబి జార్జ్, సుమిత్ పాండే, అభినవ్ బింద్రా, రవికాంత్ రెడ్డి, నీలం బాబర్ దేశాయ్, తతగత ముఖర్జీ, సబనాయకన్ విశ్వనాథ్, అడిళ్ళ సుమరివాల, పాల్గొన్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT1)
3rd Floor, Triveni Complex Abids, Hyderabad 500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/329/2020 11-03-2025

CANARA BANK
Versus
VENKATAIAH Venkataiah

To
(Cd1) Venkataiah Venkataiah Yellaiah S/o Yellaiah, H.no.1-44, Nagasanipall Village, Kosigi Mandal, Narayanpet District Mahbubnagar, Telangana-

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 1) in OA/686/2019 an amount of Rs 2136291.00 (Rupees Twenty One Lakhs Thirty Six Thousands Two Hundred Ninety One Only) along with pendentelite and future interest @ 14.75 % Simple Interest Yearly w.e.f. 01/04/2019 till realization and costs of Rs 60585 (Rupees Sixty Thousands Five Hundred Eighty Five Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on 03-09-2025 at 10:30 a.m. for further proceedings.

5. In addition to the sum aforesaid, you will also be liable to pay:

(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.

(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date 11-03-2025

Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT1)

# బోర్డులకే పరిమితమైన క్రీడా ప్రాంగణాలు

**అనువుగాని చోట ఏర్పాటు చేసిన బోర్డులు**

**పిచ్చి మొక్కలు, చెట్లతో నిండిన ప్రాంగణాలు**

**వినియోగంలోకి తేవాలంటున్న క్రీడాకారులు**




**కమలాపూర్ ఆగస్టు 2(నినాదం) :** గ్రామీణ ప్రాంతాల్లో యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి ప్రతి గ్రామంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయ డానికి 2021 లో అప్పటి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న యువకులు, విద్యార్థుల, క్రీడా నైపుణ్యాలను వెలికి తీయాలని,వారి శారీరక దారుఢ్యం మనసికొల్లాసం పెంపొందించే విదంగా క్రీడా ప్రాంగణాలు ఉండాలని ప్రతిపాదించారు. క్రీడా మైదానాలలో వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ,ఇతర ఆటలు,అదేవిధంగా వ్యాయామం చేసేందుకు పరికరాలు ఏర్పాటు చేయాలి. అలాంటివి ఏవి లేకుండా నేడు అవి అలంకార ప్రాయంగా మిగిలి పోయాయి.వాటికి జాతీయ ఉపాది హామీ పథకం నుండి కొన్ని గ్రామాలకు మాత్రమే అర కొర నిధులు మంజూరు చేశారు.ప్రతి గ్రామంలో గ్రామీణ క్రీడా ప్రాంగణాలు అనే బోర్డులే ఆగుపిస్తాయి తప్ప క్రీడా పరికరాలు కానరావు. అయితే మండలంలో హడావుడి చేశారు తప్ప ఏ ఒక్క గ్రామంలో క్రీడలకు అనువైన ప్రాంగణాలను ఎంపిక చేయలేదు.ఒక్క క్రీడా ప్రాంగణానికి కనీసం ఎకరం స్థలంలో ఏర్పాటు చేయాలి. మండలంలోని 23 గ్రామ పంచాయతీ లలో 12 గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలకు ఒక్కొక్క క్రీడా ప్రాంగణానికి రూ 25 వేల నుండి 35 వేల వరకు జాతీయ ఉపాది పథకం నుండి నిధులు ఖర్చు చేశారు.వాటిలో నామ మాత్రపు పరికరాలు ఏర్పాటు చేశారు.ప్రతి గ్రామంలో తప్పకుండా క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారి చేశారు. దింతో ఉన్నతాధికారులు గ్రామ స్థాయి అధికారులపై ఒత్తిడి పెంచడంతో మిగితా 11 గ్రామాల్లో ఎక్కడో ఒక్క దగ్గర క్రీడా ప్రాంగణాలు అని బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు.కమలాపూర్ మండలం వంద శాతం క్రీడా ప్రాంగణాలు ఉన్నట్లుగా ప్రభుత్వ లెక్కలు చెప్పుతున్నాయి.అయితే మండలంలోని ఎ ఒక్క గ్రామంలో కూడా క్రీడా ప్రాంగణాలు నేడు ఉపయోగంలో లేవు క్రీడా ప్రాంగణాలలో పిచ్చి మొక్కలు,చెట్లతో నిండిపోయి కనీసం అడుగు పెట్టని పరిస్థితులలో కొన్ని క్రీడా ప్రాంగణాలు ఉన్నాయి.యువకులు విద్యార్థులు మానసికొల్లాసం. శరీర దృఢత్వం,క్రీడా నైపుణ్యాలను పెంచు కోవడానికి,వివిధ ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పడే వారికి ఉపయోగపడే విదంగాఉండాలని, క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెపుతున్న ప్రభుత్వం ఎక్కువ నిధులు కేటాయించి పూర్తి స్థాయిలో క్రీడా ప్రాంగణాలను ఉపయోగ పడే విదంగా చర్యలు తీసుకోవాలని పలువురు క్రీడాకారులు, క్రీడా అభిమానులు కోరుతున్నారు.

**Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి - 400098

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు విధంగా సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతకు/ సహ-రుణగ్రహీతలకు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/ సహ రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు రావల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. భార్గవి ట్రేడర్స్, 2. బిల్లకంటి మహేందర్ రావు, 3. బిల్లకంటి మానస, రుణ ఖాతా నెం.USFBWARLOAN000005005924, స్వాధీనత రకం : లాంఛనప్రాయంగా స్వాధీనతా తేదీ : 25.07.2025 | డిమాండ్ నోటీస్ తేదీ: 15.04.2025, తేది: 09.04.2025 నాటికి రూ.25,03,214.96 (రూపాయలు ఇరవై ఐదు లక్షల మూడు వేల రెండు వందల పద్నాలుగు మరియు పైసలు తొంబ్బై ఆరు మాత్రమే) ప్లస్ వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు |

**తనఖా పెట్టిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ :** హన్మకొండ జిల్లా రిజిస్ట్రార్, పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో హన్మకొండ జిల్లా, నడికూడ మండలం, నడికూడ గ్రామం వద్ద గల డోర్ నం.1-159, బిల్టప్ ఏరియా ఆర్‌సిసి 1204.00 చ.అ.లతో 358.8 చ.గ.ల విస్తీర్ణం గల భూమి స్థిరాస్తి యావత్తు. **సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం): తూర్పు :** 50'-0" వెడల్పు రోడ్, **దక్షిణం:** 16'-0" వెడల్పు రోడ్, **పడమర :** కప్పల రాజేష్ ఇల్లు, **ఉత్తరం :** మద్దెల కోటేశ్వర్ రావు ఇల్లు,

తేది: 03.08.2025, ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
నమోదిత కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015,
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**ఇ-వేలం కమ్ అమ్మకం కోసం బహిరంగ ప్రకటన (అనుబంధము-IV-ఎ) (రూల్ 8(6) అనుబంధము-IV-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") క్రింద హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్ఎల్) దాని **కార్పొరేట్ ఆఫీస్ 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015** మరియు ప్రాంతీయ కార్యాలయము: **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్-డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008** వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే హెచ్‌హెచ్ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఏఓ") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ ప్రాస్పెక్ట్ నంబర్లలలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయి మొత్తాన్ని రాబట్టుకోవడానికి క్రింద తెలిపిన ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే & అక్కడ ఏముందో అది"** ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్ www.bankeauctions.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకం నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం: | స్వాధీనతా తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి స్వాతి మేసపాటి, 2. శ్రీ కంప రాజు, నివాసం: డోర్ నెం. 7/40ఎ, స్టువర్ట్‌పురం, మురుకొండపు స్టువర్ట్‌పురం, మురుకొండపు, దేవాలయం దగ్గర, అర్బన్, బాపట్ల, ఆంధ్రప్రదేశ్-522317. రుణ ఖాతా నెం. AP/GNT/CHRL/A000000245. | 26-11-2024, రూ. 6,64,118/- | 15-05-2025 | రూ. 10,70,000/- | 25-ఆగస్టు-2025: 1100 గంటలు-1400 గంటలు |
| | | బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 02-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 7,90,820/- | బయానా (ఇఎండి) రూ. 1,07,000/- | బయానా చివరి తేది: 12-సెప్టెంబర్-2025న సా. 05.00 గంటల వరకు. ఇ-వేలం తేది/సమయం: 13-సెప్టెంబర్-2025న 11.00 గంటలు-1300 గంటలు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, బాపట్ల ఉప జిల్లా, బాపట్ల మండలం, స్టువర్టుపురం గ్రామపంచాయతీ పరిధి, మురుకొండపాడు గ్రామం, 124 చ॥గ॥ల స్థలం విస్తీర్ణము గల ఆర్‌సిసి డాబా ఇంటితో పాటు డి. నెం. 851/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్ - 51.3 అడుగులు, దక్షిణం: నర్రా రేణిమణిమ్మ మరియు ఇతరుల ఆస్తి- 21.9 అడుగులు, పడమర: దాసరి బాబు ఆస్తి - 21.9 అడుగులు, ఉత్తరం: పంచాయితీ బజార్ - 21. 9 అడుగులు. | | | | |
| 2 | 1. శ్రీమతి శారద బిల్లా, 2. శ్రీ యోహాన్ బిల్లా, నివాసం: డోర్ నెం. 17-2-54/2, హయ్యర్ నాగ ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీస్, బాపట్ల, ఆంధ్రప్రదేశ్-522101. రుణ ఖాతా నెం. AP/GNT/CHRL/A000000159. | 28-11-2024, రూ. 5,24,752/- | 09-05-2025 | రూ. 10,85,000/- | 25-ఆగస్టు-2025: 1100 గంటలు-1400 గంటలు |
| | | బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 02-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 6,10,291/- | బయానా (ఇఎండి) రూ. 1,08,500/- | బయానా చివరి తేది: 12-సెప్టెంబర్-2025న సా. 05.00 గంటల వరకు. ఇ-వేలం తేది/సమయం: 13-సెప్టెంబర్-2025న 11.00 గంటలు-1300 గంటలు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల ఉప జిల్లా, బాపట్ల మునిసిపాలిటీ, 32వ వార్డు, ఏరియా నెం. 17, వెస్ట్ బాపట్ల గ్రా॥, డి.నెం. 386/1లో 58 చ॥గ॥ల స్థలం విస్తీర్ణము గల ఆర్‌సిసి డాబా ఇంటి డోర్ నంబర్ 17-2-54/2 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి మార్గం, దక్షిణం: బిల్లా మరియదాస్ ఇంటి స్థలం, పడమర: బిల్లా దానియేల్ ఇంటి స్థలం, ఉత్తరం: బిల్లా రవీంద్ర ఇంటి స్థలం. | | | | |
| 3 | 1. శ్రీమతి రాజ లక్ష్మి సత్తుపాటి, 2. శ్రీ చంద్రాయుడు సత్తుపాటి, నివాసం: డోర్ నెం. 9-263, స్టువర్ట్‌పురం, వృక్షానగర్, మురుకొండ నగర్, బాపట్ల మం॥, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-522317. రుణ ఖాతా నెం. AP/GNT/CHRL/A000000112. | 26-11-2024, రూ. 6,97,190/- | 09-05-2025 | రూ. 16,30,000/- | 25-ఆగస్టు-2025: 1100 గంటలు-1400 గంటలు |
| | | బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 02-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 7,94,891/- | బయానా (ఇఎండి) రూ. 1,63,000/- | బయానా చివరి తేది: 12-సెప్టెంబర్-2025న సా. 05.00 గంటల వరకు. ఇ-వేలం తేది/సమయం: 13-సెప్టెంబర్-2025న 11.00 గంటలు-1300 గంటలు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, ఎస్ఆర్ఓ బాపట్ల, బాపటాల మం॥, మురుకొండపాడు గ్రా॥లోని సర్వే నెం. 851/1లో 268.7 చ॥గ॥లు లేదా 225.76 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో గల గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో కూడిన ఆర్‌సిసి భవనము డోర్ నెం. 9-263ఎ, అసెస్‌మెంట్ నెం. 207 యావదాస్తి. అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా సరిహద్దులు: 646 చ॥అ॥ల ఆర్‌సిసి సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు 29-6 అడుగులు, దక్షిణం: రోడ్ల రామకృష్ణ యొక్క స్థలం 82-00 అడుగులు, పడమర: బాచు ధనలక్ష్మి యొక్క స్థలం 29-6 అడుగులు, ఉత్తరం: గుత్తి సరోజమ్మ స్థలం 82-00 అడుగులు, రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 522/2023 తేది: 20-03-2023 ఎస్ఆర్ఓ పర్చూర్. | | | | |
| 4 | 1. శ్రీ సంతోష్ కుమార్ దాసరి ...రుణగ్రహీత, 2. శ్రీమతి శాంతి ప్రియ చిట్టి ....సహ-రుణగ్రహీత, నివాసం: ఫ్లాట్ నెం. 203, 2వ అంతస్తు, జెన్ క్లేవ్, రాజీవ్ నగర్, అర్బన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520015. రుణ ఖాతా నెం. AP/VWD/BENZ/A000000705. | 16.01.2025, రూ. 29,99,744/- | 04-07-2025 | రూ. 32,43,600/- | 25-ఆగస్టు-2025: 1100 గంటలు-1400 గంటలు |
| | | బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 06-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 34,32,666/- | బయానా (ఇఎండి) రూ. 3,24,360/- | బయానా చివరి తేది: 12-సెప్టెంబర్-2025న సా. 05.00 గంటల వరకు. ఇ-వేలం తేది/సమయం: 13-సెప్టెంబర్-2025న 11.00 గంటలు-1300 గంటలు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: షెడ్యూల్ -ఎ: ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ సబ్ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, వియవాడ, పాయకపురం, విద్యాసాగర్ ఉద్యోగి నగర్, సి కాలనీ, ఆర్ఎస్. నెం. 34/1, 36/1, ఫ్లాట్ నెం. 44, విఎల్‌టి అసెస్‌మెంట్ నెం. 1073236367, 300 చ॥గ॥లు లేదా 250.83 చ॥మీ॥ల విస్తీర్ణంలో "జెన్ ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్‌లో ఉన్న స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్డు - 45 అడుగులు, దక్షిణం: ఫ్లాట్ నెం. 43-60 అడుగులు, పడమర: ఫ్లాట్ నెం. 39-45 అడుగులు, ఉత్తరం: ఫ్లాట్ నెం. 45-60 అడుగులు. ఈ సరిహద్దులలో 300 చ॥గ॥ల విస్తీర్ణం లేదా 250.83 చ॥మీ॥ల మీటర్ల స్థలంలోని "జెన్ ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ ఉంది. షెడ్యూల్ -బి: 300 చ॥గ॥లలో 33.0 చ॥గ॥లు లేదా 27.59 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా మరియు పేర్కొనబడని వాటా స్థలం కలిగి "జెన్ ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ సందు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక ఫ్లాట్ నెం. 101, 780 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 100 చ॥అ॥ల కామన్ ఏరియాలు, మరియు 100 చ॥అ॥ల బాల్కనీలు మరియు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ మరియు అన్ని ఉపకరణాలు గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఈ ఫ్లాట్ మధ్య ఉమ్మడి గోడ మరియు ఫ్లాట్ నెం. 102, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: కామన్ లిఫ్ట్, కామన్ కారిడార్ మరియు కామన్ మెట్లు. | | | | |
| 5 | 1. శ్రీ హేమ నాగ రత్న కుమారి యేలేశ్వరపు, 2. కుమారి నాగ లక్ష్మి కుమారి యేలేశ్వరపు, నివాసం: డోర్ నెం. 4-204, గనపవరం, కర్లపాలెం, అర్బన్, బాపట్ల, ఆంధ్రప్రదేశ్-522111. రుణ ఖాతా నెం. AP/GNT/CHRL/A000000068. | 17-09-2024, రూ. 7,60,835/- | 29-12-2024 | రూ. 16,00,000/- | 25-ఆగస్టు-2025: 1100 గంటలు-1400 గంటలు |
| | | బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 02-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 8,68,500/- | బయానా (ఇఎండి) రూ. 1,60,000/- | బయానా చివరి తేది: 12-సెప్టెంబర్-2025న సా. 05.00 గంటల వరకు. ఇ-వేలం తేది/సమయం: 13-సెప్టెంబర్-2025న 11.00 గంటలు-1300 గంటలు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, ఎస్ఆర్ఓ బాపట్ల, కర్లపాలెం మం॥, గనపవరం గ్రా॥, గనపవరం గ్రామ పంచాయతీ ఏరియాలోని 242 చ॥గ॥లు లేదా 203.28 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము మరియు గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణముతో కూడిన ఆర్‌సిసి భవగల డి.నెం. 250/16, డోర్ నెం. 4-204, పాత అసెస్‌మెంట్ నెం. 668, కొత్త అసెస్‌మెంట్ నెం. 736 యావదాస్తి. అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా సరిహద్దులు: తూర్పు: కర్రి రాములుకు చెందిన ఇల్లు, పడమర: పంచాయతీ బజార్, ఉత్తరం: ఇమడబత్తుని వెంకట రత్తయ్య కు చెందిన ఇంటి స్థలం, దక్షిణం: బడుగు శ్రీనుకి చెందిన స్థలం. | | | | |
| 6 | 1. శ్రీ ఆనంద విజయ్ జెట్టి, 2. శ్రీమతి కమలాకుమారి జెట్టి, నివాసం: డోర్ నెం. 13-154-1, టైలోర కాలనీ, వేటపాలెం, కొత్తపేట, బాపట్ల (జిల్లా), చీరాల, ఆంధ్రప్రదేశ్-523157. రుణ ఖాతా నెం. AP/GNT/CHRL/A000000071. | 26-11-2024, రూ. 8,43,332/- | 09-05-2025 | రూ. 33,65,000/- | 25-ఆగస్టు-2025: 1100 గంటలు-1400 గంటలు |
| | | బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 02-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 9,76,678/- | బయానా (ఇఎండి) రూ. 3,36,500/- | బయానా చివరి తేది: 12-సెప్టెంబర్-2025న సా. 05.00 గంటల వరకు. ఇ-వేలం తేది/సమయం: 13-సెప్టెంబర్-2025న 11.00 గంటలు-1300 గంటలు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ప్రకాశం జిల్లా, ఎస్ఆర్ఓ. చీరాల, వేటపాలెం మం॥, కొత్తపేట గ్రా॥, కొత్తపేట గ్రామపంచాయతీ ఏరియా, ఆర్.ఎస్. నెం. 112/9లో 194.5 చ॥గ॥లు దానికి సమానమైన 162.60 చ॥మీ॥లు, టైలర్స్ కాలనీ ఏరియా, బ్లాక్ నెం. 13, ఫ్లాట్ నెంలు. 26, 27 పడమటి భాగములో గ్రౌండ్ ఫ్లోర్‌లో 540 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తులో 240 చ॥అ॥లు కలిగిన భూమి మరియు గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణముతో ఆర్‌సిసి భవనము డోర్ నెం. 13-154-1, అసెస్‌మెంట్ నెం. 2989 యావదాస్తి. అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా సరిహద్దులు: తూర్పు: యక్కల జగదీశ్వరరావు, మువ్వల సీతారామయ్యలకు చెందిన స్థలం, - 600 అడుగులు, దక్షిణం: 25 లింకుల వెడల్పు బజార్ - 29.02 అడుగులు, పడమర: ఫ్లాట్ నెం. 25-60.00 అడుగులు, ఉత్తరం: చింత రత్తయ్య మరియు ఇతరులకు చెందిన స్థలం - 29.02 అడుగులు. | | | | |
| 7 | 1. శ్రీ సుబ్రమణ్యం చోడిశెట్టి, 2. శన్నీ శ్రీ సంతోష్ చోడిశెట్టి, 3. శ్రీమతి నాగ వెంకట లక్ష్మి ప్రసూన చోడిశెట్టి, నివాసం: ఇం.నెం. సి-8-304, ఫ్లాట్ నెం. జి1, శిల్పానగర్, నాగారం, కీసర, తెలంగాణ-500083. రుణ ఖాతా నెం. AP-HDB-TRKP-A000000095. | 21-12-2024, రూ. 23,87,242/- | 26-04-2025 | రూ. 41,44,000/- | 25-ఆగస్టు-2025: 1100 గంటలు-1400 గంటలు |
| | | బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 05-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 25,99,351/- | బయానా (ఇఎండి) రూ. 4,14,400/- | బయానా చివరి తేది: 12-సెప్టెంబర్-2025న సా. 05.00 గంటల వరకు. ఇ-వేలం తేది/సమయం: 13-సెప్టెంబర్-2025న 11.00 గంటలు-1300 గంటలు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: పశ్చిమ గోదావరి జిల్లా, ద్వారకా తిరుమల మం॥, ఎం. నాగులపల్లి గ్రా॥ వద్ద బ్లాక్ నెం. 6, సర్వే నెం. 246/1లో 279 1/2 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 40లో నిర్మించిన 1418 చ॥అ॥ల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1418 చ॥అ॥లు & మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 1418 చ॥అ॥లతో కూడిన ఇంటి నెం. 6-147 (అసెస్‌మెంట్ నెం. 893) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వర్దినీడి సత్య సాయి వెంకటేశ్వర రావ్ యొక్క స్థలంలోని ఫ్లాట్ నెం. 39 52' అడుగులు, దక్షిణం: వర్దినీడి సత్య సాయి వెంకటేశ్వర రావ్ యొక్క స్థలం 58' అడుగులు, తూర్పు: 46.6 అడుగుల పంచాయతీ రోడ్డు, పడమర: 45 అడుగుల రోడ్డు. | | | | |
| 8 | 1. శ్రీ సన్నీ ఆశీర్వాదం గుండె, 2. శ్రీ కస్తూరి గుండె, 3. శ్రీ కృప ఆశీర్వాదం గుండె, 4. శ్రీ డేవిడ్ ఆశీర్వాదం గుండె, నివాసం: డి.నెం. 7డి-8-19, ఫిల్ హౌస్ పేట, ఈస్ట్రన్ స్ట్రీట్, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534001. రుణ ఖాతా నెం. AP/VWD/ELRU/A000000056. | 26-09-2024, రూ. 7,35,423/- | 24-01-2025 | రూ. 17,67,213/- | 25-ఆగస్టు-2025: 1100 గంటలు-1400 గంటలు |
| | | బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 10-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 7,41,301/- | బయానా (ఇఎండి) రూ. 1,76,721/- | బయానా చివరి తేది: 12-సెప్టెంబర్-2025న సా. 05.00 గంటల వరకు. ఇ-వేలం తేది/సమయం: 13-సెప్టెంబర్-2025న 11.00 గంటలు-1300 గంటలు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్, ఈస్ట్ స్ట్రీట్, ఫిల్ హౌస్‌పేట్ ఏరియా వద్ద రెవెన్యూ వార్డు నెం. 9, 61-0-0 చ॥గ॥లు లేదా 51-0-0 చ॥మీ॥ల విస్తీర్ణములోని స్థలం, అందులో ఆర్‌సిసి రూఫ్ నిర్మాణాలతో టి.ఎస్. నెం. 1717, డోర్ నెం. 7డి-2-(13679), ప్రస్తుత డోర్ నెం. 7డి-8-19, అసెస్‌మెంట్ నెం. 1075000866 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గుండె దానియేలు ఆశీర్వాదంయొక్క ఇంటి ఆస్తి, దక్షిణం: సిసి రోడ్డు, పడమర: గుండె పాల్ ఆశీర్వాదం యొక్క ఇంటి ఆస్తి, ఉత్తరం: పోలిమెట్ల యేసుపాదం యొక్క ఇంటి ఆస్తి. | | | | |
| 9 | 1. శ్రీ కొమెర వీరబ్రహ్మం, 2. శ్రీమతి కొమెర రేణుక, నివాసం: ఇం.నెం. 3-172, విజయనగరం కాలనీ, మార్టూర్ (గ్రా॥) & (మం॥), బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-523301. రుణ ఖాతా నెం. AP-ONG-ONGLA000000159. | 27-07-2024, రూ. 9,24,324/- | 12-11-2024 | రూ. 28,30,000/- | 25-ఆగస్టు-2025: 1100 గంటలు-1400 గంటలు |
| | | బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 02-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 10,76,756/- | బయానా (ఇఎండి) రూ. 2,83,000/- | బయానా చివరి తేది: 12-సెప్టెంబర్-2025న సా. 05.00 గంటల వరకు. ఇ-వేలం తేది/సమయం: 13-సెప్టెంబర్-2025న 11.00 గంటలు-1300 గంటలు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, బాపట్ల ఆర్.డి, మార్టూరు ఎస్.డి, మార్టూరు మండలం, మార్టూరు గ్రామం మరియు పంచాయతీ, మార్టూరు గ్రామం సర్వే నెం. 758/1యు, డోర్ నెం. 3-172 దగ్గర, ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొమెర పెద్ద అంజనేయులు యొక్క ఇల్లు, పడమర: సిమెంట్ బజార్, ఉత్తరం: కొమెర హనుమంతరావు యొక్క ఇల్లు, దక్షిణం: సిమెంట్ బజార్. సరిహద్దుల్లో 363 చ॥గ॥లు, 303.468 చ॥మీ॥ల స్థలం, నిర్మాణంలో ఉన్న ఆర్‌సిసి భవనము. రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 2926/2023 తేది: 19/06/2023, ఎస్ఆర్ఓ. మార్టూరు. | | | | |
| 10 | 1. శ్రీమతి విమలా కుమారి అమర్తలూరి, 2. శ్రీ భూషణం అమర్తలూరి, 3. శ్రీ విజయ వర్ధన్ అమర్తలూరి, నివాసం: డోర్ నెం. 2-162/3, నివాసం బట్టిప్రోలు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522256. రుణ ఖాతా నెం. AP/VWD/VJDA/A000000715. | 11-07-2024, రూ. 10,92,313/- | 25-10-2024 | రూ. 15,24,600/- | 25-ఆగస్టు-2025: 1100 గంటలు-1400 గంటలు |
| | | బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 02-08-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 12,88,692/- | బయానా (ఇఎండి) రూ. 1,52,460/- | బయానా చివరి తేది: 12-సెప్టెంబర్-2025న సా. 05.00 గంటల వరకు. ఇ-వేలం తేది/సమయం: 13-సెప్టెంబర్-2025న 11.00 గంటలు-1300 గంటలు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, బట్టిప్రోలు ఉప జిల్లా, బట్టిప్రోలు మండలం, బట్టిప్రోలు గ్రామ పంచాయతీ ఏరియా, బట్టిప్రోలు గ్రామం, బట్టిప్రోలు మండలం, డి.నెం. 278/4లో ఎ. 1.17 సెంట్లలో 242 చ॥గ॥లు లేదా 202.3 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణంలోని ఆర్‌సిసి భవనము పాత డోర్ నెం. 2-162/3, కొత్త డోర్ నెం. 2-181, అసెస్‌మెంట్ నెం. 381 యావదాస్తి. సరిహద్దులు: తూరు: బెజవాడ వరదరావు యొక్క స్థలం- 57.9 అడుగులు, పడమర: కటికల దానియేలు మరియు అతని వారసులకు చెందిన ఇల్లు - 58.9 అడుగులు, ఉత్తరం: గాలి దానమ్మ మరియు ఇతరులకు చెందిన స్థలం - 39.3 2/10 అడుగులు, దక్షిణం: 3 గజాలు వెడల్పు ఉమ్మడి గల్లీ - 36 అడుగులు. | | | | |

**ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు:** 1. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రికోర్స్ లేని ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. 2. ఆస్తి/ఆస్తుల వివరాలు ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా వదిలివేయుటకు బాధ్యత వహించరు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3. సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఇ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. 5. బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గురుగావ్, హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)ను సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి కృష్ణ, మొబైల్: 9948182222. ఇమెయిల్: andhra@c1india.com, 7. ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తి గల బిదరు డిమాండ్ డ్రాఫ్/NEFT/RTGS ద్వారా "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో 12-సెప్టెంబర్-2025 లేదా అంతకు ముందు చెల్లించాలి. 9. ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, అధీకృత అధికారి హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, రీజనల్ ఆఫీస్ డోర్ నెం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం. 1, లయోలా కాలేజ్ దగ్గర, మెయిన్ గేట్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో 12-సెప్టెంబర్-2025న సా. 05.00 గం॥లోగా సమర్పించాలి. సీల్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ -లోన్ ఖాతా నెం. (పైన పేర్కొన్న విధంగా) కోసం" అని వ్రాయాలి. 10. బయానాతో బిడ్లను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్లను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటార్‌తో పేర్కొన్న ఇఎండిని చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. 11. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం ఆటోమేటిక్‌గా ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడుతుంది. 12. ఒకసారి వేసిన బిడ్లను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ లిమిటెడ్, రీజనల్ ఆఫీస్: 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం. 1, లయోలా కాలేజ్ దగ్గర, మెయిన్ గేట్, విజయవాడ, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్-520008 మరియు సర్వీసు ప్రొవైడర్ ఇద్దరికీ ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. 14. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/ RTGS/చెక్ ద్వారా హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున చెల్లించాలి. 15. విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్లీ అమ్మకానికి ఉంచబడుతుంది. 16. విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. 17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయం నుంచి) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 18. అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/పంచాయితీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు చేయాలి. 19. మొత్తం కొనుగోలు ధర/బిడ్డ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నులు/చార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం తుదిగా ఉంటుంది, దానికి కట్టుబడి ఉండాలి మరియు ప్రశ్నించు వీలులేనిది. 23. బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లు అందరు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారి: శ్రీ ఎం రామ కృష్ణ మూర్తి, మొబైల్ నం. 9515154512ను సంప్రదించవలెను. 25. ఈ ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 03.08.2025 (అధీకృత అధికారి), శ్రీ కె. శంకర్-హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**ప్రత్యేక సూచనలు/హెచ్చరిక:** చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైన లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటికి బాధ్యత వహించరు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించబడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

## పర్యావరణ సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలి

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట, ఆగష్టు 2(నినాదం):** మండల పరిధిలోని గండగులపల్లి గ్రామంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు ఒక మొక్కని నాటాలని తెలిపారు. ఆ మొక్కను సంరక్షిస్తే పెద్ద చెట్టుగా మారి పచ్చదనం పెరుగుతుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలన్నారు. భవిష్యత్తు తరాల కోసం పరిశుభ్రమైన వాతావరణం అందించే దిశగా ప్రకృతిని సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ, అటవీ శాఖ, ఇతర శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిరాజ్ కళాశాలలోని సమస్యలు పరిష్కరించాలి

### కళాశాల ప్రిన్సిపాల్‌కు వినతి



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 2 (నినాదం) :** గిరిరాజ్ కళాశాల లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్ యు కళాశాల కమిటీ ఆధ్వర్యంలో గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ డా. రామ్మోహన్ రావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యు కళాశాల కమిటీ కార్యదర్శి నసీర్, ఉపాధ్యక్షులు వినోద్ లు మాట్లాడుతూ గిరిరాజ్ కళాశాలలో ప్రతి కోర్సు కు సంబంధించిన పుస్తకాలు లైబ్రరీలో విద్యార్థుల సంఖ్యకు తగినట్లు సదుపాయం కల్పించాలన్నారు. దాదాపు మూడు వేల మంది విద్యార్థులు చదువుకోడానికి వస్తే వారికి కేవలం ఐదు టాయిలెట్స్ ఉండడం బాధాకరమన్నారు. వెంటనే విద్యార్థులు సరిపడా టాయిలెట్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. గిరిరాజ అనే వ్యక్తి ద్వారా తీసుకున్న భూమి చుట్టూరా ప్రహరీ గోడ నిర్మించి కబ్జాదారుల నుంచి కాపాడాలన్నారు. రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు బోధించడానికి సరిపడా లెక్చరర్స్ లేకపోవడం విద్యార్థులను చదువుకు దూరం చేయడం దుర్మార్గమన్నారు. వెంటనే సరిపడా లెక్చరర్స్ నియమించి విద్యా బోధన అందించాలని కోరారు. వందలాది విద్యార్థులు ఉంటే కేవలం ఒక క్లాస్ రూమ్ లో మాత్రమే ల్యాబ్ ఫెసిలిటీ ఉండడం దారుణమన్నారు. విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా ల్యాబ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం నుండి సహాయం రాకపోవడం, ఉన్న గిరిరాజ్ కళాశాల భవనన్నైనా కాపాడుకావాలని, భవనం మీద చుట్టూరా ఉన్న చెట్లను, కలుపు మొక్కలను తీసివేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా సమస్యలు పరిష్కారం కాకుంటే ఉద్యమం చేపడుతారని కళాశాల ప్రిన్సిపల్ కి తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు గిరిరాజ కళాశాల నాయకులు సృజన్, అజయ్, కిరణ్,ధీరజ్, భీమేష్,అరవింద్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో అలరించిన ఫ్రెషర్స్ వేడుకలు




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 2 (నినాదం) :** జక్రాన్‌పల్లి ఆదర్శపాఠశాలలో విద్యార్థులు ఘనంగా ఫ్రెషర్ డే వేడుకలు నిర్వహించారు. ఇంటర్మీడియట్ రెండవసంవత్సరం విద్యార్థులు మొదటిసవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు డ్యాన్స్ లు చేస్తూ అలరించారు. సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు చదువులో ఏవిధంగా ముందుకు వెళ్ళాలి, జూనియర్స్ కి చదువు లో ఎలాంటి సహాయ సహాకారలు అందించడం లో ముందుంటామని విద్యార్థులకు ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సుధారాణి , కంచరీ రవికుమార్, నజీర్, సత్యం, సాయి, బాలరాజు తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# 'బాలల సదనం' పిల్లలు గొప్ప స్థాయికి ఎదగాలి

### చిన్నారులకు ఇస్రో ల్యాబ్ సందర్శనార్థం టూర్‌కు ప్రణాళిక సిద్ధం చేయాలి

### బాల సదనంలోని పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేసిన కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు02(నినాదం):** బాలల సదనంలో ఉన్న పిల్లలందరూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం ఖమ్మం నగరంలోని బాల సదనంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలల సదనంలో సుందరీకరించిన ప్రాంగణాన్ని, వాలీబాల్, షటీల్ కోర్టు వద్ద ఆడుకునే ప్రదేశంలో రాళ్లు లేకుండా చూడాలని, ఇంకా మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శిశుగృహలోని పసిపాపలతో కలెక్టర్ కాసేపు సరదాగా గడిపారు. బాలల సదనంకు అర్హులు ఎవరైనా పిల్లల దత్తత కోసం దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ పిల్లలను దత్తత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. శిశు గృహలో సంవత్సరం నిండిన చిన్నారి బర్త్ డే సందర్భంగా చిన్నారితో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సి.డబ్ల్యూ.సి చైర్ పర్సన్ భారతరాణి లతో కలిసి కలెక్టర్ బాలల సదనం పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు అందించడం ద్వారా భవిష్యత్తులో ఏదైనా అనారోగ్య పరిస్థితులు వస్తే ఆసుపత్రిలో మంచి వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రభుత్వం 10 లక్షల వరకు వైద్యానికి చెల్లిస్తుందని, ఆరోగ్య శ్రీ కార్డు జీవితాంతం ఉపయోగపడుతుందని అన్నారు. బాల సదనంలో ఉన్న ప్రతి ఒక్క పిల్లవాడికి సంబంధించి డాక్యుమెంట్, ఇతర రికార్డులు జాగ్రత్తగా లాకర్ లో భద్రపర్చాలని అన్నారు. బాల సదనం నుంచి వెళ్ళే సమయంలో పిల్లలకు వారి డాక్యుమెంట్లు పూర్తిగా ఒక ఫోల్డర్ లో పెట్టి అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు ఉంటాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కొని పోరాడాలని, మనం భయపడితే కష్టం ఇంకా భయపెడు తుందని, ధైర్యంగా ఉంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. చదువుతో మనకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన వసతుల కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను రెనోవేట్ చేస్తూ అక్కడ కౌన్సెలింగ్ చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. బాలల సదనంలోని పిల్లలకు ఇస్రో ల్యాబ్ సందర్శనార్థం టూర్ వెళ్లేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సి.డబ్ల్యూ.సి. చైర్ పర్సన్ భారత రాణి మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాకు మంచి మనస్సు ఉన్న కలెక్టర్ లు రావడం మన అదృష్టం అని అన్నారు. యూ.పి.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలో జిల్లా కలెక్టర్ ఆల్ ఇండియా మొదటి ర్యాంకు సాధించారని, కలెక్టర్ ను ఆదర్శంగా తీసుకొని పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు. పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలంటే చదువు ఒక్కటే మార్గమని, బాలసదనంలో ఉన్న ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరూ సమాజానికి మేలు చేసేలా తయారు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సి.డి.పి.ఓ., డిసిపిఓ విష్ణువందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## ప్లాస్టిక్‌ను నిషేదించి ప్రకృతిని కాపాడుకుందాం



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 2 (నినాదం) :** ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ను నిషేదించి ప్రకృతిని కాపాడాలని మున్సిపాల్ డిప్యూటీ కమిషనర్ రవిబాబు అన్నారు. శనివారం నిజామాబాద్ మున్సిపాల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ హృదయ పాఠశాలలో ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఓ వ్యక్తి ప్లాస్టిక్ కవర్లను తన చుట్టు కట్టుకుని ప్లాస్టిక్ వినియోగిస్తే భవిష్యత్తులో తీవ్ర అనారోగ్యభారిన పడుతారని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో ఉదయం ప్రార్థన సమయంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవిబాబు పాఠశాల హెడ్ మిస్టర్ సవిత తో కలిసి విద్యార్థులకు ప్లాస్టిక్ పై అవగాహన కల్పించారు. ఇంటి ఆవరణలో ఎక్కవడితే అక్కడ చెత్త వేయకుండా చూడాలన్నారు. వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలను తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. ప్రధానంగా ఇంటికి వచ్చే చెత్త సేకరణ వాహనాల్లో మాత్రమే వేయాలని తెలిపారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలన్నారు. తినుభండారాలను ప్లాస్టిక్ కవర్లలో నిల్వ ఉంచద్దన్నారు. విద్యార్థులు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను అవగాహన కల్పించుకుని ఇతరులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, ఆగస్టు02 (నినాదం):** పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఎర్రుపాలెం మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్, శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డిలి ములుగుమాడు రీ సర్వే ప్రక్రియ, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషా శారద తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్ఆర్ రోడ్ అభివృద్ధికి నిధులు మంజూరు

### మేయర్ నీరజ



**ఖమ్మం, ఆగస్టు02(నినాదం):** ఖమ్మం నగరం గాంధీ చౌక్ లోని పిఎస్ఆర్ రోడ్డు అభివృద్ధికి, మౌలిక వసతులకు నిధులు మంజూరు చేస్తున్నామని తద్వారా పిఎస్ఆర్ రోడ్డు మరియు 3 టౌన్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. శనివారం ఖమ్మం నగరం గాంధీ చౌక్ లోని పీఎస్ఆర్ రోడ్లు నగరపాలక సంస్థ మేయర్ నీరజలి తో పాటు అధ్యక్షులు ఏ' బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గం కో-ఆర్డినేటర్,3-టౌన యర్రం బాలగంగాధర్ తిలక్, ACP టౌన్ ప్లానింగ్ అధికారి వసుంధర మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యటించారు. స్థానికుల నుంచి వినతిపత్రాలను స్వీకరించిన మేయర్ పరిశీలించి సానుకూలంగా స్పందించారు.ప్రజల విజ్ఞప్తి మేరకు వ్యక్తిగత ఆస్తులకు నష్టం వాటిల్లకుండా విస్తరణ పనులను చేపట్టనున్నట్టు వెల్లడించారు. డ్రైన్ టు డ్రైన్ రోడ్డునులి విస్తరించి, డ్రైన్ ల నిర్మాణం, ఇరువైపుల మంచినీటి పైపులను వేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రత్యామ్నాయ రోడ్ల ను, మార్గాలను కూడా పరిశీలించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు చేసిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని లిమేయర్‌లి హామీ ఇచ్చారు. ప్రజల పక్షాన నిలిచినందుకు సంతోషంగా ఉందని స్థానికులు మేయర్ నీరజ కు యర్రం బాలగంగాధర్ తిలక్, మరియు అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది ఇలా ఉండగా ... పీఎస్ఆర్ రోడ్డు 35,36 డివిజన్లో రోడ్డు విస్తరణ పనుల వలన కుటుంబాలకు జరిగే ఆస్తి, ఆర్థిక నష్టాలను, ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తూ అధికారులకు విన్నవించిన నేపథ్యంలో స్పందించిన మేయర్ గారికి నగరపాలక సంస్థ ఉన్నతాధికారులందరికీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం త్రి టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రంబాల గంగాధర్ తిలక్ కృతజ్ఞతలు తెలిపారు.

## సేవలతో పాటు, ప్రజా ఉద్యమాలు చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమే..

### నున్నా నాగేశ్వరరావు, కొల్లి సత్యనారాయణ



**ఖమ్మం, ఆగస్టు 02(నినాదం):** ప్రజలకు అందుబాటులో వుండే విధంగా ప్రజలకు ఉచితంగా సేవలు అందించడంతో పాటు ప్రజా ఉద్యమాలు కూడా చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమే అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐలూ ఆల్ ఇండియా నాయకులు కొల్లి సత్యనారాయణ తెలిపారు. సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, మరియు బీవీక్ ఆధ్వర్యంలో జరిగే ప్రతి నెల నెలా ఉచిత మెడికల్ లో భాగంగా శనివారం మంచికంటి పంక్షన్ హాల్ లో జరిగిన సభలో వారు మాట్లాడారు. ప్రతి నెలా తప్పకుండా గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు జిల్లా వ్యాప్తంగా పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో వుందని, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణ కూడా ప్రజా ఉద్యమాలు లాంటివి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐలూ నాయకులు కొల్లి సత్యనారాయణ తెలిపారు. మనిషి జీవితంలో ఆరోగ్యం కాపాడు కోవడం ఒక ముఖ్యమైన బాధ్యత అని, నేటి నాగరిక సమాజంలో ఫాస్ట్ ఫుడ్ ఫలితంగా తక్కువ వయసులోనే బిపి షుగర్ తదితర అనారోగ్య సమస్యలు మనిషిని చుట్టుముట్టితున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ క్యాంపు లో మరింతగా రానున్న కాలంలో వైద్య సేవలు అందించడం కోసం తగిన ప్రయత్నాలు నడుస్తున్నాయి అని, ఈ నేపథ్యంలో ఈ ఉచిత క్యాంపు నిర్వహణ మరింతగా మెరుగు పరచడానికి వైరా రోడ్ లో జనరిక్ మెడికల్ షాపు ప్రారంభం చేసినట్లు తెలిపారు. ఇక్కడ అన్ని రకాల జనరిక్ మందులు తక్కువ ధరలో వస్తాయి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ కంటి పరిక్షలు, చెవి, ముక్కు గొంతు పరిక్షలు పరిక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి , షుగర్, ఫిట్స్ కు నెలకు సరిపడా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు నరేష్ , పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, ప్రముఖ డాక్టర్లు నియాజ్ , షమా ఫిర్ దౌస్ , రాకేష్, సి.భారవి, కొల్లి.అనుదీప్, పి సుబ్బారావు, జి రాజేష్ , వెంకట్ రెడ్డి, బోడేపూడి విజ్ఞాన కేంద్రం నాయకులు వై.శ్రీనివాసరావు, బోడపట్ల.సుదర్శన్ ,పి సుబ్బారావు, రామారావు, పి.వాసు, అఫ్జల్, జె వెంకన్న బాబు, భద్రం, మల్లికార్జున్ రెడ్డి, పి.నాగేశ్వరరావు , వెంకటేశ్వర్లు, పి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో మణుగూరు పట్టణం

### స్తంభించిన డ్రైనేజీ, విద్యుత్ దీపాల వ్యవస్థ

### పక్కదారి పట్టిన నిధులపై విచారణ చేపట్టాలి

### రేణుక చౌదరి అక్షర మహిళా మండలి డిమాండ్



**మణుగూరు ఆగస్టు 2 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణం గత కొన్ని రోజులుగా అంధకారంలో మగ్గుతుందని, పట్టణంలో డ్రైనేజీ విద్యుత్ దీపాల వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని రేణుక చౌదరి అక్షర మహిళా మండలి ఆరోపించింది. శనివారం మణుగూరులో పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వాళ్లు మాట్లాడుతూ.. మణుగూరు పట్టణంలో మున్సిపాలిటీ అధికారి నిర్లక్ష్యంతో పట్టణంలో చెత్తాచెదారం పేరుకుపోయి డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని వారు ఆరోపించారు. కనీసం మణుగూరు పట్టణంలో ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసిన సెంటర్ లైట్ వ్యవస్థ విఫలం అవటంతో గత కొన్ని రోజులుగా మణుగూరు పట్టణం అంధకారంలో మగ్గుతుందని వారి పేర్కొన్నారు. మణుగూరు పట్టణ ప్రజలు మహిళా సంఘాలు వెళ్లి రాతపూర్వకంగా కమిషనర్ కి ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ఇదేమని ప్రశ్నిస్తే నిధులు లేవు నిధులు కొరతతో అభివృద్ధి పనులు చేపట్టలేకపోతున్నట్లు కమిషనర్ పేర్కొంటున్నారని వారు ఆరోపించారు. మణుగూరు మున్సిపాలిటీ కి ప్రభుత్వం నుండి నిధులు లక్షల రూపాయలు మంజూరైన అభివృద్ధి పనుల మాత్రంఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్న చందాగా మారిందని వారు పేర్కొన్నారు. వచ్చిన నిధులను పక్కదారు పట్టిస్తూ అభివృద్ధి పనులకు మంగళం పాడుతూఇష్టారాజ్యంగా మున్సిపాలిటీ అధికారులు వ్యవహరిస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. అసలే వర్షాకాలం కావడంతో మణుగూరు కి వరదలు వచ్చే అవకాశం తీవ్రంగా ఉందని దీంతో రోడ్లన్నీ చిన్న వర్షానికి చిత్తడి చిత్తడిగా మారిపోయి డ్రైనేజీలో పందులు కుక్కలు చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నమున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. పట్టణంలో కొన్ని లక్షల రూపాయలు ఇంటి పన్నుల రూపంలో మున్సిపాలిటీ అధికారులు ముక్కు పిండివసూలు చేస్తున్న సొమ్ము,ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు పెద్ద ఎత్తులో వచ్చి నా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడం చాలా శోచనీయమనివారు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో ఎక్కడ చూసినా ఏ బజారుకు వెళ్లిన ఈగలు దోమలు పందులు మాయంతో దుర్గంధం వెదజల్లుతుందని వారు ఆరోపించారు. పరిస్థితి చెయ్యి దాటి పోతుందని ఫిర్యాదులు చేసిన నిర్లక్ష్యంగా మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లువారు ఆరోపించారు. వీధి దీపాలు మార్చకపోవడంతో పట్టణం మొత్తం సెంటర్ లైట్ వ్యవస్థ వీధిలైట్లు వ్యవస్థ పూర్తిగా స్తంభించింది అని వారు ఆరోపించారు. మణుగూరు మున్సిపాలిటీ కి వచ్చిన నిధులను అధికారులే పక్కదారి పట్టించి నిధులు లేవని ప్రభుత్వంపై నెపం మోపుతున్నారని వారు ఆరోపించారు. మున్సిపాలిటీ కి వచ్చిన నిధులు ఎక్కడికి వెళ్లినట్లు అని దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి మున్సిపాలిటీ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం స్థానిక సింగరేణి కాలరీ సంస్థ కూడా నిధులను మంజూరు చేసినట్టు వారు పేర్కొన్నారు. మణుగూరు మున్సిపాలిటీలో ఇటీవల నిర్మించిన లింకు రోడ్లన్నీ నాసిరకంగా నిర్మించడంతో ఎక్కడ రోడ్ల అక్కడే చిన్న వర్షానికి చిత్తడి చిత్తడిగా మారిపోయినట్లు వారి పేర్కొన్నారు. కనీసం డ్రైనేజీ కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ గాని దోమల మందులు గాని స్ప్రే చేయకపోవడంతో ప్రతి ఇంటికి ఇద్దరు చొప్పున జ్వరాలతో ములుగుతున్నట్లు వారి ఆరోపించారు. దీనిపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మున్సిపాలిటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. నాసిరకంగా నిర్మించిన లింకు రోడ్లు కాంట్రాక్టర్ సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అక్షర మహిళా సంఘం మండల అధ్యక్షురాలు పూనెం సరోజ, రెడ్డబోయిన రేణుక. ఎండి షబానా కోరి శ్యామల బొడ్డు సౌజన్య నాంపల్లి రమణ కన్నాపురం శైలజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వైద్య సంరక్షణకు వైద్యశాల సౌకర్యం



**ఖమ్మం, ఆగస్టు 02(నినాదం):** శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వైద్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన (ఇన్ఫర్మేరీ రూమ్) వైద్యాశాల గదిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారితో కలసి స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ ప్రాభించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ... పాఠశాలలో నాణ్యమైన విద్యకోసం అందిస్తున్న సదుపాయాలతో పాటు పాఠశాల సమయంలో చిన్న గాయాలు, ఆకస్మిక అనారోగ్య సమస్యలు, మెడికల్ అత్యవసర పరిస్థితులలో విద్యార్థులు ప్రాథమిక వైద్య సహాయం పొందే ముఖ్యమైన సౌకర్యాన్ని స్కూల్ అవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి కుమారస్వామి,. ఏ ఆర్ ఏసీపి నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, యూనిట్ డాక్టర్ వేణుమాధవ్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఫ్రెండ్‌షిప్ డే జోష్..



**ఖమ్మం, ఆగస్టు 2(నినాదం):** స్నేహబంధం విశిష్టతను తెలియజేస్తూ స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ముందస్తు ఫ్రెండ్షిప్ డే వేడుకలు నిర్వహించారు.పాఠశాల చిన్నారులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని మురిసిపోయారు. తమ మిత్రులకు మిఠాయిలు తినిపిస్తూ స్నేహ బంధాన్ని, ఆత్మీయతను చాటిచెప్పారు. పాఠశాలలో ప్రతి తరగతిలో విద్యార్థులు స్నేహితుల దినోత్సవ వేడుకల్లో సంబురంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పురాణాల కాలం నుండి స్నేహబంధానికి విశిష్టత ఉందని తెలిపారు. ధనిక,పేద, కుల,మత,వర్గ బేధాలు లేకుండా స్నేహబంధం ఔన్నత్యాన్ని చాటి చెప్తున్నారు అని తెలిపారు. పూర్వకాలంలో శ్రీకృష్ణుడు- కుచేలుడు, దుర్యోధనుడు-కర్ణుడు తదితరుల స్నేహాలు ఇప్పటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సోషల్ మీడియా యుగంలోనూ స్నేహబంధాలు పదిలంగా, రెట్టింపుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నప్పుడు వ్యక్తులకు మొదట గుర్తుకొచ్చే బంధం స్నేహితులేనని, ఈ స్నేహాలు చిరకాలం,జీవితాంతం మనుగడ సాగిస్తూనే ఉంటున్నాయని తెలిపారు.తమ పాఠశాలలో విద్యార్థుల్లో స్నేహ బంధాల విలువలను చాటి చెప్పేందుకు స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని, దీని ద్వారా చిన్నతనం నుండే ఫ్రెండ్షిప్ విలువ తెలుసుకొని భవిష్యత్తులో మిత్ర బంధాన్ని కొనసాగిస్తూ ఆత్మీయంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బసవతారకంలో జర్నలిస్టులకు వైద్య సేవలు అందించండి

### ఆసుపత్రి ట్రస్టీ నామాకు టియుడబ్ల్యూజె (ఐజెయు) వినతి



**ఖమ్మం, ఆగస్టు 02(నినాదం):** బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో జర్నలిస్టుల హెల్త్‌కార్డు చెల్లుబాటు అయ్యేలా చర్యలుతీసుకోవడంతో పాటు జర్నలిస్టులకు వీలైనంత మేర ఉచిత వైద్యం అందెలా చూడాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో మాజీ ఎంపి బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ట్రస్టీ నామా నాగేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. ఇటీవల కాలంలో క్యాన్సర్ సంబంధిత వ్యాధుల బారీన జర్నలిస్టు కుటుంబాలు పడుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చులు భరించడం ఇబ్బందికరంగా మారిందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించేలా చూడాలని జర్నలిస్టుల హెల్త్‌కార్డు చెల్లుబాటయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన నామ ఈ విషయమై క్యాన్సర్ ఆసుపత్రి నిర్వాహకులతో మాట్లాడి జర్నలిస్టులకు బసవతారకం ఆసుపత్రి ద్వారా వీలైనంత మేర జర్నలిస్టు కుటుంబాలకు ఉచితంగా వైద్య సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, యూనియన్ నేతలు వనం వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, వివిధ పత్రికల బ్యూరోలు, యూనియన్ నేతలు నర్వనేని వెంకట్రావు, సత్యనారాయణ, మోహినుద్దీన్, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం, కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, ఏలూరి వేణుగోపాల్, మేడి రమేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలి



**వైరా, ఆగస్టు 2 (నినాదం):** విద్యార్థులు సమగ్ర అవగాహనతో అన్ని రంగాల్లో ముందుకు వెళ్ళటానికి అన్ని విషయాల మీద అవగాహన నేర్చుకోవాలని స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ ప్రిన్సిపల్ శ్రీమతి ఎల్ నవీన జ్యోతి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు ఆదేశాల ప్రకారం ప్రతి శనివారం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాలలో అనేక కార్యక్రమాలు కల్చరల్ స్పోర్ట్స్ ,హెల్ప్ విభాగం విద్యార్థిని విద్యార్థులకు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్ప్ కింద విద్యార్థులు ఒత్తిడి జయించడం ఎలాగా? అనే విషయము పైన, కెరీర్ గైడెన్స్, మరియు జ్ఞాపకశక్తి పెంచుకోవడం ఎలా ? అనే విషయాలపై విద్యార్థిని విద్యార్థులకు అనేక సూచనలు తెలియజశారు. విద్యార్థిని, విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. స్పోర్ట్స్ వారు విద్యార్థులకు పలు క్రీడల్లో ఆడించడం జరిగింది. ఈ కార్యక్రమాలు అన్నీ కూడా సంబంధిత విభాగం వారు విద్యార్థిని విద్యార్థులకు అనేక అంశాలు నేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నవీన జ్యోతి మాట్లాడుతూ, ప్రతి శనివారం ఇంటర్ విద్య బోర్డ్ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ‘అన్నదాత సుఖీభవ’ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి

**దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాం**

**అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో ఫిర్యాదులకు అవకాశం**

**పథకం ప్రారంభించాక రైతులతో సిఎం చంద్రబాబు ముచ్చట్లు**





**ఒంగోలు, ఆగస్ట్2(నినాదం):** అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం- రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ది కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7వేలు జమచేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు- ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ది కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు- ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు- ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీ-డీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టు-కుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీ-తో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టు-కోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ. 32,134 కోట్లు- ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్దిదారులు రెండు నెలలు పింఛను తీసుకోక పోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు- వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీ-న్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీ-న్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని అన్నారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం అని చంద్రబాబు అన్నారు. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ది పొందారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్య కార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్య కార కుటు-ంబాలు రూ.259 కోట్లు- అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు- ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టు-కున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాను. రైతులు ఏ వాతావరణంలో ఏ పంట వేయాలో , నీరు ఎప్పుడు ఇస్తామో ముందే చెబుతాం. దాని ప్రకారం పంట వేయమని కోరుతున్నాను. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు చేపట్టి రైతులు నష్ట పోకుండా చూశాం. ఇందుకోసం రూ.273 కోట్లు మంజూరు చేశాం. మామిడి రైతులకు కేజీకి రూ.4 చొప్పున అదనంగా ఇచ్చాం. మొత్తం 4,29,521 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోళ్లు పూర్తిచేశాం. 50,922 మంది రైతులకు రూ.172 కోట్లు చెల్లించాం. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఇది. 2,358 మెట్రిక్ టన్నుల కోకో కొనుగోళ్లకు కేజీకి రూ.50 చొప్పున రూ.12 కోట్లు చెల్లించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు ధర కల్పించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు ధర కల్పించాం. రూ.8,282 కోట్లతో ఖరీఫ్‌లో 6 లక్షల మంది రైతుల నుంచి 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, రబీలో రూ.4,575 కోట్లతో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం అని బాబు వివరించారు. సబ్సిడీ విత్తనాల నుంచి గిట్టుబాటు- ధర వరకు అండగా నిలిచాం. 2014-2019 మధ్య మా హయాంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రూ.15,279 కోట్ల రుణ మాఫీ చేశాం. ఉచితంగా భూసార పరీక్షలు జరిపి 1.33 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేశాం. 6 లక్షల పంట కుంటలు తవ్వించాం. రూ.1,488 కోట్లతో4.99 లక్షల మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాం. రైతు రథం పేరుతో 23,500 ట్రాక్టర్లు సబ్సిడీపైన పంపిణీ చేశామని సీఎం తెలిపారు. ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు- ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు- మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. గతంలో ఎన్నడూ చూడని కొత్త రాజకీయాలు చూస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఒక పార్టీ ...అమరావతి ఆడబిడ్డలను వేశ్యలుగా చిత్రీకరించింది. ఆ పార్టీ అధినేత ప్రకాశం జిల్లా పొదిలి వచ్చినప్పుడు ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని కోరగా వారిపై దౌర్జన్యం చేశారు. టీ-డీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వైసీపీ నేత నల్లపురెడ్డి పశువులా దూషించాడు. పార్టీ అధినేత ఏం చేశాడు? మందలించకుండా.. మా వాళ్లకు చెప్తే చాలు...ఇళ్లలోకి పోయి రప్పా రప్పా లేపేస్తారని అంటు-న్నాడు. బాబాయ్ హత్య విషయంలో నన్నూ ఏమార్చారు. పల్నాడులో వైసీపీ కార్యకర్త ఆయన కారు కిందే పడితే ఎత్తి పొదల్లో పడేశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో మామిడికి ధర లేదని మామిడి పళ్లను ట్రాక్టర్ల కింద తొక్కించి రాజకీయ విన్యాసం చేశాడు. నెల్లూరులో జనం వచ్చినట్టు-ఫేక్ వీడియో ప్రదర్శించాడని చంద్రబాబు మండిపడ్డారు. రాజకీయ పార్టీలు ప్రజల కోసం పని చేయాలి. వారి అంతిమ లక్ష్యం అధికారమైనప్పటికీ నైతిక విలువలు, పద్ధతులు, నిబంధనలు, కట్టు-బాట్లు- తప్పనిసరిగా పాటించాలి. జగన్ ను చూసి రప్పా రప్పా, బూతుల పంచాంగం, గొడ్డలి వేట్లు- నేర్చుకోవాలా? పేదల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు నేను పనిచేస్తున్నాను. నేను అభివృద్ధి చేసిన తెలంగాణ ఎలా ఉందో చూశారుగా. అంతకు మిన్నగా ఏపీని 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ గా తయారు చేస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు.

## బసవతారకం ఆస్పత్రికి 13న శంకుస్థాపన

**ఏర్పాట్లను పరిశీలించిన బాలకృష్ణ**



**అమరావతి, ఆగస్ట్2(నినాదం):** అమరావతిలో ఈ నెల 13న బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు భూమిపూజ చేయనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణ ప్లాన్‌లను సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్.. బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు చెప్పారు. మూడు దశల్లో ఆస్పత్రి నిర్మాణం ఉంటుందన్నారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని బాలకృష్ణ తెలిపారు. హిందూపురంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు-చెప్పారు. భారీ ఎత్తున పరిశ్రమలు, అంతర్‌రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు- చెప్పారు.మహిళా సాధికారత ఆధారంగా తీసిన 'భగవంత్ కేసరి' సినిమాకు జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందని ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు.

# కూటమి వెన్నుపోటు..

**అన్నదాత సుఖీభవలో మరో మోసం**



**తూర్పుగోదావరి, ఆగస్ట్2(నినాదం):** ఏపీలో కూటమి ప్రభుత్వం మరో వెన్నుపోటు రాజకీయానికి తెర తీసిందన్నారు మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు. రాష్ట్రంలో ఏడు లక్షల మందికి అన్నదాత సుఖీభవ ఎగొట్టారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచి 20 వేలకు మాత్రమే పరిమితం చేసిందని విమర్శలు చేశారు. మాజీ మంత్రి కారుమూరి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..‘అన్నదాత సుఖీభవలో కూటమి మరో మోసం చేస్తోంది. 26వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు ఊదరగొట్టి.. ఎన్నికలైన 14 నెలల తర్వాత ప్రజలను మోసం చేసే కార్యక్రమం ప్రారంభించారు. 10,716 కోట్లు గత ఏడాది రైతులకు ఎగొట్టారు. ఏడు లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వడం లేదు. దర్శిలో సినిమా సెట్టింగ్ వేసి మంచాలకు కూడా పచ్చ రంగు వేసి ఈ కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వం మరో వెన్నుపోటు రాజకీయానికి తెర తీసింది. రైతులను నట్టేట ముంచి 20వేలకు మాత్రమే పరిమితం చేసింది. ఐదేళ్లలో వైఎస్ జగన్ రైతులకు 67,500 అందించారు. తల్లికి వందనం కోతలు లేకుండా ఇస్తామని చెప్పి 13వేలు ఇచ్చారు. అందులో కూడా లక్షలాది మందికి పంగనామం పెట్టారు. రైతు గురించి పూర్తిగా ఆలోచించడం మానేశారు. రైతులను పూర్తిగా గాలికి వదిలేశారు. 5,500 రూపాయలకు కోకో పంట టన్నుకు ఇప్పిస్తామని చెప్పి మంత్రి అచ్చెన్నాయుడు రైతులను దారుణంగా మోసం చేశారు. మామిడికాయ కిలోకు 19 రూపాయలు ఇస్తామని చెప్పి రెండు రూపాయలకు పరిమితం చేశారు. రైతులు అన్యాయం అయిపోయారు. మిర్చి రైతుల గురించి కేంద్రానికి లేఖ రాసి మమ అనిపించారు. పొగాకు రైతుల పరిస్థితి కూడా అధ్వానంగా ఉంది. ఆర్బీకేలను నిర్వీర్యం చేశారు. 24 గంటల్లో డబ్బులు వేస్తామన్నారు. మూడు నెలలకు కూడా డబ్బులు వేయలేదు. వైఎస్ జగన్ హయాంలో సున్నా వడ్డీతో రుణాలు ఇప్పించారు. రైతు పంట పండించకపోతే ఏ ప్రజాప్రతినిధి మనుగడ సాధించలేరు. వ్యవసాయం అవసరం లేకపోతే మీరు ఆకలికి ట్యాబ్లెట్ కనిపెట్టండి. గతేడాది అన్నదాత సుఖీభవ సొమ్ముతో కలిపి లబ్ధిదారులకు చెల్లించాలి. రోజుకు 450 కోట్లు అప్పు చేస్తూ రాష్ట్రాన్ని ఎటువైపు తీసుకెళ్తున్నారు అని విమర్శలు చేశారు.

# జనసేన ఎంపీ పీఏ భారీ మోసం

**బాధితుల ఆందోళన**



**కృష్ణాజిల్లా, ఆగస్ట్2 (నినాదం):** జనసేన ఎంపీ బాలశౌరి కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎంపీ బాలశౌరి పీఏ గోపాల్ సింగ్ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తాననని మోసం చేసిన ఘటనపై బాధితులు ఆందోళన చేపట్టారు. నిరుద్యోగులను నిండా ముంచేసిన బాలశౌరి పీఏ గోపాల్ సింగ్?.. కోటిన్నర రూపాయలు వరకూ వసూలు చేసినట్లు తెలుస్తోంది. 60 మంది వద్ద రెండు లక్షల చొప్పున వసూలు చేశారు గోపాల్ సింగ్. గతంలో ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చిన ఎంపీ పీఏ గోపాల్‌సింగ్.. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అపాయింట్‌మెంట్ లెటర్ల గడువు ముగిశాయంటూ తప్పించుకునే ప్రయత్నం చేశాడు. విజయవాడలోని నోవాటెల్‌కు వస్తే మళ్లీ కొత్తగా అపాయింట్‌మెంట్ లెటర్లు ఇస్తానని నమ్మించాడు గోపాల్ సింగ్. దాంతో నోవాటెల్ హొటల్‌కు బాధితులు వెళ్లగా, అక్కడకు గోపాల్ సింగ్ రాలేదు. ఈ నేపథ్యంలో మోసపోయామని గుర్తించిన బాధితులు.. తమకు న్యాయం చేయాలంటూ ఎంపీ బాలశౌరి కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఎంపీ కార్యాలయం వద్ద ఆందోళన చేయకూడదని వారిని పోలీసులు బెదిరింపులకు దిగారు.

# దోచుకున్నది దాచుకోవడానికే సింగపూర్‌కు..

**చంద్రబాబు 30 ఏళ్లలో 58 సార్లు సింగపూర్ టూర్**

**చంద్రబాబు ఏక్ నంబర్.. బేటా దస్ నంబర్**

**ఈశ్వరన్‌తో బాబుకు వాణిజ్య సంబంధాలు**

**మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శలు**




**విశాఖపట్నం, ఆగస్ట్2(నినాదం):** చంద్రబాబు సింగపూర్ పర్యటనపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సెటైర్లు వేశారు. అక్కడికి వెళ్లి సాధించింది ఏంటో కూడా చెప్పుకోలేని స్థితిలో చంద్రబాబు ఉన్నారని అమర్నాథ్ అన్నారాయన. శనివారం విశాఖపట్నంలో అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు 30 ఏళ్లలో 58 సార్లు సింగపూర్‌కు వెళ్లారు. అక్రమంగా సంపాదించిందంతా దాచుకోవడానికి ఆయన అక్కడికి వెళ్తున్నారు. అందుకే ఆయన అక్కడికి వెళ్లి సాధించింది ఏమిటో చెప్పుకోలేకపోతున్నారు.. ఈ 15 నెలల్లో కూటమి ప్రభుత్వం సాధించింది ఏమిటి?. సాధించింది ఏమీ లేకే వైఎస్ జగన్‌పై విమర్శలు చేస్తున్నారు. చంద్రబాబు సింగపూర్ పర్యటనపై గుడివాడ అమర్‌నాథ్ విమర్శలు గుప్పించారు. 1995 నుంచి చంద్రబాబుకు సింగపూర్‌తో సంబంధాలు ఉన్నాయని నారా లోకేశ్ అంటు-న్నారని తెలిపారు. మేం కూడా ఎప్పటు-÷-నంచో అదే చెబుతున్నామని.. సింగపూర్‌లో బాబుకు ఉన్న సంబంధాలేంటో అందరికీ తెలుసని అన్నారు. చంద్రబాబు 30 ఏళ్లలో 58 సార్లు సింగపూర్‌కు వెళ్లారని.. అక్రమంగా దోచుకున్నది దాచుకోవడానికే చంద్రబాబు సింగపూర్ వెళ్లారని ఆరోపించారు. అక్కడికి వెళ్లి సాధించిందేంటని నిలదీశారు. సింగపూర్‌లో ఈశ్వరన్ మీకు బిజినెస్ పార్టనర్ కాదా అని నిలదీశారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో ఏం సాధించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై బహిరంగంగా చర్చించండని అన్నారు. అదానీ డేటా సెంటర్ గురించి చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ అది ఏర్పాటైంది వైఎస్సార్‌సీపీ హయాం. సముద్ర జలాలు ఉపయోగించు కోవాలని చంద్రబాబు, లోకేష్‌లకు ఎప్పుడైనా అనిపించిందా?. లోకేష్ చెబుతున్న బ్లూ ఎకానమీకి అంకురార్పణ జరిగింది కూడా వైఎస్సార్‌సీపీ హయాంలోనే. కేవలం ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ ప్రధానమైన మూడు పోర్టులను పూర్తి చేశారని అన్నారు. భూములను ఉద్యోగాలు కల్పించే నాణ్యమైన కంపెనీలకు అప్పగిస్తే ఫర్వాలేదు. కానీ, విశాఖలో విలువైన భూములను రియల్ ఎస్టేట్ కంపెనీలకు కట్టబెట్టారు. 99 పైసల చొప్పున.. రూ.1,350 కోట్ల విలువైన భూమిని అప్పన్నంగా అప్పగించారు. లులు సంస్థకు కారుచౌకగా భూములను, ఉర్సాకు 60 ఎకరాల భూమి ఇచ్చారు. ఎక్కడా పారదర్శకత లేకుండా భూములు కేటాయించారు. కంచె చేను మేసినట్లుగా ఉంది ఈ ప్రభుత్వ పరిస్థితి అని అమర్నాథ్ మండిపడ్డారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.. కమల్ హాసన్‌ను మించిపోయాడని అమర్‌నాథ్ విమర్శించారు. లోక నాయకుడు కమల్ హాసన్ అయితే.. లోక మాయకుడు చంద్రబాబు, దశావతారాలు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. బాబు ఏక్ నంబర్, బేటా దస్ నంబర్ అంటూ మంత్రి లోకేశ్‌పైనా సంచలన కామెంట్లు- చేశారు. మామను వెన్నుపోటు- పొడిచి చంద్రబాబు సీఎం అయ్యారంటూ దుయ్యబట్టారు. రెండు రోజులుగా వైఎస్ జగన్, వైసీపీపై పడి చంద్రబాబు, లోకేశ్ ఏడుస్తున్నారని గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. సింగపూర్ పర్యటనకు వెళ్లి సాధించిందేమీ లేక.. ఇక్కడ ప్రజలకు ఏం సమాధానం చెప్పాలో తెలియక జగన్‌పై పడిపోతున్నారని అన్నారు. నారా లోకేశ్ బరువు తగ్గాడు తప్ప.. బుద్ధి మాత్రం పెరగలేదని ఎద్దేవా చేశారు. బాబును మించిన అబద్ధాల కోరులా లోకేశ్ తయారయ్యారని విమర్శించారు. సింగపూర్‌లో ఎవరో ఈ మెయిల్ ద్వారా కంప్లయింట్ పెట్టారంట.. తీరా ఆ ఫిర్యాదు ఎవరు చేశారని చూస్తే టీ-డీపీ సానుభూతిపరుడే కావడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇవన్నీ కూడా వైసీపీ ఖాతాలో వేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

# చంద్రబాబు వ్యవసాయాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారు




**వైఎస్ఆర్ కడప జిల్లా, ఆగస్ట్2(నినాదం):** చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో వ్యవసాయాన్ని భ్రష్టుపట్టించారని వైఎస్ఆర్సీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. వైఎస్ఆర్ కడప జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రెండేళ్ళకు కలిపి ఇవ్వాల్సిన పెట్టుబడి సాయం రూ.40 వేలని అన్నారు. కానీ ఎంతో ఆర్భాటంగా కూటమి ప్రభుత్వం ఇప్పుడు ప్రకటించిన దానిలో మొదటి విడత కింద ఇస్తున్నది కేవలం రూ.5 వేలు మాత్రమే, దీనికి సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు భరోసాను ప్రకటించి రైతులకు పెట్టుబడి సాయంను అందించడం అనేది వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో ప్రారంభించాం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దాని పేరు అన్నదాత సుఖీభవ అంటూ మార్చారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రతి రైతుకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా ఈ రాష్ట్ర ఖజానా నుంచి రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. వైఎస్ జగన్ రైతుల కోసం రైతుభరోసా కాకుండా ఏమైతే ఇచ్చారో అవి కూడా కొనసాగిస్తామని కూడా చెప్పారు.

**చిత్తశుద్ధి ఉంటే ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పండి**

ఈ రోజు అన్నదాత సుఖీభవ మొదటి విడత కింద దర్శిలో సీఎం చంద్రబాబు చేతుల మీదిగా పథకాన్ని ప్రారంభిస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వాన్ని కొన్ని ప్రశ్నలు అడుగుతున్నాం. ఈ పథకం కింద ప్రతి రైతుకు రాష్ట్ర ఖజానా నుంచి రూ.20 వేలు ఇస్తామని చెప్పి, ఎందుకు రూ.14 వేలు మాత్రమే ఇస్తున్నారో చంద్రబాబు చెప్పాలి. మిగిలిన ఆరు వేల రూపాయలను ఎందుకు ఎగ్గొడుతున్నారో సమాధానం చెప్పాలి. గత ఏడాది ఇవ్వాల్సిన రైతు పెట్టుబడి సాయం రైతు భరోసా రూ.20 వేలు ఎందుకు ఇవ్వలేదు..? గతంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అయిదేళ్ళపాటు రైతుభరోసా కింద రైతులకు పెట్టుబడి సాయం అందించాం. కానీ కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరం ఎందుకు ఎగ్గొట్టారో చెప్పాలి. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో 53 లక్షల మంది అర్హులైన రైతులను గుర్తించి ఏటా రూ.13,500 చొప్పున రైతుభరోసాను అందించారు. కానీ కూటమి ప్రభుత్వం కేవలం 46 లక్షల మంది రైతులకే ఈ పథకాన్ని ఇస్తోంది. అంటే దాదాపు 7 లక్షల మంది రైతులకు కోత విధించారు.

**కూటమి ప్రభుత్వం రైతులకు చేసిన మేలు ఏదీ..?**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నుంచి ఇప్పటి వరకు రైతులకు చేసిన మేలు ఏమిటో చెప్పాలి. 2024 నుంచి రబీ, ఖరీఫ్ సీజన్‌లలో పంట నష్టాలను చెల్లించారా..? గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే ప్రతి పంట నష్టానికి కేవలం 30 రోజుల్లో పరిహారాన్ని చెల్లించాం. ఉచిత పంటల బీమా కింద రైతుల పక్షాన ప్రీమియంను ప్రభుత్వమే భరించింది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ పథకాన్నే ఎత్తేసింది. కనీసం రైతులే ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టుకున్నా కూడా వారికి జరిగిన పంటనష్టం బీమాను కూడా చెల్లించకపోవడం దారుణం కాదా..? విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించారా..? కనీసం వ్యవసాయ పనిముట్లను అయినా అందుబాటులోకి తెచ్చారా.? వ్యవసాయ ఉత్పత్తులకు ఎక్కడైనా గిట్టుబాటు ధర కల్పించారా.? వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను సక్రమంగా నిర్వహిస్తున్నారా.? ఎందుకు రైతులు గిట్టుబాటు రేటు కోసం రోడ్డెక్కుతున్నారు.? ఎందుకు రాష్ట్రంలో మళ్ళీ రైతు ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయో సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలి.

# పింగళి వెంకయ్యకు వైఎస్ జగన్ నివాళి



**అమరావతి, ఆగస్ట్2(నినాదం):** పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఆయనకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళు లర్పించారు. “జాతీయ జెండా రూపకర్త, తెలుగు జాతి ముద్దు బిడ్డ పింగళి వెంకయ్య గారు. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా ఆయన భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తున్నాను” అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

# రామకుప్పం ఎంపీటీసీ ఎన్నిక వాయిదా వేయాలి..

**ఈసీని కలిసిన వైఎస్సార్‌సీపీ నేతలు**



**విజయవాడ, ఆగస్ట్2(నినాదం):** ఏపీలో రామకుప్పం ఎంపీటీసీ ఎన్నికను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ నేతలు.. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిని కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నికి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ రెడ్డి, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నారాయణ మూర్తి వినతి పత్నం అందజేశారు. అనంతరం, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ..‘రెండు జడ్పీటీసీ, మూడు ఎంపీటీసీలకు నోటిఫికేషన్ ఇచ్చారు. నామినేషన్ల స్క్రూటీ్న జరుగుతోంది. నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేస్తున్నాడు. మహిళలపై గౌరవం ఉన్నట్లు పదేపదే మాట్లాడతారు. ఆయన సొంత నియోజకవర్గంలోనే దళిత మహిళ నామినేషన్‌ను అడ్డుకున్నారు. నామినేషన్ పత్రాలను లాక్కుంటుంటే పోలీసులు కనీసం అడ్డుకోలేకపోయారు. స్టేషన్‌లో ఫిర్యాదు ఇస్తే తీసుకోవడం లేదు. ఇక బాధితులు ఎవరికి చెప్పుకోవాలి. ప్రజాస్వామ్య విలువలు లేవు. కేసులు తీసుకునే పరిస్థితులు లేవు. కూటమి అధికారంలోకి వచ్చాక జరిగిన ప్రతీ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ మెట్లు ఎక్కుతూ దిగుతున్నాం. ఎన్నికల కమిషన్ తన విస్తృతమైన అధికారాలు వినియోగించాలి. మేం ఎన్నికల ప్రక్రియ మొదలైన దగ్గర్నుంచి పూర్తయ్యే వరకూ సీసీ కెమెరాలు పర్యవేక్షణ చేయాలన్నాం. ఆన్ లైన్ నామినేషన్లు స్వీకరణకు అనుమతించాలని కోరాం. బీహార్ తరహా పరస్థితులు ఏపీలో నెలకొన్నాయి. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు కావడం లేదు. లోకేష్ రాసిన రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది. పార్టీలు వస్తుంటాయ్ పోతుంటాయ్.. అధికారులు శాశ్వతం. అధికార పార్టీకి అడుగులకు మడుగులొత్తే వారికి ఇదే మా హెచ్చరిక. మేమూ డిజిటల్ లైబ్రరీ పెట్టాం. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న వారి పేర్లు డిజిటల్ లైబ్రరీలో చేర్చుతున్నాం. మేం అధికారంలోకి వచ్చాక వారందరినీ చట్టం ముందు నిలబెడతాం. రామకుప్పం ఎంపీటీసీ ఎన్నిక వాయిదా వేయాలి. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరపాలి. లేకపోతే న్యాయపోరాటం చేస్తాం’ అని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ..‘స్థానిక సంస్థలు జరిగే చోట జాగ్రత్తలు తీసుకోవాలనీ గతంలోనే మేం కోరాం. ఈ ప్రభుత్వం సజావుగా ఎన్నికలు జరిపించేలా లేదని మేం ముందుగానే చెప్పాం. రామకుప్పం ఎంపీటీసీ అభ్యర్థి, దళిత మహిళ శ్రీదేవిని నామినేషన్‌కు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఆమె వద్ద బ్యాగ్ లాక్కున్నారు. విలువైన డాక్యుమెంట్లు, నామినేషన్ పత్రాలు లాక్కున్నారు. పోలీసుల సమక్షంలోనే ఇదంతా జరిగింది. రాష్ట్రంలో రూల్స్ ప్రకారం పాలన సాగడం లేదు. సీఎం సొంత నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం అమలు కావడం లేదన్నారు. దళితులు, మహిళలకు భద్రత ఏది?. దౌర్జన్యం జరుగుతున్నా పోలీసులు కళ్లప్పగించి చూడటం తప్పు. ఫిర్యాదును కూడా పోలీసులు తీసుకోలేదు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా తీసుకునే పరిస్థితి లేకపోతే ఎలా?. ఏపీలో ఎమర్జన్సీ పాలన జరుగుతోంది. దళిత మహిళపై జరిగిన దాడికి ప్రభుత్వం.. చంద్రబాబు సమాధానం చెప్పాలి. రామకుప్పం ఎన్నికను వాయిదా వేయాలి. ఎన్నికల కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఎన్నిక వాయిదా వేయకపోతే న్యాయపోరాటం చేస్తామన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ..‘ఎస్సీ మహిళ నామినేషన్ వేయడానికి వెళ్తేనే భయపడుతున్నారు. ఎందుకు అంత భయం. ఏడాది కాలంలోనే ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చింది. సీఎం సొంత నియోజకవర్గంలోనే ఇంత దారుణమా?. దీనికి సీఎం ఏం సమాధానం చెబుతారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు. ఏదో చోట దాడులు జరుగుతూనే ఉన్నాయి. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోంది. రామకుప్పం ఎంపీటీసీ ఎన్నిక వాయిదా వేయాలి. శ్రీదేవి నామినేషన్ స్వీకరించాలి. లేకపోతే పోరాటం ఉధృతం చేస్తాం’ అని హెచ్చరించారు.

## ఎదురుదాడితో...అక్రమాలను దాచలేము !

ఎదురుదాడి రాజకీయాల్లో ఇప్పుడు బిఆర్ఎస్, ఎపిలో వైకాపాలు ఆరితేరాయి. చేసిన తప్పులు, అప్పుల గురించి ఎవ్వరూ చర్చించుకోవద్దన్న పాలసీతో వీరు ఎదుటివారిపై బురదజల్లాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఇద్దరూ ఒకే గూటి పక్షులుగా ఉన్నారు. ఎపిలో అప్పులు చేసి, బటన్ నొక్కుళ్లతో రాష్ట్రాన్ని దివాళా తీయించి, సొంత ఖజానా నింపుకున్న ఘనుడు జగన్. తెలంగాణలో కూడా కుటుంబం గుప్పిట్లో అధకారం పెట్టుకుని రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత కెసిఆర్ కుటుంబానిది. అంతేగాకుండా లెక్కకు మిక్కిలి అప్పులు చేసి ఇప్పుడేమో....మాకా సంగతే తెలియదన్న రీతిలో పోజులు పెడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావుల విమర్శలు చూస్తుంటే సిగ్గేస్తోంది. జాలి కలుగుతోంది. ఎందుకంటే చేసిన తప్పులన్నీ చేసి, మళ్లీ తమదే అధికారం కనుక ఇవేవీ బయటపడవన్న ధీమాతో ఉండిపోయారు. కానీ ప్రభుత్వం మారడంతో అప్పులు, తప్పులు బయటకు తన్నుకు వస్తున్నాయి. వీటిని కప్పిపుచ్చుకునేందుకు రోజుకో అంశంపై విమర్శలు చేస్తున్నారు. గురుకులాలు, హాస్టళ్లు, రైతులు, బనకచర్ల, విద్యుత్ పంపిణీ తదితర అంశాలపై వీరు చేస్తున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు. నిజంగానే పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇవన్నీ బాగావుంటే, బాగుచేసివుంటే ఇప్పుడే పాపం ఎందుకు బద్దయలయ్యిందన్నది ప్రజలు ఆలోచించాలి. అన్నింటికి మించి కాళేశ్వరంలో లక్షకోట్లు తగలేశారు. వారికి రావాల్సిన ముడుపులు రావడంతో ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. అందుకే ఇవన్నీ ప్రజలు చర్చించుకోవద్దన్న భావనలో రోజూ బనకచర్లను ముందుకేసి విమర్శలు చేస్తున్నారు. సిఎం ప్రజల్లోకి రావడమెందుకు, ఆయన ప్రజలను కలవాల్సిన పనేముందని వాదించిన కెటిఆర్ ఇప్పుడు పనిచేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాడు. నవ్విపోదురు నాకేంటి అన్న చందంగా కెటిఆర్,హరీష్ రావుల విమర్శలకు హద్దూపద్దూ లేకుండా పోతోంది. అలాగే జగన్ తీరు కూడా అలాగే ఉంది. వీరు దోచుకోవడం అన్న స్కూళ్లో శిక్షణ పొంది వచ్చినవారు. ఇక కాళేశ్వరం నివేదిక చూస్తే ఆశ్చర్యం కలగమానదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, వైఫల్యాల్లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర కీలకమని జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ కమిషన్ తేల్చింది. ఈ విషయంలో ఆయన పాత్ర విస్మరించలేనిదని స్పష్టం చేసింది. ఆయనతోపాటు ఆనాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్సీలుగా పని చేసినవారు, మరికొందరు అధికారులను కూడా వైఫల్యాలకు బాధ్యులుగా పేర్కొంటూ నివేదిక రూపొందించింది. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదమే తీసుకోలేదని తెలిపింది. బ్యారేజీలపై ముందుగానే నిర్ణయం తీసుకొని.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ నివేదికను కేవలం సాకుగా చూపించారని వెల్లడించింది. పైగా బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ భౌతిక పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో జరపలేదని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన కమిషన్ గురువారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా.. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తీసుకోలేదని, మంత్రివర్గ ఉపసంఘం వేసినా.. దీనికి, ఆ బ్యారేజీలకు సంబంధమే లేదని పీసీ ఘోష్ కమిషన్ తేల్చిందని తెలుస్తోంది. వీటి గురించి కెటిఆర్ మాట్లాడరు. హరీష్ రావు మాట్లాడరు. నోరుంది కదాని తప్పుడు మాటలతో మభ్య పెట్టే ప్రయత్నాల్లో ఈ ఇద్దరూ ఆరితేరారు. అయితే మంత్రివర్గ ఆమోదంతోనే బ్యారేజీలు నిర్మించినట్లు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ చెప్పడం ఇంకా మోసం చేయడం తప్ప మరోటి కాదు. ఒక ఉద్యమ పార్టీగా ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయకుండా వారి నమ్మకాన్ని దెబ్బతీసింది. ఒక కుటుంబానికి వ్యాపార సామ్రాజ్యంగా మారిందనడానికి కాళేశ్వరం సహా అనేక ఉదాహరణలు ఉన్నాయి. గొర్రెల పంపిణీలో వేయికోట్ల మోసం అంటే ఎంత దారుణమో గుర్తించాలి. ఒక ఉద్యమ పార్టీ ఎంతగా అహంకారంగా ప్రవర్తించిందో చూసాం. ప్రజలు ఎలా మోసపోయారో చూసాం. ఇందుకు కాళేశ్వరం, గొర్రెలు, చేపలు, రైతుబంధు వంటి అన్ని పథకాలు చూడవచ్చు. సిఎం రిలీఫ్ ఫండ్ పేరుతోనూ మోసాలు సాగించారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక అనవసరంగా గట్టిగా రంకెలు వేస్తోంది. ఒక్కో అవినీతి బయటపడ్డా కొద్దీ జీర్ణించుకోలేక పోతున్నది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కుటుంబం, ప్రతి యువకుడి ఆశయాల మీద చేసిన మోసపూరి రాజకీయం బహుశా చరిత్రలో ఎవరూ చేసివుండరు. ఒక నాయకుడు తప్పు చేస్తే దాన్ని ప్రజల ముందుకు తీసుకు రావడం మీడియా బాధ్యత. కానీ ఇక్కడ పార్టీతో పాటు,ఓ కుటుంబం మోసం చేసింది.అయినా పదేళ్లుగా మీడియా ఈ విషయం ప్రసారం చేయలేదు. దాన్ని ఇప్పుడైనా ప్రశ్నించాలి. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చూసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు. ప్రజాస్వామ్యంలో అది క్షమించదగినది కాదు. అసలు బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని అమ్ముకోవడమెలాగో నేర్చింది. ఇన్ని తప్పులకు కారణమైన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేస్తున్న విమర్శలు... దగుల్బాజీ రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. నిరాశా నిస్పృహల్లో ఉంటూ ప్రస్తుత పరిస్థితిని చూసి తట్టుకోలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అందుకే అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారు. రాజకీయాల్లో నీతిగా మాట్లాడటం బిఆర్ఎస్, వైకాపా నాయకులకు రాదు. వీరు పాలనార్హత లేనివారు. ప్రజల తీర్పును గౌరవించలేక, దాన్ని హేళన చేయడమంటే అది ప్రజల ను నిందించడమే అవుతుంది. జగన్, కెటిఆర్‌లు ఇది గమనించాలి. ప్రజలను అవమానిస్తున్న ఈ నేతలను ప్రజలు దూరంగా పెట్టాలి. బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణకు సాధ్యమైనంత మోసం చేయమెలా అన్న రీతిలో పాలన సాగింది. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష మేరకు అసలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రాలేకపోయింది.రైతులు అప్పుల్లోనే ఉన్నారు, యువత నిరుద్యోగంలో ఉన్నారు. రుణమాఫీ రాయితీల పేరుతో కొంత మంది మాత్రమే లబ్ధి పొందారు. పేపర్ లీకులు, గ్రూప్ పరీక్షల వాయిదాలు, పోలీస్ పరీక్షల గందరగోళం ఇవన్నీ యువత భవిష్యత్తును నాశనం చేశాయి.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పు రూ. 6.5 లక్షల కోట్లకు చేరింది. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇవన్నీ పేరుకి ప్రాజెక్టులు. కానీ అన్నీ అవినీతి పథకాలే. జేబులు నింపే పథకాలే. గ్రామాల్లోకి తాగునీరు, విద్య, ఆరోగ్య పరిరక్షణకు తీసుకున్నచర్యలు లేవు. ఇవన్నీ కూడా ఇక్కడ బిఆర్ఎస్‌కు ఎపిలో వైకాపాకు వర్తిస్తాయి.

ఎడిటోరియల్

# రైతలకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం

**రైతులు ఆర్థికంగా లబ్ది పొందాలన్నదే నా లక్ష్యం**

**వీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' ప్రారంభించిన చంద్రబాబు**




**ఒంగోలు,(నినాదం):** రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రైతు రాజుగా మారాలి. ఎన్ని కష్టాలు ఉన్నా.. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనేది నా ఆకాంక్ష. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ పథకాలతో పేదలను గట్టెక్కించాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన అనంతరం.. పొలాల వద్ద వినూత్నంగా ఏర్పాటు చేసిన వేదికపై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతుల చెప్పిన సమస్యలపై స్పందించిన సీఎం.. వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు 'అన్నదాత సుఖీభవ' ద్వారా లబ్ధి పొందనున్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశారు. దీనికి తోడుగా కేంద్రం 'పీఎం కిసాన్' పథకం కింద మొదటి విడతగా రూ.2 వేల చొప్పున రైతులకు సాయం అందిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7 వేలు చొప్పున జమ చేశాయి. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు అందించనున్నారు. ఇకపోతే గత ప్రభుత్వం వితంతు పింఛన్లు రద్దు చేసింది. మా ప్రభుత్వం రాగానే వితంతు పింఛన్లు మళ్లీ తీసుకొచ్చాం. లబ్ధిదారులు ఎక్కడుంటే .. అక్కడే పింఛన్ ఇస్తున్నాం. పింఛన్ల కోసం ఏడాదికి తెలంగాణ రూ.8వేల కోట్లు- ఖర్చు చేస్తుంటే.. ఏపీ రూ.32వేల కోట్లు- వెచ్చిస్తోంది. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. దీంతో దాదాపు రూ.2.62 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందుతారని సీఎం వివరించారు. ఎన్నికల ముందు అరాచక, దుర్మార్గపు పాలన నడిచింది. 2019లో చేసిన తప్పిదం వల్ల ప్రజల భవిష్యత్ అంధకారంలోకి వెళ్లింది. ప్రభుత్వ వ్యతిరేకఓటు- చీలకూడదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మంచి ఉద్దేశంతో ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా జాతీయ పార్టీ భాజపాతో పొత్తు పెట్టుకున్నాం అనిచంద్రబాబు ఇవరించారు. ప్రజలకు హాని జరగకుండా ఉగ్రవాదులను మట్టుబెట్టాం. అభివృద్ధి చేయడం తెలిసిన పార్టీ తెదేపా అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై పాలన సాగిస్తున్నామన్నారు.

కేంద్రంలో భాజపా నాలుగోసారి కూడా అధికారంలోకి వస్తుందని, మోడీ పనితనమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రపం చవ్యాప్తంగా మోడీ హవా పెరుగుతోంద న్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామ నారాయణరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికా రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మోడీ స్వదేశీ వస్తు నినాదం

**ఇతర దేశాలపై ఆధారపకుండా సాగాలి: ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు**




**వారణాసి:** భారత్ కూడా అతి త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారనుందని ప్రధాని మోడీ మరోమారు ఉద్ఘాటించారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోడీ తెలిపారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై భారత ప్రధాని నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిన నెలకొంది. అన్ని దేశాలు తమ తమ సొంత ప్రయోజనాలపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి 'స్వదేశీ' ఉత్పత్తుల విప్లవానికి నడుంకట్టాలి. కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఇటీవల భారత్-రష్యా బంధంపై ట్రంప్ స్పందిస్తూ.. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చు కోనీయండని, కలిసి మునగనీయండని విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అంతకు ముందు న్యూదిల్లీపై 25శాతం సుంకాలు విధించిన అగ్రరాజ్యాధినేత.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తే అదనంగా పెనాల్టీలు ఉంటాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే మోదీ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ట్రంప్ చెంప ఛెళ్లమనిపించిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్

**డెడ్ ఎకానమీ అంటూ చేసిన ప్రకటపై ఎఐ దిమ్మతిరిగే సమాధనం**

**భారత్ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తోందని జవాబు**



**న్యూయార్క్:** ప్రస్తుత సాంకేతిక యుగంలో ఓపెన్ ఏఐ, చాట్‌జీపీటీ- వంటి వాటికి ప్రత్యేక ఆదరణ ఉంది. ఎలాంటి ప్రశ్నలకైనా ఈ కృత్రిమ మేధస్సు ప్లాట్‌ఫామ్‌లు సమాధానం చెబుతున్నాయి. తాజాగా ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై ఇవి నిర్మొహమాటంగా ట్రంప్ చెంప ఛెల్లుమనేలా సమాధానం ఇచ్చాయి.భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇదే ప్రశ్నను పలు ఏఐ ప్లాట్‌ఫామ్‌లను అడగ్గా.. అవి చెప్పిన సమాధానాలు ట్రంప్ మూర్ఖత్వాన్ని తెలియచేశాయి. భారత్‌ది డెడ్ ఎకానమీయా? అని ఐదు ప్రధాన అమెరికన్ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను ప్రశ్నించగా.. వాటి సమాధానాలు ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా ఉన్నాయి. భారత ఆర్థికవ్యవస్థ పతనం కాలేదు. అది డైనమిక్. ఎంతో ప్రతిష్ఠాత్మకమైనది' అని చాట్‌జీపీటీ పేర్కొంది.

భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని గ్రోక్ వెల్లడించింది. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతుంది' -జెమిని తెలిపింది. ఇక, మెటా ఏఐ, కోపైలట్ లు కూడా ఇలాంటి సమాధానాలే ఇచ్చాయి. రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తుందనే కారణంతో భారత్‌పై 25శాతం సుంకం, పెనాల్టీలు విధిస్తున్నట్లు- ట్రంప్ ప్రకటించారు. దీన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్.. వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందన్నారు. వారు ఎలాంటి వాణిజ్య సంబంధాలు కుదుర్చుకున్నా పట్టించుకోనన్నారు. ఈ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ మాటలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమర్థించారు. ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ఆ విషయాన్ని ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. దేశ ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానాన్ని భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు. అయితే, రాహుల్ వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలు సైతం తప్పుబట్టడం గమనార్హం. ఈ క్రమంలో ఎఐ సమాధానాలు ట్రంప్‌కు, రాహుల్‌కు చెంపపెట్టులాంటివే.

### భావితరాలకు స్ఫూర్తి ప్రదాయకాలు...

# వేగుంట మోహన ప్రసాద్ రచనలు



వేగుంట మోహన ప్రసాద్ (జనవరి 5, 1942 %-% ఆగస్టు 3, 2011) తెలుగు సాహిత్య లోకానికి తనదైన ముద్రవేసిన మహోన్నత కవి, రచయిత, సాహితీ వేత్త, అనువాదకుడు. ఆయన రచనలు తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించు కోవడమే కాక, భాషా ప్రేమికుల హృదయాలలో నిలిచి పోయాయి.

జీవితం...
1942, జనవరి 5న ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా తాడికొండ మండలం లాం గ్రామంలో జన్మించారు. ఆయన స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా వట్లూరు.

విద్యార్హతలు:
ఆంగ్ల సాహిత్యంలో ఎం.ఏ. పట్టా పొందిన ఆయన, విజయవాడ సిద్ధార్థ కళాశాలలో ఆంగ్ల ఉపన్యాసకునిగా పనిచేశారు. అంతకు ముందు, నైజీరియాలో మూడేళ్లపాటు ఆంగ్ల ఉపాధ్యాయుడిగా సేవలందించారు.

కుటుంబం:ఆయనకు భార్య సుజాత మరియు కుమార్తె మమత ఉన్నారు. చివరి జీవన దశ: ఉద్యోగ విరమణ తర్వాత కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయం అనువాద విభాగానికి అధిపతిగా పనిచేశారు.

సాహిత్య సేవలు...

వేగుంట మోహన ప్రసాద్ కేవలం కవి మాత్రమే కాదు, అనేక సాహిత్య ప్రక్రియల్లో తన ప్రతిభను ప్రదర్శించారు.

కవిత్వం:

1960లో భారతి పత్రికలో ప్రచురితమైన "హిమానీహృది" ఆయన మొదటి కవిత.
ఆయన కవిత్వం జీవితం, మరణం, ప్రేమ, సామాజిక అన్యాయాలను ప్రతిబింబించింది.

అనువాదాలు:

తెలుగు సాహిత్యాన్ని ఆంగ్ల పాఠకులకు పరిచయం చేయడంలో ఆయన అనువాదాలు కీలకంగా మారాయి. అనేక దేశీయ, విదేశీ కవితలను అనువదించి, తెలుగు పాఠకులకు అందించారు.

వ్యాసాలు:

కరచాలనం అనే వ్యాస మాలిక ద్వారా ప్రపంచ ప్రసిద్ధ కవులను తెలుగు వారికి పరిచయం చేశారు.

ప్రముఖ రచనలు...
కవితా సంపుటాలు: చితి-చింత (1969), పునరపి (1993), సాంధ్యభాష (1999), నిషాదం, వెన్నెల నీడలు (2004).చవితి పత్ర (టీఎస్ ఇలియట్ "వేస్ట్ ల్యాండ్" అనువాదం).

అవార్డులు, గౌరవాలు ...
1969లో ఆయన తొలి కవితా సంకలనం చితి-చింతకు ఫ్రీవర్స్ ఫ్రంట్ అవార్డు లభించింది. చివరి కవితా సంపుటి నిషాదంకు తణికెళ్ల భరణి అవార్డు అందించారు.

అవయవ దానం - మానవతా దృక్పథం...

2011లో మోహన్ ఫౌండేషన్ ద్వారా ఆయన తన మూత్రపిండాలు, కాలేయం, కళ్ళు దానం చేస్తానని జీవితకాలం లోనే సంకల్పించారు. వేగుంట మోహన ప్రసాద్ మరణానంతరం ఈ కోరికను కుటుంబ సభ్యులు నెరవేర్చారు. వేగుంట మోహన ప్రసాద్ తెలుగు సాహిత్య చరిత్రలో ఒక వెలుగురాశి. ఆయన రచనలు భావితరాలకు స్ఫూర్తి ప్రదాయకంగా నిలుస్తాయి. సమాజానికి, సాహిత్యానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. తెలుగు భాషాభిమానం కలిగిన ప్రతి ఒక్కరికీ ఆయన రచనలు మార్గదర్శకాలుగా నిలుస్తాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494**

Poetry

## చెలిమి

యవ్వన వసంతంలో పొలం గట్లపై
ఆడుతూ గడిపిన రోజులు మధురం....

మోట బావిలో ఈదిన రోజులు
మన స్నేహానికి సాక్ష్యాలు.....

ఆదివారం నాడు పరికి పండ్ల కోసం
వాగు వంకల చుట్టు తిరిగిన
ఘడియలు మళ్లీ తిరిగి రావు.....

నింగిలో చంద్రబింబం వలే
నా మదిలో మెదిలే పాల పొంగు
నురగల నిండుగా తొలకుతూ
ఆనంద భాష్పాలు చెక్కిలిపై
జారుతున్నాయి....

మిత్రమా నీ జ్ఞాపకాలతో
నా హృదిలో సంతకమై
నిలిచిపోయావు....

మిత్రమా కాల గమనంలో
బంధాల భాధ్యవాల యాడబాటుతో
సహజమైన మన స్నేహ బంధం.....


భవిష్యత్తులో కడసారి వరకైనా
కలుసుకుని కమ్మని కబుర్లతో
బాల్యంనాటి జ్ఞాపకాలు
యాదికి చేసుకుందాం.......

మిత్రమా చివరి మజిలీ వరకు
నిన్ను వీడువక నీతోనే
నా జీవనయానం......

**- మిద్దె సురేష్**
**కవి, వ్యాసకర్త**
**9701209355**

# తండ్రికి తగ్గ తనయుడు సూరి బాలకృష్ణ

## సూరి బాలకృష్ణ జయంతి



భారత దేశం గర్వించదగిన శాస్త్ర వేత్తలలో సూరి భగవంతం అగ్ర భాగాన నిలిచే వారిలో ఒకరు. భారత దేశ రక్షణ శాఖ సలహా దారుగా, దేశ తొలిప్రధాని నెహ్రూకు శాస్త్రీయ అంతరంగిక సలహా దారుగా పని చేసిన తెలుగు తేజం సూరి భగవంతం భారతరత్న, నోబెల్ పురస్కార గ్రహీత సి.వి. రామన్ శిష్యులు. సత్యసాయి బాబావారికి ఆంతరంగిక శిష్యులు. కేంద్ర ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ సైంటిఫిక్ అడ్వైజర్ ఉస్మానియా యూని వర్సిటీలో ఫిజిక్స్ ప్రొఫెసర్, లాబ్ డైరెక్టర్, వైస్ చాన్సలర్ డిఫెన్స్ రి సెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ కు డైరెక్టర్ జనరల్‌గా ఆయన విశేష సేవలు అందించి గుర్తింపు పొందారు. భూతలం మీద, సముద్ర జలాలమీద, గాలిలో దేశ పోరాట శక్తులను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బలోపేతం. చేయటానికి డి.ఆర్.డి.ఓను ఒక సమర్థ వంతమైన పనిముట్టుగా రూపొందించిన అసమాన ప్రజ్ఞాశాలి భగవంతం. ఆయన కుమారుడే సూరి బాలకృష్ణ తండ్రికి తగ్గ తనయునిగా గుర్తింపు పొందారు. సూరి బాలకృష్ణ భూ భౌతిక విజ్ఞాన శాస్త్రవేత్త. అసమాన పరిశోధకులు. సూరి బాలకృష్ణ 1941 ఆగస్టు 3న గుంటూరులో జన్మించారు. 1952 నుంచి భూ విజ్ఞాన, భూ.భౌతిక శాస్త్రాలలో విశేష పరిశోధనలు జరిపారు.శిలల భౌతికధర్మాలు, వాటి భూ విజ్ఞాన లక్షణాలు, భూ జలాన్వేషణ మొదలైన అంశాల మీద పలు పరిశోధనలు నిర్వహించారు. 1953 లో, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి ఎం ఎస్ సి సాధించారు. ఉద్యోగిగా తొలుత ఉస్మానియా యూనివర్సిటీలో రీసెర్చ్ స్కాలర్‌గా (1953-54) చేరారు. న్యు ఢిల్లీ లోని నేషనల్ ఇన్ స్టి ట్యూట్ ఆఫ్ సైన్సెస్ లో రిసెర్చ్ ఫెలో గా 1954లో చేరారు. 1955లో ఉస్మానియా యూనివర్సిటీ నుండి పి హెచ్ డి. అందుకున్నారు. బాలకృష్ణ 1956-57 కాలంలో హార్వర్డ్ : యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయల్ రిసెర్చ్ ఫెలోగా గుర్తింపు పొందారు. జపాన్ ప్రభుత్వ గౌరవ పురస్కారం తో పాటు, జపాన్ జియోలాజికల్ సొసైటి ఫెలోషిప్ నూ అందు కున్నారు.. ఉస్మానియా యూనివర్సిటీ జియాలజీ విభాగానికి అధిపతిగా (1961-64) రాణించారు. మధ్య కాలంలో ఇదే విభాగానికి రీడర్ గా (1957-61), శాఖాధిపతిగా (1962) గౌరవ ప్రొఫెసర్గా (1964), అసిస్టెంట్ డైరెక్టర్ గా (1965) వివిధ పదవులను సమర్థ వంతంగా నిర్వహించారు. ప్రతి శాఖలోనూ తన ప్రతిభను చాటారు. హైదరాబాద్ లోని నేషనల్ జియో ఫిజికల్ రిసెర్చ్ ఇన్ స్టిట్యూట్కు అసిస్టెంట్ డైరెక్టర్ గా యాక్టింగ్ డైరెక్టర్ గా 1979 నుంచి 81 వరకు సేవలందించారు. ఇండియన్ జియో ఫిజికల్యూనియాన్ కు కార్యదర్శిగా ఉంటూ -ఫెలోషిప్ అందుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ ఫెలోషిప్ కూడా పొందారు. జియలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు ఫౌండర్ ఫెలోగా,ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ అధ్యక్షునిగా కూడా పని చేశారు. పర్వతాలు, శిలల స్తితి స్థాపకత్వం భూసంబంధ లక్షణాలున్న వాటి అనుబంధాల పైనా పరిశోధించి సాధికారిక పత్రాలు రాశారు. అనేక దేశాలు పర్యటించి ఉపన్యా సాలిచ్చి, అంతరాజతీయ సదస్సులలో పాల్గొని విలువైన 125 ప్రామాణిక పరిశోధనా పత్రాలు సమర్పించారు. భూ ప్రకంపనాలు, భూ కంపాలు, భూ అయస్కాంత క్షేత్రాలు, గురుత్వాకర్షణ క్షేత్రాలు,వాటి పని తీరులపై సునిశిత పరిశోధన చేసిన పరిశోధనా శ్రేష్ఠులు ఆయన. సూరి బాలకృష్ణ 1984 సెప్టెంబరు 9 న హైదరాబాదులోగుండెపోటుతో మరణించారు. ఆ పరిపాలనా దక్షత, కార్యకలాపాల సమన్వయ నైపుణ్యం. నాయకత్వ పటిమలతో భూవిజ్ఞాన శాస్త్ర రం గాలలో సాటిలేని మేటి శాస్త్ర వేత్తగా రాణించారు. బాలకృష్ణ శాస్త్రీయ కృషిఫలితంగా 1967లో కృష్ణన్ గోల్ట్ మెడల్, 1979 లో ఆంధ్ర ప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వారి అవార్డుల గ్రహీతగా నిలిచార 1967లో కృష్ణన్ గోల్ట్ మెడల్ 1979లో ఆంధ్రప్రదేశ్ అకాడెమి ఆఫ్ సైన్సెస్ అవార్డ్ పొందారు. భూవిజ్ఞానశాస్త్రంలో సాటిలేని విజ్ఞాన ఖనిగా, పాలనా దక్షునిగా, క్రమ శిక్షణగల నాయకునిగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన మేధావి. సైంటిస్ట్ సూరి రామకృష్ణ తండ్రి భగవంతంకు తగ్గ తనయుడు అనిపించుకున్నారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

### భారతదేశ వ్యవసాయ

# భవిష్యత్‌కు ప్రమాదం

## ఎరువుల స్వయం సమృద్ధి ఒక సవాలేనా?

**భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం గుండెకాయ లాంటిది. మన జనాభాకు ఆహారం అందించాలంటే, పొలాలకు జీవం పోసే ఎరువుల లభ్యత అత్యవసరం. అయితే ఈ విషయంలో మన దేశం విదేశాలపై విపరీతంగా ఆధారపడుతోంది. ఈ ఆధారపడటం కేవలం ఆర్థికపరమైన సమస్యే కాదు, మన దేశ భద్రతకు కూడా ఒక సవాలుగా మారింది. దేశీయ ఎరువుల పరిశ్రమను పరిశీలిస్తే, మన ముంగిట ఉన్న సవాళ్లు స్పష్టంగా కనిపిస్తాయి.**



యూరియా ఉచ్చులో రైతులు భారత రైతులు యూరియాను విరివిగా వాడుతారు. 2023-24లో యూరియా డిమాండ్ దాదాపు 356 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా, మన దేశీయ ఉత్పత్తి కేవలం 314 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ఈ కొరతను తీర్చడానికి మనం ప్రపంచ మార్కెట్లో పెద్ద కొనుగోలుదారుగా మారాం. అయితే, యూరియాపై అధికంగా ఆధారపడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటోంది. రైతులు ఇతర ముఖ్యమైన పోషకాలైన ఫాస్ఫేట్, పొటాష్‌లను నిర్లక్ష్యం చేయడం వల్ల దీర్ఘకాలంలో భూసారం తగ్గి, పంట దిగుబడి పడిపోతోంది. ఫాస్ఫేట్, పొటాష్ కోసం ఆందోళన
యూరియా సంగతి పక్కన పెడితే, డై-అమోనియం ఫాస్ఫేట్-డిఎపి, మ్యూరేట్ ఆఫ్ పొటాష్-ఎమ్‌ఒపిల పరిస్థితి మరింత దయనీయం. 2023-24లో దాదాపు 92 లక్షల మెట్రిక్ టన్నుల డిఏపి అవసరమైతే, మన దేశంలో కేవలం 42 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉత్పత్తి అయ్యింది. అంటే, సగం కంటే ఎక్కువ దిగుమతులపై ఆధారపడక తప్పలేదు. ఇక పొటాష్ ఎరువుల విషయంలో అయితే మన దేశీయ ఉత్పత్తి దాదాపు శూన్యం. మొత్తం అవసరాన్ని దిగుమతుల ద్వారానే తీర్చుకోవాల్సి వస్తోంది. ప్రపంచ మార్కెట్‌లో ధరలు పెరిగినా లేదా సరఫరాలో అవాంతరాలు వచ్చినా మన వ్యవసాయం అగాధంలో పడే ప్రమాదం ఉంది.

దేశీయ పరిశ్రమకు అడ్డంకులు:
మన దేశంలో ఎరువుల తయారీ కర్మాగారాలు ఉన్నప్పటికీ, అవి పూర్తి డిమాండ్‌ను తీర్చలేకపోతున్నాయి. సుమారు 32 పెద్ద యూరియా ప్లాంట్లు పనిచేస్తున్నా ముడిస రుకుల కొరతే ప్రధాన సమస్య. యూరియా ఉత్పత్తికి ముఖ్యమైన సహజవాయువు నిల్వలు మన దేశంలో తక్కువ. అందుకే మనం ఖరీదైన దిగుమతి చేసుకున్న ద్రవీకృత సహజవా యువుపై ఆధారపడుతున్నాం. ఫాస్ఫేట్, పొటాష్ ఎరువులకు అవసరమైన ముడిసరుకుల విషయంలోనూ ఇదే పరిస్థితి. ఇవి మన దేశంలో దాదాపు లభ్యం కావడం లేదు. కొత్త కర్మాగారాల ఏర్పాటుకు భారీగా పెట్టుబడులు పెట్టాలి. ప్రభుత్వ విధానాలు స్పష్టంగా లేకపోవడం, అనుమతులు ఆలస్యం కావడం వల్ల ప్రైవేట్ పెట్టుబడులు ముందుకు రావడం లేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిసరుకుల ధరల హెచ్చుతగ్గులు కూడా తయారీదారులను ఇబ్బంది పెడుతున్నాయి.

మరింత సమగ్రమైన పరిష్కారాలు:
ఎరువుల సమస్యకు కేవలం ఉత్పత్తి పెంచడం ఒక్కటే పరిష్కారం కాదు. దీనికి మరిన్ని సమగ్రమైన చర్యలు అవసరం.

సుస్థిర వ్యవసాయ విధానాలు:
రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ప్రభుత్వం సేంద్రియ ఎరువులు, జీవన ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి. దీని కోసం ప్రత్యేక పథకాలు, రాయితీలు కల్పించాలి. ఉదాహరణకు, వర్మీకంపోస్ట్ తయారీని గ్రామీణ స్థాయిలో ప్రోత్సహించడం ద్వారా వ్యర్థాల నిర్వహణతో పాటు సేంద్రియ ఎరువుల లభ్యత కూడా పెరుగుతుంది.

పోషకాల సమగ్ర నిర్వహణ:
భూసార పరీక్ష కార్డుల ఆధారంగా మాత్రమే కాకుండా, మట్టి స్వభావం, పంట రకాన్ని బట్టి పోషకాలను అందించే విధానాన్ని ప్రోత్సహించాలి. దీని ద్వారా అవసరానికి మించి ఎరువులు వాడటాన్ని నివారించవచ్చు.

నానో టెక్నాలజీ:
ప్రస్తుతం అందుబాటులో ఉన్న నానో యూరియా వంటి ఉత్పత్తులను విస్తృతంగా రైతులకు పరిచయం చేయాలి. ఇవి తక్కువ పరిమాణంలో ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి. ఫలితంగా దిగుమతుల భారం తగ్గుతుంది.

అంతర్జాతీయ సహకారం:
పొటాష్, ఫాస్ఫేట్ వంటి ముడిసరుకుల కోసం భారతదేశం విదేశాలతో దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకోవాలి. వనరులు పుష్కలంగా ఉన్న దేశాల్లో ఎరువుల కర్మాగారాల ఏర్పాటు కోసం పెట్టుబడులు పెట్టడం ద్వారా స్థిరమైన సరఫరాను నిర్ధారించుకోవచ్చు.

కొత్త పరిశోధనలు:
ఎరువుల ఉత్పత్తి కోసం దేశీయంగా అందుబాటులో ఉన్న వనరులను ఉదాహరణకు బొగ్గు, వ్యర్థ పదార్థాలు ఉపయోగించుకునే సాంకేతికతలపై పరిశోధనలు ముమ్మరం చేయాలి.సంక్షిప్తంగా చెప్పాలంటే, ఎరువుల రంగంలో స్వయం సమృద్ధి సాధించడం ఒక సుదీర్ఘ ప్రయాణం. దీనికి స్పష్టమైన విధానాలు, సాంకేతిక ఆవిష్కరణలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలు అవసరం. ప్రభుత్వం, పరిశ్రమలు, రైతులు కలిసికట్టుగా కృషి చేస్తేనే మన వ్యవసాయ భవిష్యత్తుకు భరోసా లభిస్తుంది.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**




# రొమ్ము క్యాన్సర్‌తో జాగ్రత్త..!

## ప్రధాన కారణాలు ఇవే...

**నేడు మహిళల ఆరోగ్యానికి రొమ్ము క్యాన్సర్ ఒక పెద్ద సవాలుగా మారింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది మహిళలు రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారు..భారతదేశంలో కూడా దీని కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. భయానకమైన విషయం ఏమిటంటే, చికిత్స సమయం గడిచిన తర్వాత కొన్నిసార్లు ఇది ఆలస్యంగా గుర్తించబడుతుంది. అప్పటికే చేయిదాటిపోవడం లాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి..** అయితే.. రొమ్ము క్యాన్సర్ వెనుక మన దైనందిన అలవాట్లకు సంబంధించిన కొన్ని కారణాలు ఉన్నాయని మీకు తెలుసా? అవును మన అలవాట్లు కూడా ఈ వ్యాధికి కారణమవుతాయి..రొమ్ము క్యాన్సర్ వ్యాధి ప్రారంభ లక్షణాలను సకాలంలో గుర్తించినట్లయితే, దాని నివారణ %-% చికిత్స రెండూ సులభం కావచ్చు. రొమ్ము క్యాన్సర్ అకస్మాత్తుగా సంభవించే వ్యాధి కాదు. దాని వెనుక దీర్ఘకాలిక కారణాలు, ప్రక్రియలు ఉన్నాయి. ఇవి క్రమంగా శరీరంలో మార్పులను తెస్తాయి. సాధారణంగా మహిళలు దాని గురించి నిర్లక్ష్యంగా ఉంటారు. శరీరంలో ఏదైనా మార్పు సాధారణమని భావిస్తారు. కానీ ఇక్కడే తప్పు జరుగుతుంది.

జన్యుపరమైన కారణాల వల్ల క్యాన్సర్..
రాజీవ్ గాంధీ క్యాన్సర్ హాస్పిటల్‌లోని మెడికల్ ఆంకాలజీ విభాగానికి చెందిన డాక్టర్ వినీత్ తల్వార్ వివరిస్తూ.. మీ కుటుంబంలో అమ్మమ్మ, తల్లి లేదా సోదరి వంటి ఏ స్త్రీకైనా రొమ్ము క్యాన్సర్ ఉంటే, మీకు కూడా రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. దీనికి ప్రత్యక్ష సంబంధం లేదు, కానీ ఈ వ్యాధి మీ శరీరంలో క్యాన్సర్ ఏర్పడే కారకాలను పెంచుతుంది.. దీని కారణంగా ప్రమాదం ఉండవచ్చు. ఇది వృద్ధాప్యంలో మాత్రమే కాకుండా 30 నుండి 35 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో కూడా కనిపిస్తుంది.

జీవనశైలి – ఆహారం
రొమ్ము క్యాన్సర్ రావడానికి అతి పెద్ద కారణం చెడు జీవనశైలి, ఆహారపు అలవాట్లు. జీవనశైలిలో జరుగుతున్న ప్రతికూల మార్పులు ఈ ప్రమాదాన్ని పెంచుతున్నాయి. నిరంతరం జంక్ ఫుడ్ తినడం, వ్యాయామం చేయకపోవడం, మద్యం సేవించడం, ధూమపానం, బరువు పెరగడం, ఒత్తిడి అన్నీ ప్రమాద కారకాలు. శారీరక శ్రమ లేకపోవడం, నిద్ర లేకపోవడం కూడా రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది.

రొమ్ము క్యాన్సర్ లక్షణాలు..
రొమ్ము దగ్గర ఒక ముద్దలాగా గడ్డ ఏర్పడటం
రొమ్ము లేదా చేతుల దగ్గర గడ్డ..
రొమ్ము నుండి అప్పుడప్పుడు రక్తస్రావం
రొమ్ము పరిమాణం ఒకదానికొకటి భిన్నంగా ఉండటం..
చనుమొనల సున్నితత్వం, నొప్పి లేదా ఉత్సర్గ
చనుమొనలు లేదా రొమ్ముల రంగులో మార్పు
పైన తెలిపినవన్నీ హెచ్చరిక లక్షణాలే.. కానీ దురదృష్టవశాత్తు మహిళలు వాటిని విస్మరిస్తారు.. లేదా సిగ్గు కారణంగా డాక్టర్‌తో మాట్లాడరు. మీరు ఈ లక్షణాలను గుర్తించి సకాలంలో వైద్యుడిని సంప్రదిస్తే, రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే నివారించవచ్చు లేదా నయం చేయవచ్చు. క్రమం తప్పకుండా స్వీయ పరీక్ష, ప్రతి సంవత్సరం (40 ఏళ్ల తర్వాత) మామోగ్రఫీ, ఆరోగ్యకరమైన జీవనశైలి ఈ వ్యాధితో పోరాడటానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలు.

# కీళ్ళ నొప్పితో ఇబ్బంది పడుతున్నారా



### ఏం తినాలి..? ఎలాంటివి తినకూడదో తెలుసుకోండి..

నేటి బిజీ జీవితంలో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. చాలా మంది తరచుగా కీళ్ల నొప్పులు, వాపులు లేదా దృఢత్వం వంటి సమస్యల గురించి ఫిర్యాదు చేస్తారు. ఈ సమస్యలు ఎక్కువ కాలం పాటు కొనసాగితే.. వాటిని విస్మరించడం సరైనది కాదు. ఈ సమస్యలు ఆర్థరైటిస్ కి సంకేతం కావచ్చు. ఇది సాధారణమైన..అయితే బాధాకమైన సమస్య. ఇది వయస్సుతో పాటు మనుషుల జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. వర్షాకాలంలో ఈ సమస్య మరింత పెరుగుతుంది. చాలా సార్లు మందులు తీసుకున్న తర్వాత కూడా కీళ్ళ నొప్పి నుంచి ఉపశమనం లభించదు. అటువంటి పరిస్థితిలో తినే ఆహారంపై శ్రద్ధ చూపడం చాలా ముఖ్యం. వాస్తవానికి తినే ఆహారంలో కొన్ని ఆహారా లను చేర్చుకోవడం ద్వారా కీళ్ళ నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. అదే సమయంలో.. కొన్ని ఆహారపదార్థాలకు దూరంగా ఉండడం కూడా తప్పనిసరి. ఎవరైనా ఆర్థరైటిస్‌తో బాధ పడుతుంటే ఆర్థరైటిస్ రోగులు ఏమి తినాలో.. ఏమి తినకూడదో ఈ రోజు తెలుసుకుందాం..

**ఆర్థరైటిస్ రోగులు వేటిని తినాలంటే**

ఆర్థరైటిస్ రోగులు ఖచ్చితంగా వారి ఆహారంలో బ్రోకలీని చేర్చుకోవాలి . ఇది వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఆర్థరైటిస్ విషయంలో శరీరంలో యూరిక్ యాసిడ్‌ను నిర్వహించడంలో అవిసె గింజలు ప్రయోజనకరంగా ఉంటాయి. రోజూ ఒక చెంచా అవిసె గింజలను తినాలి. ఆర్థరైటిస్ రోగులు ప్రతిరోజూ ఒక ఆపిల్ తినడం ద్వారా కీళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చు. అల్లంలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు సమృద్ధిగా ఉన్నాయి. కనుక అల్లం తినే ఆహారంలో భాగంగా కూడా చేసుకోవాలి. బ్లాక్ బెర్రీలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆర్థరైటిస్ లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. ఆర్థరైటిస్ రోగులకు విటమిన్ సి అధికంగా ఉండే పండ్లను తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. నారింజ, బత్తాయి, నిమ్మ, ఉసిరి వంటి వాటిని ఆహారంలో చేర్చుకో వాల్సి ఉంటుంది. ఆర్థరైటిస్ వాపును తగ్గించడంలో వాల్‌నట్స్ సహాయపడతాయి. ఆర్థరైటిస్ రోగులు ఏమి తినకూడదంటే ఎర్ర మాంసం, ప్రాసెస్ చేసిన మాంసాహారం సోడా, క్యాండీ, ఐస్ క్రీం, తెల్ల రొట్టె, శుద్ధి చేసిన పిండి(మైదా), పాల ఉత్పత్తులు, ఎక్కువ ఉప్పు , టమాటో వంటి ఆహారపదార్థాలకు ఆర్థరైటిస్ రోగులు వీలైనంత దూరంగా ఉండాలి.

# సమస్యల వలయంలో సాఫ్ట్‌వేర్స్..!



మీకేంటి సాఫ్ట్‌వేర్ జాబ్.. బిందాస్ లైఫ్ అని ఇంకెప్పుడు అనకండి. బయట నుంచి చూస్తే వారు ఎంతో హుందాగా, సుఖంగా కనిపించవచ్చు. వారానికి ఐదు రోజులే పని, మంచి ప్యాకేజ్, కూల్ లైఫ్ స్టైల్ ఇవన్నీ ఉంటాయి అనుకుంటాం. కానీ దీని వెనుక అసలు విషయం చాలామందికి తెలియదు. ఎక్కువ మంది ఐటీ ఉద్యోగులు తీవ్రమైన మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతున్నారు. డెడ్‌లైన్లు, ప్రాజెక్ట్ ఒత్తిడులు, పోష్ లైఫ్ స్టైల్ వంటి అంశాలు వారి ఆరోగ్యాన్ని తీవ్రమైన సమస్యలవైపు నెట్టేస్తున్నాయి. తాజా లెక్కల ప్రకారం, హైదరాబాద్‌లోని ఐటీ ఉద్యోగులలో అనారోగ్య సమస్యలు అధికంగా ఉన్నట్లు తేలింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డా ఇటీవల లోక్‌సభలో ఇచ్చిన సమాధానంలో%% హైదరాబాద్‌లో చేసిన పరిశోధనలో 84 శాతం మంది ఐటీ ఉద్యోగుల్లో ఫ్యాటీ లివర్ వ్యాధి ఉందని.. 71 శాతం ఒబెసిటీతో బాధపడుతున్నారని వెల్లడించారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అడిగిన ప్రశ్నకు కేంద్రం ఈ వివరాలు వెల్లడించింది. 2025లో 'నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్స్' జర్నల్‌లో ప్రచురితమైన రీసెర్చ్ లో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 345 మంది ఐటీ ఉద్యోగుల్లో 118 మందికి (34.2%) మెటబాలిక్ సిండ్రోమ్, 290 మందికి (84.06%) కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం వంటి సమస్యలు నిర్ధారణ అయ్యాయి.

# డయాబెటిస్ ఉన్నవారు తేనె తినొచ్చా?



తేనె సహజంగా లభించే తీపి పదార్థం. ఇది పోషకాలతో కూడిన ఆయుర్వేద ఔషధం కూడా. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు, ఇందులో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి. కానీ డయాబెటిస్ ఉన్న వారు తేనెను చక్కెరకు ప్రత్యామ్నాయంగా తీసుకోవచ్చా ? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. నిజానికి.. తేనెలో విటమిన్ సి, పొటాషియం, కాల్షియం, జింక్ వంటి విటమిన్లు, ఖనిజాలు దండిగా ఉంటాయి. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉన్నాయి. అయితే డయాబెటిక్ రోగులు అధిక పోష క విలువలు కలిగిన తేనెను తీసుకుంటే ఏమి జరుగు తుందో ఇక్కడ తెలుసుకుందాం..

**తేనెను చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చా?**

మధుమేహం ఉన్నవారు తేనెను చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని వైద్యులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది ఏ విధంగానూ ప్రయోజనకరం కాదు. తేనెలో చక్కెర కంటే ఎక్కువ కార్బోహైడ్రేట్లు, కేలరీలు, తీపి ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది. కాబట్టి దీనిని చక్కెర ప్రత్యామ్నాయంగా ఉపయోగించడం మంచిది కాదు. కానీ తేనె తినాలనుకుంటే, చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవచ్చు. తేనెలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇది బరువు పెరగడానికి కారణమవుతుంది. అందువల్ల నిపుణులు డయాబె టిస్ ఉన్నవారు తమ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి తేనెను తక్కువ పరిమా ణంలో తీసుకోవాలని చెబుతున్నారు.

**మధుమేహ వ్యాధిగ్రస్తులకు తేనె ఎందుకు మంచిది కాదంటే..**

తేనెలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్నప్పటికీ, అది రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతుంది. ఒక టేబుల్ స్పూన్ తేనెలో 17 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. తేనెను ఇతర కార్బోహైడ్రేట్లతో కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. ప్రకారం.. ఒక టీస్పూన్ తేనెలో దాదాపు 64 కేలరీలు, 17 గ్రాముల చక్కెర, 17 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 0.06 గ్రాముల ప్రోటీన్, 0.04 గ్రాముల ఫైబర్ ఉంటాయి. తేనెలో పొటాషియం, కాల్షియం, జింక్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు ఉంటాయి. ఆరోగ్యకరమైన వ్యక్తులకు, తేనె తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే డయాబెటిక్ రోగులు తేనెకు దూరంగా ఉండాలి. ఇది చక్కెర మాదిరిగానే రక్తంలో షుగర్ లెవెల్స్‌ను వేగంగా ప్రభావితం చేస్తుంది. డయాబెటిస్ ఉన్న రోగులు తమ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలి. రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచే ఆహారాలు, చక్కెర పానీయాలకు వీలైనంత దూరంగా ఉండాలి. రోజూ వ్యాయామం కూడా చేయాలి. సమయానికి నిద్రపోవాలి. వైద్యులు సూచించిన మందులను సమయానికి తీసుకోవాలి. వీటన్నిటితో పాటు ప్రతిరోజూ రక్తంలో చక్కెర స్థాయిలను చెక్ చేసుకుంటూ ఉండాలి.




# భారత్‌ది డెడ్ ఎకానమీనా?



### -చెప్పింది వింటే.. ట్రంప్ తలకాయ ఎక్కడ పెట్టుకుంటాడో?

భారత ఆర్థిక వ్యవస్థ "చనిపోయింది" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన, భారత దిగుమతులపై 25 శాతం సుంకం విధించడం తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే ట్రంప్ చెప్పినట్లు నిజంగానే భారత్‌ది డెడ్ ఎకానమీనా అని అమెరికా సృష్టించిన ఏఐ చాట్‌బాట్లను అడిగితే.. ట్రంప్‌కు దిమ్మతిరిగిపోయే సమాధానాలు వచ్చాయి. "భారత ఆర్థిక వ్యవస్థ చనిపోయిందా?" అనే ప్రశ్నకు ఐదు ప్రధాన అమెరికన్ ప్లాట్‌ఫామ్‌లు సమాధానం ఇచ్చాయి. "భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఇంకా చనిపోలేదు. ఇది డైనమిక్. ఇది ప్రతిష్టాత్మకమైనది" అని బదులిచ్చింది. "లేదు, భారత ఆర్థిక వ్యవస్థ చనిపోలేదు. ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటి" అని గ్రోక్ చెప్పింది. "భారత ఆర్థిక వ్యవస్థ బలమైన వృద్ధి ద్వారా వర్గీకరించబడింది." అని గూగుల్ జెమినీ బదులిచ్చింది. "భారత ఆర్థిక వ్యవస్థ చనిపోలేదు. ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటి." అని ఫేస్‌బుక్ మెటా ఏఐ వెల్లడించింది. కోపైలట్ మరింత నిర్మొహమాటంగా బదులిస్తూ.."దగ్గరగా కూడా కాదు. నిజానికి, ఇది చాలా వ్యతిరేకం." అని పేర్కొంది. ట్రంప్ భారతదేశంపై తన విమర్శలను తీవ్రతరం చేస్తూ.. భారత్, రష్యా వాణిజ్య సంబంధాన్ని లక్ష్యంగా చేసుకుని ఆ రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలు చనిపోయాయి అని విమర్శించారు. భారత వస్తువులపై సుంకాల పెంపు, భారతదేశం రష్యా ముడి చమురు, రక్షణ పరికరాల కొనుగోలుకు సంబంధించి పేర్కొనబడని జరిమానాను ప్రకటిస్తూ, ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఇలా పోస్ట్ చేశారు. "భారతదేశం రష్యాతో ఏమి చేస్తుందో నాకు పట్టింపు లేదు. వారివి డెడ్ ఎకానమీలు. మేం భారతదేశంతో చాలా తక్కువ వ్యాపారం చేసాం, వారి సుంకాలు చాలా ఎక్కువగా ఉన్నాయి, ప్రపంచంలోనే అత్యధికం." అని పేర్కొన్నారు. అయితే ట్రంప్ వాదనను కేంద్ర మంత్రి పియూష్ గోయల్ తోసిపుచ్చారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని, కొన్ని సంవత్సరాలలో "మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ"గా అవతరిస్తుందని అని అన్నారు.

# రోజుకు రూ.411 కడితే.. చేతికి రూ.43 లక్షలు




పోస్ట్ ఆఫీస్‌లో ఎన్నో బెస్ట్ స్కీమ్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మధ్య కాలంలో ప్రజలు ఎక్కువగా పోస్ట్ ఆఫీస్ పథకాల వైపు మళ్లుతున్నారు. పోస్టాఫీస్ స్కీమ్స్ రిస్క్ లేకుండా ఉండడమే దీనికి కారణం. దీంతో దేశవ్యాప్తంగా పోస్టాఫీస్ పథకాల్లో చాలా మంది పెట్టుబడులు పెడుతున్నారు. మీరు పోస్టాఫీ సులో పెట్టుబడి పెట్టడం ద్వారా తక్కువ సమయంలో మంచి ఇన్‌కమ్ పొందాలనుకుంటే.. పోస్టాఫీస్ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకం బెస్ట్ చాయిస్. కేవలం రూ.411 పెట్టుబడితో 43లక్షలు పొందవచ్చు. పన్ను ఆదా చేయాలనుకునే వారికి ఈ పథకం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పథకం గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం..

**రూ. 411 డిపాజిట్‌తో రూ. 43 లక్షలు**

పీపీఎఫ్ అకౌంట్ 15 ఏళ్ల కాల వ్యవధితో ఉంటుంది. దీంట్లో పెట్టుబడి పెడితో ప్రస్తుతం 7.9 వార్షిక వడ్డీ లభిస్తోంది. ఈ పథకంలో.. ఏడాదికి కనీసం రూ. 500 నుండి గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ప్రతి నెలా రూ. 12,500 అంటే రోజుకు దాదాపు రూ. 411 కడితే.. ఒక ఏడాదిలో మొత్తం రూ. 1.5 లక్షలు జమ అవుతాయి. 15 ఏళ్ల తర్వాత దాదాపు రూ. 43.60 లక్షలు పొందవచ్చు. దీంట్లో దాదాపు రూ. 21 లక్షలు వడ్డీ రూపంలో అందుతాయి. ప్రత్యేక విషయం ఏమిటంటే.. వీటికి పన్ను ఉండదు. ఆదాయపు పన్ను సెక్షన్ 80% కింద ఈ పన్ను మినహాయింపు ఉంటుంది.

**100శాతం డబ్బు సురక్షితం**

ఈ పథకానికి ప్రభుత్వ సపోర్ట్ ఉంటుంది. కాబట్టి మీ డబ్బు పూర్తిగా సురక్షితం. పీపీఎఫ్‌పై వడ్డీ రేటు కూడా బ్యాంక్ ఎఫ్‌డీ కంటే ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ కాలం పెట్టుబడి పెట్టే వారికి ఇది బెస్ట్ ఛాయిస్‌గా చెప్పొచ్చు. దీనిలో డబ్బు డిపాజిట్ చేయడం కూడా చాలా ఈజీ. మీరు కోరుకుంటే మొత్తం డబ్బును ఒకేసారి డిపాజిట్ చేయవచ్చు. లేదా నెలవారీగా కట్టొచ్చు.

**పీపీఎఫ్ ఖాతాలో రుణం**

మీరు అకౌంట్ ఓపెన్ చేసిన మొదటి ఐదేళ్లలో రుణం తీసుకోవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో ఇది చా లా ఉపయోగకరంగా ఉంటుంది. పీపీఎఫ్‌లో ఆన్‌లై న్‌లో డబ్బు జమ చేసే సౌకర్యాన్ని కూడా పోస్టాఫీసు అందుబాటులోకి తెచ్చింది. ఇండియా పోస్ట్ పేమెం ట్స్ బ్యాంక్ లేదా యాప్ సహాయంతో మీరు మీ బ్యాంక్ అకౌంట్ నుంచి పీపీఎఫ్ ఖాతాకు ఈజీగా డబ్బును బదిలీ చేయవచ్చు. దీని కోసం.. అకౌంట్‌ను మీ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయాలి. తర్వాత యాప్‌లో పీపీఎఫ్ ఆప్షన్‌ను ఎంచుకుని.. అకౌంట్ నంబర్, కస్టమర్ ఐడీని నమోదు చేసి పేమెంట్ చేస్తే సరిపోతుంది. మీ డబ్బు సేఫ్‌గా ఉండాలి.. భవిష్యత్తులో అధిక మొత్తంలో రావాలని అనుకునేవాళ్లకు ఇది గొప్ప పథకంగా చెప్పొచ్చు.

### మరో రెండు బ్యాంకులు విలీనం..

# రిజర్వ్ బ్యాంక్ ఆమోదం!

దేశంలోనే అతిపెద్ద సహకార బ్యాంకు సరస్వత్ కో-ఆపరేటివ్ బ్యాంక్. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్‌ను విలీనం చేసుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆమోదం పొందిందని కేంద్ర బ్యాంకు శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. ఈ విలీనం ఆగస్టు 4, 2025 నుండి అమలులోకి వస్తుంది. సరస్వత్ బ్యాంక్ న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ అన్ని ఆస్తులు, బాధ్యతలను స్వీకరిస్తుంది. అలాగే దాని అన్ని శాఖలు సరస్వత్ బ్యాంక్ శాఖలుగా పనిచేస్తాయి. విలీన తేదీ తర్వాత అన్ని ఆస్తులు, బాధ్యతలను అలాగే దాని కస్టమర్లను బ్యాంక్ స్వాధీనం చేసుకుంటుంది. ఈ విలీనం ప్రక్రియం పూర్తి చేయడానికి కేంద్ర బ్యాంకు, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949లోని సెక్షన్ 56తో కలిపి, సెక్షన్ 44లోని సబ్-సెక్షన్ (4) కింద తన అధికారాలను వినియోగించింది. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ డిపాజిటర్లతో సహా కస్టమర్లను ఆగస్టు 4, 2025 నుండి సరస్వత్ బ్యాంక్ కస్టమర్లుగా పరిగణిస్తారు. వారి ప్రయోజనాలకు పూర్తి రక్షణ ఉంటుంది. జూలై 22, 2025న జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో సారస్వత్ బ్యాంక్ వాటాదారులచే విలీన ప్రక్రియ ఆమోదించింది.

### అత్యధిక పన్ను వసూలు చేసే

# దేశాలు ఏంటో తెలుసా? భారత్‌లో ఎంత?




2024-25 ఆర్థిక సంవత్సరా నికి ఆదాయపు పన్ను రిటర్న్‌ల ను దాఖలు చేసే ప్రక్రియ భారతదేశంలో ప్రారంభమైంది. ఈసారి చివరి గడువు తేదీ 15 సెప్టెంబర్ 2025. అదే సమయంలో ఆదాయపు పన్ను వెబ్‌సైట్‌లో 3 ఫారమ్‌లు కూడా యాక్టివేట్ చేశారు. దీని కార ణంగా దాఖలు చేసే వారి సం ఖ్య వేగంగా పెరుగుతోంది. ప్రపంచంలో అత్యధిక పన్ను వసూలు చేసే దేశాలు చాలా ఉన్నాయి. అక్కడ ప్రజలు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని ప్రభుత్వా నికి పన్నుగా ఇవ్వాలి. ప్రపంచంలో అత్యధిక పన్ను వసూలు చేసే దేశాలు ఏంటో తెలుసు కుందాం. భారతదేశంలో మీరు 39% పన్ను చెల్లించాలి. ప్రపంచంలోనే అత్యధిక ఆదాయపు పన్ను ఐవరీ కోస్ట్‌లో విధిస్తారు. ఇక్కడ, అధిక ఆదాయ సమూహంలోని వ్యక్తులు తమ ఆదాయంలో 60 శాతం వరకు పన్నుగా చెల్లించాలి.

**ఫిన్లాండ్ 56.95% :** నార్డిక్ దేశాలు అద్భుతమైన సంక్షేమ వ్యవస్థకు ప్రసిద్ధి చెందాయి. ఫిన్లాండ్‌లో దాదాపు 57 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కానీ ప్రతిగా ఉచిత విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక భద్రత కూడా అందుబా టులో ఉన్నాయి.

**జపాన్ 55.97%:** జపాన్‌లో ఆదాయపు పన్ను రేటు దాదాపు 56 శాతం. కానీ ఇక్కడి వ్యవస్థ అద్భుతంగా ఉంది. అది ఆరోగ్య సేవలు అయినా, ప్రజా రవాణా అయినా. అధిక పన్ను చెల్లించాల్సిందే.

**డెన్మార్క్ 55.9%:** డెన్మార్క్‌ను తరచుగా ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన దేశం అని పిలుస్తారు. దీనికి అతిపెద్ద కారణం దాని బలమైన సంక్షేమ వ్యవస్థ. 55.9% పన్ను ఉన్నప్పటికీ, ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఎందుకంటే వారికి అధిక నాణ్యత గల సేవలు లభిస్తాయి.

**ఆస్ట్రియా 55%:** ఆస్ట్రియాలో 55% వరకు పన్ను చెల్లించాలి. ఇక్కడి సంస్కృతి, పరిశుభ్రత, సామాజిక నిర్మాణం చాలా బలంగా ఉన్నాయి.

బెల్జియం 53.7%: బెల్జియంలో పన్ను రేటు 53.7%. కానీ ఇక్కడ ఆరోగ్య సంరక్షణ, రవాణా, సంక్షేమ పథకాలు అద్భుతంగా ఉండటం ఒక ప్రయోజనం.

**స్వీడన్, ఫ్రాన్స్, జర్మనీ:** స్వీడన్‌లో ప్రజలు ఉచిత విద్య, ఆరోగ్య సంరక్షణను కూడా పొందుతారు. అందుకే ప్రభుత్వానికి 50% పన్ను చెల్లించాలి. అయితే నెదర్లాండ్స్‌లో పన్ను 49%. ఫ్రాన్స్, జర్మనీలలో పన్ను 45%.

# శాస్త్రవేత్తల అపూరూప సృష్టి



ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీ గ్రాస్‌ల్యాండ్, ఫాడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు పశువులను ఆరోగ్యంగా ఉంచి.. పాల ఉత్పత్తిని అద్భుతంగా పెంచే దేశీ ఫార్ములాను అభివృద్ధి చేశారు. ఈ ఫార్ములా ప్రత్యేకత ఏమిటంటే ఖరీదైన సప్లిమెంట్ ఆధారంగా తయారు చేసింది కాదు. భారతీయులు అద్భుతమైన ఔషధగుణాలు ఉన్న మొక్క మునగ అని భావిస్తారో దానిని నుంచి తయారు చేశారు. మునగాకు ఆకులను, కాండాలను కత్తిరించి ఎండబెట్టి.. ఆ పొడి నుంచి ఆవులకు ఆహారాన్ని తయారు చేసినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. మునగాకుతో చేసిన పొడిని పశువులు తినే ఆహారంలో చేర్చినప్పుడు ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. పాల ఉత్పత్తి 20 నుంచి 25 శాతం పెరిగింది. అలాగే ఆవుల శరీరంలో ప్రోటీన్, జింక్, ఫైబర్ పరిమాణంలో గణనీయమైన పెరుగుదల కనిపించిందని చెప్పారు. ఈ స్వదేశీ ఫార్ముల అతిపెద్ద లక్షణం దీని ధర. మన దేశంలో సాధారణంగా పశువుల దాణా కిలోకు 10 నుంచి 15 రూపాయలు ఖర్చవుతుంది. అయితే ఇప్పుడు ఈ మునగ ఆకుతో పశువులకు దాణా కిలోకు కేవలం 2 రూపాయల ఖర్చుతోనే తయారు చేయవచ్చు. ఇలా ఖర్చు తక్కువ కావడం వలన పాల ఉత్పత్తిదారులకు లాభదాయకంగా ఉండటమే కాదు..ఆర్థికంగా కూడా చాలా ప్రయోజనకంరంగా ఉంటుంది.

**అన్ని సీజన్లకు అనువైన రెడీమేడ్ ఫీడ్**

మునగాకుని ఇప్పటివరకు ఆకు కూరలు లేదా ఔషధంగా మాత్రమే భావించేవారు. అయితే ఇక నుంచి ఇది పశుగ్రాసానికి సూపర్‌ఫుడ్‌గా మారింది. శాస్త్రవేత్తల ప్రకారం దీని ఆకులలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి, అరటిపండ్ల కంటే ఎక్కువ పొటాషియం, పాలు, గుడ్ల కంటే ఎక్కువ మొత్తంలో ప్రోటీన్ ఉన్నాయి. ఈ మునగాకులో దాదాపు 21.53 శాతం ముడి ప్రోటీన్, 24.07 శాతం యాసిడ్ డిటర్జెంట్ ఫైబర్ మరియు 17.55 శాతం న్యూట్రల్ డిటర్జెంట్ ఫైబర్ ఉన్నాయి. దీనికి ఉన్న మరొక గొప్ప గుణం ఏమిటంటే.. ఈ మునగ చెట్టు కరువు పరిస్థితులలో కూడా సులభంగా పెరుగుతుంది. తక్కువ నీరు ఉన్న భూమిలో కూడా ఈ మొక్కను పెంచవచ్చు.
కోసిన వెంటనే ఆకులు పెరగడం మొదలు
మునగ చెట్లను 50-50 లేదా 30-30 సెం.మీ దూరంలో నాటితే.. తక్కువ సమయంలోనే సమృద్ధిగా ఆకులు దిగుబడి వస్తుందని, ఎండిన తర్వాత ఆ ఆకులను ఆహారంగా మార్చవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. బుందేల్‌ఖండ్ ఆర్థిక వ్యవస్థలో పాల ఆధారిత మార్పు తీసుకురావడానికి ఈ ఆవిష్కరణను ఆచరణలో పెట్టమని ఇప్పుడు శాస్త్రవేత్తలు పశువుల పెంపకందారులను ప్రోత్సహిస్తున్నారు. ఝాన్సీ నుంచి ప్రారంభమైన ఈ ప్రయోగం ఇప్పుడు మొత్తం దేశానికి కొత్త ఆశాకిరణంగా ఉద్భవిస్తోంది.

### ప్రజల సమస్యలు పరిష్కరించడంలో
# శక్తివంచన లేకుండా కృషి



నాచారం, ఆగస్టు 2 ( నినాదం న్యూస్ ) :మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో తాగునీరు, డ్రైనేజీ ఇతర సమస్యల నిమిత్తం శాంతినగర్, అన్నపూర్ణ కాలనీ, ఓల్డ్ మీర్పేట్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. కాలనీ వాసులు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్. మున్సిపల్, జలమండలి అధికారులు సమన్వయంతో ప్రజల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరసింహ గౌడ్, నరసింహ, సంజయ్, రాకేష్, మధు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ బీసీలపై కపట
# నాటక వైఖరికి బీజేపీ పార్టీ నిరసన



శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం న్యూస్) : కామారెడ్డి డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ బీసీలపై కపట నాటక వైఖరికి నిరసనగా శనివారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద బీజేపీ తెలంగాణ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ నిరసన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ అధికారం కోసం కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక బీసీ సంక్షేమానికి ఇస్తానన్న 20000 వేల కోట్ల నిధులు , బీసీ యువత ఇప్పిస్తామన్న రుణాలు మాట ఎత్తడం లేదన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పి అందులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 32 శాతం మాత్రమే అని చెప్పకనే చెబుతున్నారని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు ఇప్పించే వరకు పోరాడుతామని, మాయమాటలతో మభ్యపెడుతూ బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి ఈ నిరసన కార్యక్రమం చెప్పడం జరిగిందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు రాధాకృష్ణ యాదవ్, రమణయ్య, అశోక్ యాదవ్, సత్యనారాయణ రాజు, ఆంజనేయులు సాగర్, నరసింహ చారి, గణేష్, జితేందర్, లక్ష్మణ్, పద్మ, వరలక్ష్మి, శివ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్ర పార్క్లో ధర్నాకు తరలిన బీజేపీ శ్రేణులు



అల్వాల్, ఆగస్టు 2( నినాదం న్యూస్):ఇంద్ర పార్క్ లో ధర్నాకు బయలుదేరిన ఓబీసీ బిజెపి శ్రేణులు స్టేట్ బిజెపి పబ్లిసిటీ సెక్రటరీ మోయి సుజాత ఆధ్వర్యంలో భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున గౌడ్, మల్లికార్జున యాదవ్, పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు**




కీసర, ఆగస్టు 02, (నినాదం):కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య లోపానికి కారణమయ్యే డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల కోసం కృషి చేస్తున్నామని దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు తెలిపారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ నాలుగో వార్డు ఇందిరమ్మ కాలనీలో మార్కెట్ యార్డ్ దగ్గర కేవీఆర్ వాటర్ ఫిల్టర్ నుంచి సైదులు ఇల్లు వరకు 5లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు బండ్లగూడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండి యాదగిరి గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముప్ప రామారావు మాట్లాడుతూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. మరిన్ని నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి, కాం గ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మాజీ ఉపాధ్య క్షులు గోవింద్ సింగ్, 4వ వార్డ్ కాంటెస్ట్ కౌన్సిలర్ దిలీప్ కుమార్, బి బ్లాక్ ప్రెసిడెంట్ ఈగశ్వేత, మాజీ వార్డ్ మెంబర్ బత్తుల సునీత సైదులు, మాజీ వార్డ్ మెంబర్ మణిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బజరంగ్ లాల్, కిషన్ సింగ్,1వ వార్డ్ కాంటెస్ట్ కౌన్సి లర్ శ్రీను, కొత్త రాజేశ్ గౌడ్, పోలు సాయి గౌడ్, వేణు గోపాల్ రెడ్డి, 4వ వార్డ్ మహిళా ప్రెసిడెంట్ బాలమణి, మహిళా నాయకు రాలు, కాంగ్రెస్ నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాల
# సమస్యలు పరిష్కరించాలి

**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్**

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు**



చేవెళ్ల ఆగస్టు 02(నినాదం): ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను, వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. శనివారంచేవెళ్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ లో విద్యార్థుల తో మాట్లాడి వారి సమస్యలను ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ తెలుసు కున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించాలన్నారు. చేవెళ్ల డివిజన్ ఉన్న ప్రభుత్వ వసతి గృహాలు శిథిలా వస్థలో ఉన్నాయి వాటిని వెంటనే కూల్చివేసి నూతన బిల్డింగ్లో నిర్మించాలన్నారు. ప్రభుత్వ పాం శాల విద్యార్థులను పెంచాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఎక్కడి,సమస్యలు అక్కడే ఉన్నాయి. వెంటనే తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహా కార్యదర్శి చరణ్ గౌడ్, మణి గౌడ్, ఎండి.అలీ, బంటి, తరుణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### దశలవారీగా ప్రతి సమస్యకు
# శాశ్వత పరిష్కారం

**పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం న్యూస్) : స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యకు దశలవారీగా శాశ్వత పరిష్కారం చూపుతామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్, శాంతి నగర్ కాలనీల మధ్య గల ఎస్టిపి లైన్ లో తలెత్తిన సమస్య పరిష్కారానికి చేపడుతున్న మరమ్మత్తు పునరుద్ధరణ పనులను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీప్తి శ్రీ నగర్, శాంతి నగర్ కాలనీల మధ్య గల ఎస్టిపి లైన్ లో తలెత్తిన సమస్యను సూపర్ సక్కర్ యంత్రం ద్వారా పనులు చేపడుతున్నామని అన్నారు. ఎస్టిపి లైన్ లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని, అధికారులకు తెలియచేసారు. ఔట్ లెట్ సరిగ్గా లేక, కుంచించుకుపోవడం వలన కాలనీలో మురుగు సమస్య తీవ్రమైనదన్నారు. ఎస్టిపి ఔట్ లెట్ ను సరి చేసి డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని, కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేసారు. కాలనీ వాసులకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మేనేజర్ శిరీష, వర్క్ ఇన్స్పెక్టర్ కిష్టప్ప, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### అన్నదాన కార్యక్రమంలో
# పాల్గొన్న కార్పొరేటర్



నాచారం, ఆగస్టు2(నినాదం న్యూస్): మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్ లో నిర్వహిస్తున్న ఈదమ్మ దేవాలయం, ఉప్పలమ్మ, పోతరాజు శిఖర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆలయ పునః నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన దాతలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, అలాగే ఉత్సవాలను నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణశాస్త్రంలో డాక్టర్ అర్షిద్ హుస్సేన్ మాలిక్‌కు పీహెచ్‌డీ



జిన్నారం ఆగస్టు 2 (నినాదం) : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, లైఫ్ సైన్సెస్ విభాగం పరిశోధక విద్యార్థి అర్షిద్ హుస్సేన్ మాలిక్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తీవ్రమైన తుఫాను ఉప్పెన ప్రాంతంలో సహజ ప్రమాదాలకు తీరప్రాంత దుర్బలత్వాన్ని అంచనా వేయడం: రిమోట్ సెన్సింగ్, భౌగోళిక సమాచార వ్యవస్థ (జీఐఎస్) అనువర్తనాలను ఉపయోగించడం'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లైఫ్ సైన్సెస్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రంధి ఉమాదేవి శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్ లోని అనంత్ నాగ్ కు చెందిన డాక్టర్ అర్షిద్ తన పరిశోధన ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని పర్యావరణ ప్రమాద నిర్వహణ, స్థిరత్వానికి గణనీయమైన కృషి చేశారన్నారు. తీర ప్రాంత ప్రమాద తగ్గింపు, నిర్వహణ కోసం విలువైన నిర్ణయ-మద్దతు సాధనాన్ని అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఈ అధ్యయనం దుర్బల తీర ప్రాంత నివాసాలను గుర్తించి భూ వినియోగ ప్రణాళిక, విపత్తు సంసిద్ధత, కమ్యూనిటీ స్థితిస్థాపక వ్యూహాలకు అంతర్దృష్టులను అందించిందన్నారు. ఈ పరిశోధన కృష్ణా నది వెంబడి నదీ కోత, వృద్ధిని అధ్యయనం చేయడానికి అధునాతన జియోఇన్ఫర్మేటిక్స్ పద్ధతులను కూడా ఉపయోగించి, బాపట్ల, ఉమ్మడి కృష్ణా జిల్లాలో వరదలు, సారవంతమైన భూమిని కోల్పోయే ప్రమాదాలను కలిగించే జల మార్గ నమూనాలలో గణనీయమైన మార్పులను సూచించినట్టు తెలిపారు. అదనంగా, భూగర్భ జలం లభించే మండలాలను మ్యాప్ చేశారని, స్థిరమైన నీటి వనరుల నిర్వహణ కోసం కార్యాచరణ డేటాను అందించినట్టు వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### కీసర సీఐని మర్యాదపూర్వకంగా
# కలిసిన నాగారం మాజీ చైర్మన్



కీసర, ఆగస్టు02, (నినాదం):మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులుని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియ చేసిన నాగారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సుమిత్రా సురేష్, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు చిన్నంరాజు, సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

# జనహిత పాదయాత్ర కాదు జనహత పాదయాత్ర : మెతుకు ఆనంద్



వికారాబాద్, ఆగస్టు 2 (నినాదం ): కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న పాదయాత్ర జానహిత కాదని జానహత అంటూ బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ యెద్దేవా చేశారు. పాదయాత్ర పై శనివారం జిల్లా పరిధిలోని పరిగిలో స్థానిక మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తదితర నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన అనంతరం గడిచిన 10 సంవత్సరాలలో పాలనలో ప్రగతి పథంలో నడిచిన తెలంగాణ రాష్ట్రం అన్ని వర్గాలకు సంక్షేమం అందిస్తూ ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో 6 గ్యారెంటీల పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయడంలో విఫలమైయిందని అన్నారు. పాదయాత్ర చేయడం లో అర్థం లేదని ఆయన అన్నారు. ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ముందుగా హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ నిరాడంబరమైన వ్యక్తని తన కోసం రైల్వే స్టేషన్‌కు ఎవరూ రావొద్దని, తన బ్యాగ్‌లు ఎవరూ మోయాల్సిన అవసరం లేదని, తన దృష్టిలో పడేందుకు నేతలెవ్వరూ ప్రయత్నాలు చేయొద్దని చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీనాక్షి నటరాజన్‌ల మధ్య విభేదాలకు ఈ పాదయాత్ర మరింత ఆజ్యం పోసిందని చెప్పారు. అధినేత రాహుల్‌గాంధీ తెలంగాణలో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్నారని ప్రభుత్వం వాటిని పరిష్కరించాలాన్నారు. చేతనైతే గ్రామాల్లోకి వెళ్లి పాదయాత్ర నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ఎన్‌జీ సుప్ర అవెన్యూలో మౌలిక సదుపాయాలకు కృషి చేస్తా

**కొలను హనుమంత రెడ్డి భరోసా**



కుత్బుల్లాపూర్, ఆగస్టు 2 (నినాదం):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని ఆర్ ఎన్ జి సుప్ర అవెన్యూ వాసులు మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని కాలనీ వాసులు శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. కొలను హనుమంత రెడ్డి సనుకూలంగా స్పందించి దుండిగల్ మున్సిపల్ కమీషనర్, ఇతర అధికారులతో మాట్లాడి ఆర్ ఎన్ జి సుప్ర అవెన్యూలో మౌలిక సదుపాయాలు త్వరలో పూర్తి చేయిస్తానని భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రోటరీ క్లబ్ 17వ వార్షికోత్సవం

**మధు ప్రవీణ్ కుమార్ అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ**

**సేవా కార్యక్రమాలతో ఆకట్టుకున్న రోటరీ క్లబ్**




రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 2 (నినాదం) :రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ శాఖ 17వ వార్షికోత్సవ వేడుకలు సికింద్రాబాద్‌లోని హోటల్ అమృత క్యాసెల్‌లో గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రోటరీ గవర్నర్ డా. రాంప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ విశ్వనాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ కమిటీ బాధ్యతలు చేపట్టింది. మధు ప్రవీణ్ కుమార్ క్లబ్ అధ్యక్షుడిగా, రాహుల్ చౌహాన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీతో పాటు ఏడుగురు కొత్త సభ్యులు క్లబ్‌లో చేరారు. సేవా కార్యక్రమాలతో ఆకట్టుకున్న రోటరీ క్లబ్ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా, క్లబ్ నూతన అధ్యక్షుడు మధు ప్రవీణ్ కుమార్, ఆయన బృందం ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రోటరీ గవర్నర్ డా. రాంప్రసాద్ మాట్లాడుతూ, రోటరీ క్లబ్ అనేది కేవలం ఒక సంఘం మాత్రమే కాదు, అది సేవా మూర్తుల సమాహారం అన్నారు. కొత్త కమిటీ మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని నమ్మకం ఉందని అన్నారు. అసిస్టెంట్ గవర్నర్ విశ్వనాథ్ మాట్లాడుతూ...సమాజ మార్పులో ప్రతి సభ్యుడి పాత్ర కీలకం అన్నారు. యువ సభ్యుల ద్వారా మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపట్టాలి అని పిలుపునిచ్చారు. క్లబ్ డైరెక్టర్ శ్యామ్ గత 17 సంవత్సరాలుగా సంఘానికి అందిస్తున్న అంకితభావ సేవలను సభ సభ్యులు ఈ సందర్భంగా ప్రశంసించారు. భవిష్యత్తులో విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి విభాగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని డైరెక్టర్లు స్పష్టం చేశారు. హిమాయత్ నగర్ శాఖ సేవా మార్గంలో దృఢంగా ముందుకు సాగుతూ, భవిష్యత్‌లో మరిన్ని మానవతా కార్యక్రమాల ద్వారా సమాజసేవలో ఆదర్శంగా నిలవనుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో క్లబ్ గౌరవ సభ్యులు టి. ఆనంద్, రాకేష్ అల్జాపూర్, మెహర్, మనీష్, డా. స్రవంతి, విక్రమ్, సుధ, సుభశ్రీ, అనిల్ మాలో, మూర్తి తదితరులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్ నగర్ శాఖ సేవా మార్గంలో దృఢంగా ముందుకు సాగుతూ, భవిష్యత్‌లో మరిన్ని మానవతా కార్యక్రమాల ద్వారా సమాజసేవలో ఆదర్శంగా నిలవనుంది.

### ప్రతి ఒక్కరూ
# బాధ్యతగా మొక్కలు నాటాలి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



అల్వాల్, ఆగస్టు 2 (నినాదం న్యూస్) :పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి తెలిపారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం లో భాగంగా అల్వాల్ లోని చిన్న రాయుని చెరువు కట్ట మీద మొక్కలు నాటే కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని తెలంగాణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాదు వాటిని పరిరక్షించుకునే బాధ్యత మన అందరి మీద ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టికల్చర్ అధికారిణి ప్రవీణ , బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, యాదగిరి గౌడ్, సతీష్, శోభన్ బాబు, శరణ్ గిరి, డిల్లీ పరమేశ్ ,లడ్డు, రెహ్మాత్ ఖాన్, ఆరిఫ్, నర్ల సురేష్ , మధు సుధన్ రెడ్డి, లక్ష్మణ్ రావ్ , అరుణ్, వీణ, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# పింఛన్లు పెంచేవరకు పోరాటం ఆగదు

**మందకృష్ణ మాదిగ**




వికారాబాద్, ఆగస్టు 2(నినాదం): వృద్ధులకు, దివ్యాంగులకు, తదితరులకు అందిస్తున్న చేయూత పింఛన్లను పెంచే వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శనివారం జిల్లా పరిధిలోని కొడంగల్లో చేయూత పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ దివ్యాంగుల మహాగర్జన సన్నాహక సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభు త్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ల ను పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం బడ్జెట్ పెరిగింది తప్ప పింఛన్లను పెంచిన దాఖలాలు లేవని అన్నారు. 2004 లో కేవలం రెండు వందల పింఛన్లు అందిం చారని దీంతో అవి సరిపోక ఇబ్బందులు పడిన నేపథ్యంలో మరోసారి పోరాటం చేసి 1000 రూపాయల వరకు సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ కు దక్కిందని అన్నారు. ఈనెల 20 న హైద్రాబాద్ లో నిర్వహించే దివ్యాం గుల మహాగర్జనకు అధిక సంఖ్యలో పింఛన్ దారులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జాతీయ అధ్యక్షుడు ము న్నంగి రాజు, ఎం ఎస్ వి అధ్యక్షుడు సోమ నాథ్, ఉపాధ్యక్షుడు కోళ్ల శివ, రాష్ట్ర నాయ కుడు రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షు డు మల్లికార్జున్, ఎం ఎస్ పీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్, ఎంఎస్‌వి జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, సీనియర్ నాయకులు గుట్టకింది రవికుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను
# ప్రారంభించిన కార్పొరేటర్ పూజిత గౌడ్



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : గ్రేటర్ హైదరాబాద్ ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ప్రత్యేక డ్రైవ్‌కు శ్రీకారం చుట్టామని హఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్ తెలిపారు. శనివారం జిహెచ్ఎంసీ ఆధ్వర్యంలో హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీ, సాయి నగర్ హఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్, డిప్యూటీ కమిషనర్ శశిరేఖతో కలిసి ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీలో పాదయాత్ర నిర్వహించి, జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అలాగే బస్తీలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, సమస్యలపై ప్రజలను ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను చైతన్యపర్చారు. అలాగే దోమల వలన వ్యాపించే వ్యాధులు, వాటి నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి, బాలింగ్ యాదగిరి గౌడ్, కనకమామిడి నరేందర్ గౌడ్, సయ్యద్ తెహెర్ హుస్సేన్, సంజు సాగర్, కామోజీ, ముజీబ్, డేవిడ్, హనీఫ్, పాషా, జమీర్, నదీమ్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్ రైతులను రాజులను చేస్తే
# అరగోస పెడుతున్న రేవంత్ సర్కార్

**తాజా మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్**



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 2( నినాదం ):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ తెలంగాణ పల్లెలన్నీ సశ్యస్యామలం చేసి రైతులను రాజులుగా మారిస్తే నేటి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రైతులను అరగోస పెడు తున్నాడని తాజా మాజీ జడ్పి చైర్మన్ దావ వసంత సురేష్ అన్నారు. శనివారం జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివా రులో పొలం నాట్లు వేస్తున్న మహిళలతో వసం త ముచ్చటించారు. ఈ సమయంలో అక్కడి మహిళలు వ్యవసాయ పరంగా ఎదురౌ తున్న సమస్యలన్నీ ఏకరువు పెట్టారు. మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి వస్తేనే మా బతుకులు మారు తాయాన్న ఆశాభావాన్ని వసంతతో చెప్పుకొ న్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ జడ్పి చైర్మన్ వసంత సురేష్ మాట్లాడుతూ పొలాలకు సాగు నీరు ఇవ్వలేని పరిస్థితి లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదన్నారు. సకాలంలో రైతులకు, ఎరువులు సరఫరా చేయలేక గోస పెడు తుందన్నారు. కేసీఆర్ హయాంలో రైతులను రాజులను చేస్తే నేటి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ రైతులను అరగోస పెడుతోం దన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రి గా కేసీఆర్ వస్తేనే రైతుల బతుకులు బాగు పడతాయని దావ వసంత సురేష్ అన్నారు. వీరి వెంట మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

### పాఠశాల్లో స్నేహితుల
# దినోత్సవ ముందస్తు వేడుకలు



**వెల్గటూర్, ఆగస్ట్2 (నినాదం):** మండలంలోని పాసిగామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నీలం సంపత్ ఆధ్వర్యంలో ఆదివారం జరగబోయే స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఆధునిక సమాజంలో, సాంకేతికత అందిపుచ్చుకుంటున్న తరుణంలో కుటుంబంలోని వ్యక్తుల మధ్య దూరం అంతరాలు ఏర్పడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కూడా వెలకట్టలేనిది విలువైనది స్నేహం మాత్రమే. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పటికీ స్నేహితుల ద్వారా పొందిన ఆనందాన్ని మరి ఏరకంగా పొందలేము. విద్యార్థులకు స్నేహితుల యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ పాఠశాలలో ఆగస్టు మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ముందస్తు వేడుకలు ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థుల చేత ఒకరికొకరికి స్నేహితుల దినోత్సవం బ్యాండ్ను ధరింపజేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల స్నేహం జీవితంలో అత్యంత విలువైనదని, దీన్ని ఎల్లకాలం కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, రమ్యశ్రీ, రజిత విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇసుక రీచ్‌లో ఉపాధి
# కల్పించాలని రిలే నిరాహార దీక్ష

**దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఆర్డీఓ రమేష్ బాబు**



**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం)** :వీణవంక మండలం కొండపాక మానేరు ఇసుక రీచ్ లో ఉపాధి కల్పించాలని కోరుతూ హిమ్మత్ నగర్ గ్రామస్తులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష నేటికి 24వ రోజుకు చేరుకుంది కాగా శనివారం సాయంత్రం నాలుగు గంటలకు హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు హిమ్మత్ నగర్ గ్రామస్తులు చేస్తున్న నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత అధికారులు కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరలోనే మీకు ఉపాధి కల్పిస్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు రిలే నిరాహార దీక్షను ఉప సంహరించుకున్నారని తెలిపారు. కానీ గ్రామ ప్రజలు పరిష్కారం పూర్తి అయ్యేంతవరకు రిలే నిరాహార దీక్షను కొనసాగి స్తామని వారు అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఉపాధి కల్పించకపోతే భవిష్యత్తు కార్యాచరణ ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు వీణవంక తాసిల్దార్ రజిత ఆర్ఐ రవీందర్ తో పాటు రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

### శాంతిభద్రతలకు విఘాతం
# కలిగించే వారిపై చర్యలు

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్ బ్యూరో (నినాదం):** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగిం పులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావే శాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు.

# నారాయణ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ

**అల్వాల్, ఆగస్టు1 (నినాదం న్యూస్) :** అల్వాల్ నారాయణ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి స్టేట్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా నాగలక్ష్మి తెలిపారు. ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ చదువులతో పాటు క్రీడల లో ప్రభంజనం కనపరచారన్నారు. 14వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలో హకీంపేట్ స్పోర్ట్ పాఠశాలలో నిర్వహించారు. అందులో అల్వాల్ నారాయణ పాఠశాల విద్యార్థిని ఎన్ వైష్ణవి ఆథెంటిక్స్ అండర్ 14 విభాగంలో ప్రథమ స్థానం సాధించి ఆగస్టు3,4 తేదీలలో హన్మకొండ జరిగే స్టేట్ ఈవెంట్ ట్రై ఆథిన్-బి విభాగంలో ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమా నాగలక్ష్మి, టెన్త్ ఇంచార్జ్ రామకృష్ణ, డిన్ శైలజ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఏవో మల్లికార్జున్, కోచ్ వంశీ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



### మృతుల కుటుంబాలకు పరామర్శించిన
# సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు2 (నినాదం న్యూస్) :** బండోనిపల్లి గ్రామం ఇటీవల మరణించిన ఎనుముల నారాయణ రెడ్డి కుటుంబాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పరామర్శించారు. కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంబండోనిపల్లి గ్రామం ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎనుముల నారా యణ రెడ్డి కుటుంబ సభ్యులను మరియు వారి కుమారుడు ఎనుముల శేఖర్ రెడ్డి ను వారి స్వగ్రామం బండోనిపల్లిలో కలిసి పరామర్శించి,వారికి వారి కుటుంబ సభ్యులకు ఐక్యత ఫౌండే షన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సీఈఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రగడ సానుభూతి ధైర్య సాహ సాల భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఉమాపతి,బిక్షపతి, ఉపేందర్, రవి,సురేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి
# పథకం పేదల పాలిట సంజీవిని



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 2 నినాదం :** కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ నెహ్రూ నగర కు చెందిన మహ మ్మద్ ఉజైర్ కు రూ.2 లక్షలు, సంజయ్ గాంధీ నగర్ కు చెందిన మహేష్ కుమార్ పట్నాయక్ కు రూ.1 లక్ష విలువగల ఎల్ ఓ సి చెక్కులను ఎమ్మెల్యే శ్రీ కె.పి.వి వేకానంద ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహా య నిధి పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారా యణ, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షు లు పుప్పాల భాస్కర్ ఇతర నేతలతో కలిసి శనివారం లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి అండగా నిలిచి ఆదుకుంటు దన్నారు. అర్హులైన వారందరూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకమును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సిద్ధికి, ప్రభుదాస్, రవి పాల్గొన్నారు.

# సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలకు నేత్ర వైద్యుడి ఉదారత

**25 వేల విలువగల సామాన్ల వితరణ**

**సాయి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి**

**రూప కంటి ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి**




**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం) :**జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ నేత్ర వైద్యనిపుణులు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మానవత దృక్పథంతో పట్టణంలోని సత్యసాయి వికలాంగుల పాఠశాలకు 25 వేల రూపాయల సామాన్లు అందించి తన ఉదారతను చాటుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా శనివారం జమ్మికుంట పట్టణంలోని శ్రీ సత్య సాయి వికలాంగుల పాఠశాలలో డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సాయి ఆశ్రమాన్ని సందర్శించి ఆశ్రమంలో గల విద్యార్థులకు శిక్షణ ఇచ్చే ప్రత్యేక ఉపాధ్యాయులకు తదితర సిబ్బందికి మనిషి పుట్టుక మం ఑ం గురించి పిల్లలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. పిల్ల ల భవిష్యత్తు గురించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన బాధ్యతల గురించి వివరించారు. అనంతరం సాయి ఆశ్రమం నిర్వాహకుడు సూత్రం బుచ్చి రాములు శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆశ్రమానికి కావాల్సిన కొన్ని ఎలక్ట్రికల్, ప్లంబర్ సామాన్లు కావాలని కోరగా 25 వేల రూపాయల విలువ చేసే సామాన్లను వారికి అందించారు. ఇలాంటి కార్యక్రమంలో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందని దివ్యాంగులకు అండగా సాయి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు డా.చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# మహిళల కోసం ప్రత్యేక జిమ్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**పట్టణ ప్రజల సౌకర్యం కోసమే ఓపెన్ జిమ్‌లు**

**జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్**

**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం):**నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహా భాగ్యం అన్న స్థాయిలో జమ్మికుంట మున్సిపాలిటీ ముందడుగు వేస్తున్నది. అందులో భాగంగానే 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల పక్కన మహిళలకు ప్రత్యేక జిమ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అయిదు జిమ్ లను మరమ్మత్తులకు, మహిళలకు ప్రత్యేక జిమ్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వారు ఆమోదించినట్లు కమిషనర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, వాకర్స్ కు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అయిదు జిమ్ లకు టెండర్లు పిలిచి, వాటి పనులు ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్,ఈ ఈ శ్రీకాంత్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# గంజాయి విక్రేతల అరెస్ట్

**లక్షన్నర విలువ గల గంజాయి స్వాధీనం**

**డీఎస్పీ రఘుచందర్**




**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 2 ( నినాదం ) :**జగిత్యాలలో గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి 2 కిలోల 250 గ్రాముల గంజాయి ని స్వాదినం చేసుకొన్నట్లు జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. శనివారం జగిత్యాల లోని సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డి.ఎస్.పి మాట్లాడారు. గత కొంత కాలంగా జగిత్యాల పట్టణంతోపాటు కొడిమ్యాల పరిధిలో నాగపూర్ నుంచి గంజాయి అమ్మకాలు తెచ్చి విక్రాయిస్తున్నారన్న సమాచారం అందిందన్నారు. ఈ ప్రాంతంలో నిఘా పెట్టగా పూడూరు చెందిన ప్రశాంత్, చల్ గల్ కు చెందిన నవీన్, గంగాధరకు చెందిన వంశీలు నాగపూర్ నుంచి గంజాయి తెచ్చి జగిత్యాల కు చెందిన రణధీర్, అమర్నాథ్, మల్లి ఖార్జున్ తో అమ్మిస్తుండగా పట్టుకొన్నామని డిఎస్పీ తెలిపారు. వీరి వద్ద నుంచి ఒక లక్ష యాభై వేల రూపాయల విలువ గల 2 కిలోల 250 గ్రాముల గంజాయి ని స్వాధీనం చేసుకొన్నామని డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. అయన వెంట పలువురు సీఐ లు, పోలీసులు ఉన్నారు.

# లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల లోతట్టు ప్రాంతాలు హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, కృష్ణ కాలనీ లాంటి పలు కాలనీలలో నీటి ఉధృతి పెరిగినప్పుడు ఏర్పడ్డ చెత్తను 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం ముందస్తుగా చెత్తను తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట - ఆబాదీ జమ్మికుంట పోయే మార్గంలో గల రోడ్ డ్యాము మత్తాడి కాల్వ ను చెట్ల పొదలు తొలిగించి శుభ్రం చేయడం జరిగినది. గతంలో ఏర్పడ్డ చెత్త వల్ల లోతట్టు ప్రాంతాలకు అధిక వర్షం వచ్చినప్పుడు చాలా ఇండ్లు నీట మునుగుతున్నాయని ఆయన అన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని అందులోని చెత్తను తొలగించే పనులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో నీరు చేరకుండా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ లు నరేష్ , వికాస్ ,ఈ ఈ శ్రీకాంత్ , సానిటరీ ఇనస్పెక్టర్ సదానందం , ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జమ్మికుంట ఎంపీడీవోగా బాధ్యతలు
# స్వీకరించిన విజయ్ కుమార్

**శుభాకాంక్షలు తెలిపిన**

**కాంగ్రెస్ నాయకులు పాతకాల ప్రవీణ్**



**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం) :**జమ్మికుంట ఎంపీడీవో గా బదిలీపై వచ్చిన విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా సన్మా నించి శు భాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతకాల ప్రవీణ్ మైస సురేష్ దొడ్డే నవీన్ రోమాల రాజకుమార్ అజయ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు రావలసిన రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేసిందని దశలవారీగా నిధులు మంజూరు అవుతున్నాయని కానీ చాలా మందికి రెండో విడత దళిత బంధు నిధులు రావడం లేదని దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వెంటనే వారికి రెండో విడత నిధులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారిని కోరినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో తప్పకుండా సహ కరిస్తానని మీకు న్యాయంగా రావలసిన నిధులను మీకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చిన పేర్కొన్నారు.

### తాడి చెట్టుపై నుండి పడి
# గీత కార్మికుడికి గాయాలు



**జమ్మికుంట, ఆగస్టు 2 (నినాదం)** :జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్ అనే గీతా కార్మికుడు శుక్రవారం సాయంత్రం ప్రమాదవ శాత్తు తాడిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాల య్యాడు. దినసరి వృత్తిలో భాగంగా ధర్మారం గ్రామానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్, కల్లు గీసేందుకు తాడిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి జారి పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాధితున్ని స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తర లించి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాదులో చికిత్స నిమిత్తం తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన గుర్రపు లక్ష్మణ్ గౌడ్ అనే గీతా కార్మికుని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ జమ్మికుంట మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మారేపల్లి బిక్షపతి బొంగోని వీరన్న గౌడ్ లు కోరారు.

### భూగర్భ డ్రైనేజీ పనులను
# పరిశీలించిన కార్పొరేటర్



**నాచారం, ఆగస్టు2 (నినాదం న్యూస్ ) :** నాచారం డివిజన్ శ్రీ రాఘవేంద్ర నగర్ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మా ణ పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షిం చడం జరిగింది. సుమారు 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన చిన్న సైజు డ్రైనేజీ పైపులైన్ లు జరిగిన గృహ అవసరాలకు సరిపోకపోవడంతో నూతన ఒక అడుగు సైజు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం జరిగింది. డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి కాగానే సిమెంట్ రోడ్లు కూడా వేయిస్తామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జల మండలి మేనేజర్ సిరాజుద్దీన్, వర్క్ ఇన్స్పెక్టర్ శివ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, సంఘం యాదగిరి, మక్తాల శేఖర్ గౌడ్, కిట్టు, దేవేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటరెడ్డి, యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### వీడిపోనిది స్నేహమొక్కటే..
# స్నేహమంటే ఇదేరా!

**నేడు ప్రపంచ స్నేహితుల దినోత్సవం**

**వెల్గటూర్ కి చెందిన ఇద్దరు మిత్రులపై నినాదం ప్రత్యేక కథనం**



**వెల్గటూర్, ఆగస్ట్2(నినాదం):** అమ్మతో పంచుకొలేనిది.. నాన్నతో చెప్పుకోలేని ది.. అర్ధాంగి కి సైతం అంతరంగం వినిపించలేని సమయంలో.. కళ్ళ ముందు కదలాడేది స్నేహితుడే... అతడి చేతిస్పర్శ ప్రపంచాన్నే జయించే ధైర్యమిస్తుంది.. వెన్నంటి నడిస్తే వేయి ఏనుగుల బలం వస్తుంది... ఖండాంతరాలు దాటినా,కష్టాలు ఎదు రైనా,చితిమంట వరకు విడిపోనిదే నేస్తం. ప్రపంచ మంతా నీకు దూరమైనపుడు నీ పక్కన ఉండే వాడే నిజమైన స్నేహితుడని అంటారు. స్నేహం వినడానికి.. చూడడానికి కేవలం రెండక్షరాల పదం.. కానీ ఇందులోని భావం అనంతం.. మాటలకందని బంధం... సృష్టిలో తల్లిదండ్రులు... తోబుట్టువుల ఎంపికలో మన ప్రమేయం వుండదు..ఒక స్నేహితుడి విషయంలోనే ఇది సాధ్యం.. స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు వెల్గటూర్ కి చెందిన పరకాల రమేష్, సిరిపురం సతీశ్ అనే ప్రాణ స్నేహితులు..నేడు ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఈ ఇద్దరి ప్రాణ మిత్రులపై "నినాదం" ప్రత్యేక కథనం.... వెల్గటూర్ కి చెందిన పరకాల రమేష్, సిరిపురం సతీశ్ అయిదవ తరగతి నుండి కలిసి చదువుకున్నారు. కలిసి పెరిగారు. 1994లో పదవ తరగతి పూర్తి చేశారు. పై చదువుల కోసం వేరు వేరు పట్టణాలకు వెళ్లారు. ఇంటర్మీడియట్ పూర్తి అయిన తర్వాత ఆర్థిక ఇబ్బందులతో చదువు మానేసి, బ్రతుకు తెరువు నిమిత్తం తర్వాత 1996లో ఇద్దరూ ఒకే టైలరింగ్ షాపులో పనికి కుదిరా రు తర్వాత మెళ్ళ మెల్లగా పనిలో మెళకువలు నేర్చుకుంటూ కొన్ని సంవత్సరాలు పని చేశారు. వీరితో పాటు వీరి స్నేహం కూడా క్రమ క్రమంగా బలపడింది. ఇలా 2003 వరకు పని చేశాక, వీళ్ళతో పాటు కలిసి చదువుకున్న వెల్గటూర్ కు చెందిన మరో స్నేహితుడు ఇచ్చిన ఆలోచన వీరిలో కొత్త అలోచనను రేకెత్తించింది ఆ స్నేహితుని సలహా ఏంటంటే ఇంకెన్నాళ్ళు ఇలా ఒకరి దగ్గర పని చేయడం మీరే సొంతంగా వర్క్ షాప్ మొదలు పెడితే బాగుంటుదని, తనకు వీలైన ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చి మరీ సాయం అందించాడు. అలా 2003 లో వెల్గటూర్ లో లక్కీ టైలర్ ప్రారంభించారు. అలా క్రమక్రమంగా వాళ్ల పని తీరుతో అందరి అభిమానాన్ని, మంచి పేరును సంపాదిస్తూ వ్యాపారంలో దిన దినాబివృద్ధి చెంది, లక్కీ టైలర్ కాస్తా లక్కీ ఫ్యాషన్ గా రూపాంతరం చెంది రెడీ మేడ్ వస్త్ర వ్యాపారంలోకి అడుగు పెట్టి నేటికీ దిగ్విజయంగా కొనసాగుతోంది. ఒకరి దగ్గర పని చేసే స్థాయి నుండి నలుగురికి పని ఇచ్చే స్థాయికి ఎదిగారంటే అదే స్నేహంలో వున్న గొప్ప తనం. గత 16 సంవత్సరాల నుండి వీరి స్నేహంలో గాని, వ్యాపారంలో గాని ఎలాంటి బేదాపి ప్రాయాలు లేకుండా కొనసాగడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిజమైన స్నేహానికి, స్నేహ తనంలో వున్న గొప్ప తనానికి, ప్రాణ స్నేహితులందరికీ ఆదర్శ ప్రాయంగా నిలుస్తున్నారు. కొసమెరపు ఏంటంటే ఈ స్నేహితుల కుమార్తెలు కూడా ఒకే ఈడు,ఒకే తరగతి వాళ్ళు, వాళ్ళిద్దరూ కూడా ప్రాణ స్నేహితులవడం గమనార్హం.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



మహాదేవపూర్ ఆగస్టు 2, ( నినాదం): నేటి నుండి హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియం లో 11వ తెలంగాణ స్టేట్ జూనియర్ అండ్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నట్లు పిడి పూర్ణిమ ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ క్రీడ పోటీలలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న మాడిగ అక్షిత, పందుల గణేష్ అథ్లెటిక్ ట్రయథ్లాన్ విభాగంలో పాల్గొంటున్నట్లు ఆమె వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో ఉపాధ్యాయురాలు సరిత మాట్లాడు తూ జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబ రిచి మెడల్స్ సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థా యిలో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయ బృందంతో కలిపి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు



మహాదేవపూర్ ఆగస్టు 2, (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టించాలని ఆరు నెలల తర్వాత కనీసం రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు పట్టించుకుంటూ అనుబంధ పోషకాహారం ఇవ్వాలని తెలిపారు. అంగన్వాడి సెంటర్ నుండి వచ్చే అనుబంధ పోషకాహారాన్ని తీసుకోవాలని ఆ పోషకాహారం ప్రాముఖ్యత గూర్చితల్లులకు వివరించింది. చాలామంది తల్లులు పిల్లలకు తల్లిపాలు ఇస్తున్నారు కానీ ఇచ్చే విధానంపై అవగాహన లేక ఆ ప్రభావం పిల్లలపై పడుతుందని పాలు ఇచ్చే విధానంపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు నాగ లత, ఆయా రాజేశ్వరి తో పాటు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.


## అనర్హులకి ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చారు

### -మండల అధ్యక్షులు గణేష్ చారి



వెంకటాపురం (నూగూరు) ఆగస్టు 02, (నినాదం): ఎంపీడీవో , గ్రామపంచాయతీ కార్యదర్శిల నిర్లక్ష్య వైఖరికి నిరుపేదలు ఇందిరమ్మ ఇంటిని కోల్పోయారు అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇళ్ళు పథకంలో అవకతవకలు జరిగాయి అని నిజమైన అర్హులకు కాకుండా అనర్హులకు ఇచ్చారని వెంకటాపురం బీఎస్పీ మండల అధ్యక్షుడు గణేష్ చారి శనివారం నాడు ములుగు జిల్లా కలెక్టర్ కలిసి వినతి పత్రం అందజేశారు. వెంకటాపురం మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హులైన పేదలకు కాకుండా కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు వారిని నమ్ముకున్న నాయకులకు గతంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కూడా ఇచ్చారని , మొదటి లిస్టు నుండి కాకుండా లిస్ట్ రెండు , మూడు నుండి కూడా కొంత కాంగ్రెస్ కార్యకర్తలకి ఇండ్లు మంజూరు చేశారు అని ఎంపీడీవో సెక్రెటరీల నిర్లక్ష్యం కారణంగానే నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందలేదని దరఖాస్తు లో పేర్కొన్నారు. ప్రత్యేక కమిటీ వేసి అనర్హులను ఇండ్లు రద్దుచేసి అర్హులకు ఇండ్లు మంజూరు చేయాలని ఆయన కలెక్టర్ ను కోరారు.

## వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలి



నర్సంపేట, ఆగస్టు 2(నినాదం): రోడ్డుపైన వీధి వ్యాపారం చేస్తున్న పండ్ల, కూరగాయల దుకాణాలకు శాశ్వతమైన పరిష్కారం చూపించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కమిషనర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ మాట్లాడుతూ వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. దుకాణాలను కోర్టు ప్రహరీ గోడను ఒక పది ఫీట్లు సెట్ బ్యాక్ జరిపి ఇవ్వడము లేదా నిరుపయోగంగా ఉన్న అగ్రికల్చర్ గోదాముల దగ్గరికి మార్చాలన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఉన్న పహరీ గోడను సెట్ బ్యాక్ చేసి ఇవ్వడం లేదా బస్టాండ్ ఆవరణలో నిరుపయోగంగా స్థలాన్ని పండ్ల షాపుల వారికి కేటాయించి వారి జీవన ఆధారం కోల్పోకుండా చూపాలన్నారు. కూరగాయల వ్యాపారనికి సంబంధించిన వీధి వ్యాపారుల అందర్నీ కూడా ఒక దగ్గరికి తీసుకువచ్చి అంగడిలో ఏర్పాటు చేసినటువంటి బిల్డింగ్లో కేటాయించాలని సందీప్ తెలిపారు. బిజెపి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

### ఇంద్ర పురోగతి తక్కువగా ఉన్న

## మండలాల్లో వృద్ధిరేటును చూపించాలి



నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 2 (నినాదం) ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువగా ఉన్న మండలాలలో ఈ నెల 10 నాటికి 50% పురోగతి వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె పెద్దఊర ఎంపిడివో కార్యాలయంలో నాగార్జున సాగర్ నియోజక వర్గ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పై ఎంపిడివోలు,ఏ ఈ, ఏ పి ఎం, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఇల్లు మంజూరై నిర్మించుకోనేందుకు ఆర్థిక స్థితి లేని లబ్ధిదారుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఋణ సహాయం అందించి ఇల్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఏ పి ఎం లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పూర్తిగా అర్హులే ఉండాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. అంతేకాక పాఠశాల ఆవరణ, వంటగది, స్టోర్ రూమ్ను, పరిసరాలను, పరిశీలించారు. విద్యార్థులకు సరైన భోజనం విద్యను అందించాలని చెప్పారు. ఆ తర్వాత ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓపి రిజిస్టర్, ఏఎన్ సి, పందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఎంపీడీవోలు,తహసిల్దార్ తదితరులు ఉన్నారు.

## కస్తూర్బా గాంధీ ప్రహరీ వెంటనే నిర్మించాలి



చింతపల్లి,ఆగస్టు 2(నినాదం) మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల ప్రహరీ గోడను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ హాస్టల్ సంరక్షణ, ప్రభుత్వ విద్యావ్యవస్థ పరిరక్షణకై, చేపట్టిన సైకిల్ యాత్ర శనివారం మండల కేంద్రానికి చేరింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ లు మాట్లాడుతూ చింతపల్లి కస్తూర్బా పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని అయినప్పటికీ ప్రహరీ గోడ నిర్మించకపోవడం శోచనీయమన్నారు.

## సర్వర్ సమస్యతో పెండింగ్లో ఉన్న క్లైయిమ్స్ విడుదల చేయాలి



నర్సంపేట, ఆగస్టు 2(నినాదం): సర్వర్ సమస్యతో 2024 సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికుల దరఖాస్తు చేసుకున్న పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ను విడుదల చేయాలని బీఆర్టీయు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ అన్నారు. ఈ మేరకు శనివారం వరంగల్ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ వినోదకు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 2024 సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికులు సహజ మరణ, ప్రమాదమరణ చెందితే వారి కుటుంబాలు కార్మిక సంక్షేమ బోర్డుకు సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. అప్పుడున్న అసిస్టెంట్ లేబర్ అధికారి, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ అధికారులు దరఖాస్తులను పరిశీలించి తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుకు పంపించడం జరిగిందన్నారు. బోర్డు దరఖాస్తులను అప్రూవల్ చేసే సమయానికి సర్వర్ సమస్య వచ్చి దరఖాస్తులను తిరిగి జిల్లా లేబర్ అధికారికి పంపించడం జరిగిందన్నారు. 7నెలలు గడుస్తున్న నేటికీ ఆ ఫైళ్లను బోర్డు కు పంపకుండా కాలయాపన చేయడం దారుణమన్నారు. ఎన్ని సార్లు డీసీల్ దృష్టికి తీసుకుని పోయిన ఫలితం శున్యమన్నారు. ఇప్పటికైనా కార్మికులు దరఖాస్తులను పరిశీలన చేసి బోర్డు కు పంపి,కార్మికుల కుటుంబాల ఖాతా లో డబ్బులు జామ చేయాలనీ, లేకపోతే కార్మికుల ఉసురు డీసీల్ కి తగులుతుందని హెచ్చరించారు. 2020సంవత్సరం నుండి దరఖాస్తు చేసుకున్న సహజ మరణం, ప్రమాద మరణం ఫైల్లు డీసీల్ సెట్ బ్యాక్ చేసి తన దగ్గర పెట్టుకొని కార్మికుల కుటుంబాలతో చాలగటం ఆడుతుందన్నారు. ఇప్పటికైనా దరఖాస్తులు చేసుకున్న కార్మిక కుటుంబాలను 10రోజుల్లో ఆదుకోకపోతే డీసీల్ కార్యాలయం ముందు కార్మిక కుటుంబాలతో కలిసి బీఆర్టీయు నిరాహార దీక్షలు చేస్తామని రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, కార్మిక కుటుంబ సభ్యులు బల్లె రవి, సమాకూరి రాజకుమార్, మొటూరి జీవన్, అన్నందాసు భాస్కర్, భూక్యా రవి తదితరులు పాల్గొన్నారు.

### యుయస్పిసి పోరాట

## కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



చింతపల్లి, ఆగస్టు 2 (నినాదం) ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ( యు.ఎస్.పి.సి ) పిలుపుమేరకు ఆగస్టు 5 వ తేదీన జిల్లా కేంద్రాలలో, ఆగస్టు 23న హైదరాబాదులో జరుగనున్న రాష్ట్రస్థాయి మహాధర్నా లను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోస్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమావత్ లక్ష్మి శనివారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యుటి ఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి, యుటి ఎఫ్ మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ , జిల్లా కమిటీ సభ్యులు జి.దేవకుమార్, బి. పురుషోత్తమ రాజు,నాంపల్లి యుటీఎఫ్ మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, మర్రిగూడ మండల ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య, చింతపల్లి మండల ఉపాధ్యక్షులు బి. వెంకటేశం వై .శ్రీరాములు,బి.కృష్ణయ్య డి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.నాగేంద్రమ్మ, వి. శివలీల, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తాం

ప్రజా పాలనలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు

రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎండి.అజీజ్ పాషా,అట్లూరి హరిబాబు మంజుల



హుజూర్ నగర్ ఆగస్టు 02 (నినాదం) హుజూర్నగర్ పట్టణంలో 19 వార్డు లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆహార భద్రత కార్డులను శనివారం టి.పి.సి.సి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా,మాజీ వార్డు కౌన్సిలర్ అట్లూరి హరిబాబు మంజుల లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో, పేద ప్రజలకు తెల్ల రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దేనని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే అమలు చేస్తున్నమని,మిగతా పథకాలను కూడా అమలు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి ప్రజలకు రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. సన్న బియ్యం ఒక చారిత్రాత్మక పథకం గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన దొడ్డిబియ్యం దుర్వినియోగం అయ్యాయని. ప్రతి ఒక్కళ్లకు కడుపునిండా అన్నం పెట్టే పథకం ఈ సన్న బియ్యం పంపిణీ అన్నారు చరిత్రలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యం పథకం తెలంగాణలో అవుతుంది ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం, అభివృద్ధి పేరుతో పేదలకు పథకాలు అందచేస్తున్నామని అన్నారు. హుజూర్ నగర్ మండలానికి 3000 నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని అన్నారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం రేషన్ కార్డులు పంపిణీతో పాటు వారికి సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం చేబడుతున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 9 రోజులలోనే 9000 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేశాం. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో 2లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని వారన్నారు..కార్పొరేట్ స్థాయిలో వైద్యం చేయించడం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని 5లక్షల రూపాయల నుండి 10 లక్షల ప్రభుత్వం పెంచింది అని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో ఉన్న జక్కుల మల్లయ్య, బెల్లంకొండ వెంకటనారాయణ, సమ్మెట సుబ్బరాజు,కోల మట్టయ్య, బొడ్డు గోవిం దరావు,ముషం సత్యనారాయణ ,పి.రామ్మూర్తి,చెన్నం శ్రీనివాస్ గంజి శివ,ఎస్కే ముస్తఫా, ఎస్.కె మోహిన్ ,లబ్ధిదారులు లక్కం వసంత,భవ్య శ్రీ,రె హమత్ బేగం, అనిత,ఈశ్వరి,వెంకట నరసమ్మ ,లింగమ్మ,పద్మ, కరీమా, యశోద, గీత శిరీష తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు

డీఎస్పీ రాజశేఖర్ రాజు

మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



మిర్యాలగూడ ఆగస్టు 2 (నినాదం) మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండి మంచి భవిష్యత్తును నిర్ణయించుకోవాలని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ రంగారెడ్డి అన్నారు. ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర శనివారం మిర్యాలగూడలో ముగిసింది. శ్రీ ఫంక్షన్ హాల్లో జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడారు. నేటి బాలలే రేపటి దేశ పౌరులని అలాంటి యువత చెడు అలవాట్లకు బానిస కావద్దని సూచించారు. సరదాల కోసం చెడు అలవాటును నేర్చుకున్నట్ల యితే జీవితాలు నాశనం అవుతాయని సూచించా రు. చిన్నప్పటినుంచి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానాలు ఎదిగేందుకు యువత కృషి చేయాలని కోరారు. ప్రధానంగా గంజాయి, డ్రగ్స్ దూరంగా ఉండాలని, ఆన్లైన్లో బెట్టింగ్ యాప్లను ప్రభుత్వాలు నిషేధించాలని డిమాండ్ చేశారు. మంచిగా చదివి ఉన్నత స్థానాలు ఎదిగి తల్లిదండ్రుల ఆశయాలను ఆశలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. దేశంలో రాష్ట్రంలో ప్రాంతాలలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు యువత అర్థం చేసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో పెరిగిపోతున్న గంజాయి,డ్రగ్స్ సోషల్ మీడియా యాప్ల విషయం పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు యువ చైతన్య సైకిల్ యాత్ర చేపట్టినట్టు తెలిపారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ దేశంలో యువతను మతం, మతోన్మాదం వైపు మళ్ళించే ప్రయత్నాలు పాలకులు చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగ భూతాన్ని తరిమికొట్టే విధంగా ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నేటి యువత ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిపికొట్టేందుకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సైన్స్ విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మువ్వా రామారావు, సామాజికవేత్త డాక్టర్ మునీర్, సిపిఎం జిల్లా నాయకులు వినోద్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రేమిడల పరుశు రాములు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు,జిల్లా నాయకులు కోడి రెక్క మల్లయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, డి వై ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు పఠాని శ్రీనివాస్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పల్లా బిక్షం, వదూద్, శ్రీను నాయక్, ఆశీర్వాదం, రవి నాయక్, నాగేంద్రప్రసాద్, ఐద్వా నాయకురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలి



నర్సంపేట, ఆగస్టు 2(నినాదం): ప్రజల ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై ఎక్కడికక్కడ ప్రజా పోరాటాలను నిర్మించి క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఎంసీపీఐ(యు) నగర కమిటీ సమావేశం కామ్రేడ్ సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక ఆశాజనకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించారన్నారు. రాజకీయ లబ్ధి కోసం తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పాలకులు వ్యవహరించడం లేదన్నారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో పాటు స్థానికంగా మౌలిక సదుపాయాలు లేక పేద మధ్యతరగతి ప్రజానీకం అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా పరంగా విపరీతంగా వరంగల్ నగరం పెరుగుతున్న అందుకు అనుగుణంగా కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకుల వైఫల్యం కనబడుతున్న దన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడికక్కడ ప్రజా ఉద్యమాలను నిర్మించి సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలని, పార్టీ విస్తరణకు బలమైన నిర్మాణానికి కృషి చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. నగర కార్యదర్శి మాలోతు సాగర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్లో సమస్యలపై అధ్యయనం చేసి సమస్యల వారిగా పోరాటాలను రూపొందించుకోవాలన్నారు. అందులో భాగంగా పార్టీ ఏరియా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు, నగర సమగ్ర అభివృద్ధి కోసం పోరాటాల నిర్మాణానికి ప్రణాళికా బద్ధమైన కార్యక్రమాల రూపకల్పన చేసినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్,నగర కార్యదర్శి వర్గ సభ్యు లు ముక్కెర రామస్వామి,ఎగ్గని మల్లికార్జున్,ఐతం నాగేష్, మాలోత్ ప్రత్యూష,తాటికాయల రత్నం, గణిపాక ఓదేలు, పరిమళ, గోవర్ధన్, రాజు, మహమ్మద్, మహబూబ్ పాషా,రాయినేని ఐలయ్య, నలివెల రవి, మాధవి, రామస్వామి,దాసరపు అనిల్ పాల్గొన్నారు.


## కలెక్టర్ని ఆశ్రయించిన ఇందిరమ్మ ఇల్లు బాధితురాలు



వెంకటాపురం(నూగూరు ), ఆగస్టు 02 (నినాదం): మండలం పరిధిలోని భోదాపురం గ్రామానికి చెందిన పొడెం స్నేహ ఇందిరమ్మ ఇల్లు మొదటి జాబితాలో ఎంపికైన తనకు ఇల్లు ఇవ్వలేదని ఈరోజు కలెక్టర్ ని ఆశ్రయించింది. వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటా పురం మండలం బోదాపురం గ్రామానికి చెందిన పొడెం స్నేహ భర్త పేరు శివ వర్మ. వీరికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం. వీరు ఒక మాములు రేకులు చుట్టూ బరకాలు కట్టుకొని ఒక చిన్న ఇంట్లో నివసిస్తున్నారు. పొడెం స్నేహ గతంలో గ్రామ పంచాయితీ యందు ఇందిరమ్మ ఇల్లు కొరకు గ్రామ సభలో ధరఖాస్తు చేసుకున్నారు. అన్ని విధాలుగా అర్హురాలైన తనకి ఇందిరమ్మ ఇల్లు మొదటి జాబితా లో పేరు వచ్చింది. కానీ అధికారులు తనకు వచ్చిన ఇల్లును తారుమారు చేసీ ఫైనల్ లిస్ట్ గా ఎంపిక చేసిన ముందు విడతలో కొన్ని పేర్లు ఎంపిక చేయగా పొడెం స్నేహ పేరు రాలేదు. అయితే ప్రభుత్వం విడతల వారీగా ఇల్లు ఇస్తున్నారు కాబట్టి తర్వాత రెండో విడుతలో తనకు ఇల్లు వస్తుందేమో అని అనుకున్నారు. కానీ ఆమెకు తేదీ జూన్ 30 /2025 న ఆమె మొబైల్ నెంబర్ కి టి ఎస్ హౌస్ ఇందిరమ్మ పోర్టల్ నుండి మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్ ద్వారా తనకు లిస్ట్ వన్ మొదటి విడుతలోనే తనకు ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరి అయ్యిందని తెలుసుకొని తర్వాత రోజు గ్రామ పంచాయితీ కార్యాలయం కి వెళ్లి పంచాయతీ సెక్రటరీ ని ప్రశ్నించగా ఆమె మేము నిర్ధారించిన పేర్లు కాకుండా మొత్తం కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పార్టీ ఎం ఎల్ ఎ లు మాత్రమే పేర్లు నిర్ధారించి మాకు జాబితా ఇస్తున్నారని ఆమె చెప్పడం తో పాటు. అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరించడంతో అసలు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎం జరుగుతుంది అని ఆమె పలుమార్లు విచారణ చేయగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అసలు నిజమైన అర్హులను కాకుండా వారి అనుకూలమైనా వారి పేర్లు ఎంపిక చేస్తున్నారని అంతేకాకుండా గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన వారి పేర్లు కూడా ఎంపిక చేసారని మరియు కొన్ని లిస్ట్ రెండు లిస్ట్ మూడు లోని పేర్లు కూడా ఇందిరమ్మ ఇళ్ళకి అర్హులుగా ఎంపిక చేసారని అసలు లిస్ట్ వన్ లోని పేర్లు గల వారికీ ఇల్లు ఇవ్వకుండా అనర్హులు కు ఇల్లు ఇస్తున్నారు అని ఆమె శనివారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేసినట్టు తెలిపారు.

## జిల్లాకు నీతి అయోగ్ అవార్డు

రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో సంపూర్ణత అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. శనివారం హైదరాబాద్లోని రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అవార్డును అందుకున్నారు. నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆస్పిరేషనల్ జిల్లాలు, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన జిల్లాలు, మండలాను ఎంపిక చేశారు. సంపూర్ణతా అభియాన్ లో మెరుగైన ఫలితాలు సాధించినందుకు భూపాలపల్లి జిల్లాకు నీతి అయోగ్ అవార్డులు ప్రకటించారు. నీతి ఆయోగ్ నిర్దేశించిన పారామీటర్ల మేరకు లక్ష్యసాధనలో రాష్ట్ర స్థాయిలో జిల్లా రెండో స్థానంతో సిల్వర్ మెడల్ సాధించింది. నీతి అయోగ్ అవార్డులు జిల్లాకు రావడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషికి లభించిన గౌరవమని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ నీతి అయోగ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంపూర్ణతా అభియాన్ కార్యక్రమంలో జిల్లా మెరుగైన ఫలితాలు సాధనలో ముందుందని ఆయన తెలిపారు. సంపూర్ణతా అభియాన్ లో భాగంగా రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన మన జిల్లా మూడు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. జిల్లాలోని మహాముత్తారం, పలిమెల బ్లాక్స్ ను యాస్పిరేషనల్ బ్లాక్ గా ఎంపిక చేసి ఆయా మండలాల్లో చేస్తున్న అభివృద్ధికి మూడు అవార్డులు వచ్చినట్లు తెలిపారు.
గర్భిణులకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, పాఠశాలలకు విద్యుత్ సదుపాయం, స్వయం సహాయక సంఘాలకు వృత్తి శిక్షణ. కార్యక్రమాలు నిర్వహించడం, భూసార పరీక్షలు చేయడం, గర్భిణులను 100 శాతం ఏఎన్సీ నమోదులు చేయడం వంటి విభాగాల్లో మంచి ఫలితాలు సాధించడంతో జిల్లాకు సిల్వర్ మెడల్స్ ప్రకటించారని ఆయన తెలిపారు. చేసిన సేవలకు మన జిల్లాకు రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచాయని రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో మన జిల్లా అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలిపేందుకు అన్ని శాఖలు అధికారులు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మహాముత్తారం, పలిమెల మండల అధికారులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ సాధన కోసం ప్రతి ఒక్కరం ముందుకు నడుద్దాం



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 2 (నినాదం) : 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరం ముం దుకు నడుద్దామని యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర కో-కన్వీనర్ విజయేంద్ర సాగర్ పిలుపునిచ్చారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా బహుజన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఎన్నికల వాగ్దానంలో కామారెడ్డి డిక్లరేషన్లు వాగ్దానం చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు అవుతున్న కాలయాపన చేస్తున్నారని అన్నారు. బిసి డిక్లరేషన్ ప్రకటించకపోవడంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందిస్తూ ఎన్నికల్లో ప్రకటించిన హామీని వెంటనే అమలు పరచాలని, బహుజన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేస్తూ బీసీ సమాజాన్ని చైతన్యపరిచారని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా రైల్ రోకో నిర్వహిస్తామని ప్రకటించడంతో తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశం నిర్వహించి 42 శాతం రిజర్వేషన్ ను ఆమోదించడం జరిగిందని చెప్పారు. ఈ ఆర్డినెన్స్ గవర్నర్ కు పంపడం, గవర్నర్ న్యాయ సలహాలు తీసుకుంటామని బీసీ ఆర్డినేన్స్ ప్రతులను రాష్ట్రపతి కార్యాలయానికి పంపారని పేర్కొన్నారు. వెంటనే 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద 72 గంటల నిరాహార దీక్షలు ఈ నెల 4, 5, 6, 7 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని, ఈ నిరాహార దీక్షల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. వనపర్తి జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఈ నిరాహార దీక్షను విజయవంతం చేయాలని, దీక్షకు సంఘీభావం ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకురాలు కే. అనిషా, శ్రీనివాసులు సాగర్, తెలంగాణ జాగృతి నాయకులు సయ్యద్ కలాం పాషా, వెంకటేష్, విజయ్ ముదిరాజ్, సర్దార్ బేగ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలే

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): ఆరోగ్యమే మహాబాగ్యమని, కోర్టులో పనిచేసే న్యాయవాదులు, ఉద్యోగులు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు అన్నారు. అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో శనివారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధునిక యుగంలో బిజీ జీవితాలను గడుపుతున్న తరుణంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. బి.పి, షుగర్, ఈ.సి.జి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రవణ్ రావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, మేడికవర్ హాస్పిటల్, శరత్ కంటి హాస్పిటల్ డాక్టర్లు వారి సిబ్బంది, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి



**చెన్నూరు ఆగస్ట్ 2 (నినాదం న్యూస్)** చెన్నూరు నియోజకవర్గంలో పాలు పలు కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి చెన్నూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రూ,19 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేశారు మరియు మందమరి రామకృష్ణాపూర్ కాకతీయ కాలనీలోనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనంను ప్రారంభించి అనంతరం విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి డా,వివేక్ వెంకటస్వామి ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు అవసరమైన వనరులు, మంచి వాతావరణం కల్పించడమే మా లక్ష్యం ఈ గ్రంథాలయం విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించే కేంద్రంగా నిలవనుందాని పేర్కొన్నారువిద్యను ప్రోత్సహించడంలో పాఠశాలల పాత్ర ఎంతో ముఖ్యమైందని, ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు....



## 5 నుంచి 8 వరకు కలెక్టరేట్‌లో ఆధార్ సవరణ

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 02(నినాదం):** ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్ ఆవరణ లో ఆధార్ సవరణ మరియు నూతన ఆధార్ కార్డు కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ (ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం మరియు డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్(అడ్రస్,మొబైల్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్,పేరు)50 రూపాయల రుసుము చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. నూత^నంగా ఆధార్ కార్డు పొందేందుకు కావాల్సిన ధృవ పత్రములు మీసేవ ద్వారా అడ్రస్ తో జారీ చేయబడిన బర్త్ సర్టిఫికెట్,తల్లి లేదా తండ్రి అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా నివాస సర్టిఫికెట్,బ్యాంకు పుస్తకం,పోస్టల్ బుక్ తో సహా అటెస్టడ్ దరఖాస్తు ఫారం ఉండాలని, ఆధార్ కార్డు లో పేరు అక్షరాల సవరణ, పొరపాట్ల సవరణకు ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా పాన్ కార్డు లేదా ఎస్.ఎస్.సి మార్కుల మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా మైనర్ ఐతే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్ , పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు ఉండాలని, పూర్తిగా పేరు మార్పు కోసం గెజిట్ చేసి ఉండాలని,ఆధార్ కార్డు లో డేట్ ఆఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్,21 సంవత్సరాల పైబడిన వారికి ఫోటో తో కూడిన మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్ పోర్ట్ ఉండాలని అన్నారు.

ఆధార్ కార్డు లో సవరణలు లేదా కొత్త ఆధార్ కార్డు దరఖాస్తు కొరకు తమ ఒరిజినల్ ధృవ పత్రములు తప్పనిసరిగా తీసుకొని రావాలని,కలెక్టరేట్ లో ఏర్పాటు చేసే ఆధార్ సవరణ మరియు నూతన ఆధార్ కార్డు ను ప్రజలు, ఉద్యోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముఖ గుర్తింపు.. పారదర్శకతకు పెద్దపేట

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 2(నినాదం):** ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు హాజరు నమోదుకు పారదర్శకతను పెంచడానికి ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. ఆగస్టు 1 నుంచి ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టం నమోదుకు ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో ఉదయం, సాయంత్రం మొబైల్ లోని యాప్ ద్వారా ఆధార్ నమోదు చేయాలి. దీంతో శనివారం అన్ని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ముఖ గుర్తింపు ద్వారా ఉదయం పాఠశాలకు వచ్చిన తర్వాత, విధులు ముగించుకొని పాఠశాలలను ఇంటికి వెళ్లే



సమయంలో మరోసారి యాప్ లో హాజరు నమోదు చేశారు.

## సింగరేణి గనిలో ప్రమాదం.. కార్మికుడు మృతి

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 2 (నినాదం)** సింగరేణిలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన గనుల్లో కార్మికులకు రక్షణ లేకుండా పోయింది. నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూ కార్మికులను కలవరపెడుతుంది. తాజాగా మందమర్రి కేకే



5 గనిలో జరిగిన ప్రమా దంలో రాసపల్లి శ్రావణ్ కుమార్ (32) కార్మి కుడు మృతి చెందాడు. రామకృష్ణాపూర్ కు చెందిన శ్రావణ్ జనరల్ అసి స్టెంట్, యాక్టింగ్ ఎస్ డి ఎల్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తు న్నారు. శుక్రవారం సాయంత్రం ఎస్ డి ఎల్ యంత్రం మరమ్మతులు చేస్తున్నాడు. 20 డిప్ 32 అప్ లెవల్ వద్ద ఆకస్మికంగా సైడ్వాల్ కూలింది. దీంతో బొగ్గు పొరలు, యంత్రం మధ్య ఇరుక్కుపోయిన శ్రావణ్ తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నారు. ప్రమాద విషయాన్ని తోటి



కార్మికులు వెంటనే అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. అప్రమత్తమైన అధికా రులు క్షతగా త్రుడిని మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యలో మృతి చెందారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మృతదేహానికి నివాళులర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తితో పాటు రక్షణకు అధిక ప్రాధా న్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రమాద బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీఎండీని ఆదేశించారు.

## పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మహిళల కోసం ప్రత్యేక పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు కృషి**

**ఆర్.ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు**

**పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**



**మంథని ఆగస్టు 02 (నినాదం):** పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. శనివారం మంథని పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డుల జారీ చేయాలని ప్రతిపక్షంలో అనేక సందర్భాలలో ధర్నాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులకు నూతన రేషన్ కార్డులతో పాటు 50 నుంచి 60 రూపాయల విలువ చేసే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. దొడ్డు బియ్యం సరఫరా చేయడం ద్వారా రీసైక్లింగ్ గుర్రె అక్రమార్కులు మాత్రమే బాగు పడ్డారని, నేడు సన్న బియ్యం సరఫరా పేద ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం కోసం పెద్ద ఎత్తున ఆదర్శ పాఠశాలలను మన హయాంలో ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. వేములవాడ రాజన్న, కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి, సమక్క సారలమ్మ జాతర వెళ్లడానికి, రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేసేందుకు ఆర్టీసీ బస్సుల్లో ప్రభుత్వం సౌకర్యం కల్పించిందని అన్నారు. పేద ప్రజల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాల పథకం డబ్బులను గత ప్రభుత్వం జమ చేయ లేదని మంత్రి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమం మళ్ళీ ప్రారంభించామని అన్నారు. మహిళలు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందేందుకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్క్ మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు వ్యాపార నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు వీ-హబ్ ఉప కేంద్రం పెద్దపెల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద డైయిరీ, పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. మహిళలకు మంథని లో కుట్టు మిషన్ శిక్షణ అందిస్తున్నామని, రాబోయే కాలంలో కొన్ని కంపెనీలను ఇక్కడ ఏర్పాటు ప్రతిపాదనలు ఆలోచిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టామని అన్నారు.ప్రైవేట్ రంగంలో యువతకు ఉపాధి కల్పించాలని గతంలో ఎన్నడు లేని విధంగా భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం జరిగిందని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో మొదటి దశలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు ఇల్లు చేరేలా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని, ప్రతి సంవత్సరం నూతనంగా ఇండ్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. అడవి సోమన పల్లి లో 200 కోట్లు ఖర్చు చేసి కార్పొరేట్ స్థాయికి దీటుగా ఉండేలా ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం చేస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గత 20 నెలల కాలంలో ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.అనంతరం రామగిరి, మంథని, ముత్తారం, కమాన్ పూర్ మండలాలకు చెందిన 2389 స్వశక్తి మహిళా సంఘాలకు 2 కోట్ల 37 లక్షల వడ్డీ రాయితీ చెక్కు, సహజంగా మరణించిన 17 మంది సంఘ సభ్యులకు 14 లక్షల 66 వేల 344 రూపాయల లోన్ బీమా చెక్కు, ప్రమాదవశాత్తు మరణించిన ఒక మహిళా సంఘ సభ్యురాలి కుటుంబానికి 10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు, 385 శివశక్తి మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.

## కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే మున్సిపల్ పరిశుభ్రత

**మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

**మున్సిపల్ కార్మికుల కోసం వైద్య శిబిరం**

**సుల్తానాబాద్, ఆగస్టు 02(నినాదం):** మున్సిపల్ కార్మికులుఆరోగ్యంగా ఉంటేనే మున్సిపల్ పరిశుభ్రత గా ఉంటుందని మున్సిపల్ కమిష నర్ తిప్పరాజు రమేష్ స్పష్టం చేశారు. వారి ఆరో గ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అన్నా రు.శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాల యంలోవంద



రోజులప్రణాళికలోభాగంగా మున్సి పల్ కార్మికులకు,సిబ్బందికి,ఆర్పీలులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి,వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛత పై తొలి అడుగు వందరోజుల ప్రణాళిక ను పురస్కరించుకొని ప్రజలందరియోగక్షేమాలు చూసే మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంటుందని పేర్కొన్నారు. వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కా ర్యాలయంలో వైద్య సేవలు నిర్వహించి ఉచితం గా మందులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అలీమొద్దీన్, ఏఈ రాజ్ కుమార్, వార్డు ఆఫీసర్స్,వైద్య సిబ్బంది డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ సింధుజ, శ్రీనివాస్ , స్వ ప్న , హెచ్ వివిఎలెజబెత్,ఏఎన్ఎం సరస్వతి, వి నోద,ఆశాలు మరియమ్మ,రమ, స్వప్న,రమశాని టరీ ఇన్స్పెక్టర్ నాగరాజు మున్సిపల్ సిబ్బంది శ్రావణ్ కుమార్,రాజ్ కుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా హెల్త్ వైద్య శిబిరం

**ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్**

**మంథని, ఆగస్టు 2( నినాదం):** పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ (సోమాజిగూడ) వారి సౌజన్యంతో ఆదివారం మంథని పట్టణం లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించే ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను వినియోగించుకోవాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్ తెలిపారు. ఇట్టి మెగా హెల్త్ క్యాంపును రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేస్తారన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎముకలు,గైనకాలజీ,గ్యాస్ట్రో, గుండె తో పాటు



వివిధ విభాగాల స్పెషలిస్ట్ డాక్టర్ల చే పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఉచితంగా బిపి, జిఆర్‌బిఎస్, ఇసిజి, బిఎమ్‌డి సౌకర్యం కల్పిస్తున్నామ న్నారు. కావున మంథని పట్టణ, మంథని ప్రాంత ప్రజలు పరిసర మండలాల ప్రజలు వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న వారు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను ఉ వ యో గిం చు కొ ని సద్వినియోగపరచు కోవాలని నల్మాసు ప్రభాకర్ కోరారు.

## పేద మహిళ అంత్యక్రియలకు ఆర్థిక హాయం అందజేత

**సుల్తానాబాద్, ఆగస్టు 02(నినాదం):** నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ అంత్యక్రి యలకు పెద్దపల్లి జిల్లా బిసి సంక్షేమ సంఘం అ ధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని నిరూపిం చుకున్నాడు. సుల్తానాబాద్ మండలం నిరుకు ల్లలో నిరుపేద కుటుంబానికి చెందిన ఉయ్యాల శంకరమ్మ అనా రోగ్యంతో మరణించగా స్థానిక బి ఆర్ ఎస్ నా యకులు వీరన్న గౌడ్ సంప్రదించగా స్పందించి బి సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ దహన సంస్కారాలకు 2వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా తాళ్ళపల్లి మ నోజ్ గౌడ్ మీడియా తో మాట్లాడుతూ ఎక్కడ ఆ పద ఉన్న, అవసరం ఉన్న అక్కడ తాళ్ళపల్లి మ నోజ్ గౌడ్ ఉంటాడు అని, ప్రతి గ్రామం లో స్థానిక నాయకుల ద్వారా గత 6 ఏళ్లుగా నిరుపేదలకు పెళ్లి, విద్యా ,వైద్యం, సహకారాలను అందిస్తున్నా మన్నారు.

## మంథని కవయిత్రికికి సినారె సాహిత్య పురస్కారం

**మంథని ఆగస్టు 2 (నినాదం):** ప్రముఖ కవయిత్రి అరుణ నారదభట్ల ప్రతిష్ఠాత్మక సినారె సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రముఖ సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ మహాకవి సినారె కళా పీఠం ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. సినారె 94 వ జయంతి సందర్భంగా ఈనెల 3న (ఆదివారం) ఆమెకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన అరుణ ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఆమె ఇప్పటికే రెండు వచన కవితా సంపుటాలను వెలువరించారు. 2016లో ఇన్నాళ్ల మౌనం తర్వాత, 2022లో లోపలి ముసురు పేరుతో కవితా సంపుటాలను ప్రచురించారు. మరో వచన కవితా సంపుటి ముద్రణకు సిద్ధంగా ఉంది. నా అమర్ నాథ్ యాత్ర పేరుతో ఒక ట్రావెలాగ్‌ను ఆమె వెలువరించారు.



పద్య రచనలోనూ ఆమెది అందెవేసిన చేయి. 500కు పైగా అంశాలపై ఆమె ఛందోబద్ధ పద్యాలు రచించారు. అనంత ఛందస్సౌరభాలు శీర్షికన వెలువడిన పద్య సంకలనంలో వంద వృత్తాలతో వంద మంది కవుల పద్యాలు ఉండగా వాటిలో అరుణ పద్యాలకూ చోటు దక్కింది. వచన కవిత్వంలో ఆమెది ప్రత్యేకశైలి. ప్రకృతికి సంబంధించిన అంశాలు, తాత్విక, సామాజిక అంశాలు, మానవ సంబంధాలు, టెక్నాలజీ పరు గులో మారుతున్నజీవన విధానాలపై ఆమె లోతైన కవితలు రచిస్తుంటారు. అనేక పత్రికల్లో ఆమె రాసిన కవితలు అచ్చయ్యాయి. అరుణ భర్త ఎం.నారా యణ శర్మ ప్రముఖ సాహిత్య విమర్శకు లు. అరుణ సినారె పురస్కారానికి ఎంపిక కావడం పట్ల సమైక్య సాహితీ సహా పలు సాహితీ సంస్థలు హర్షం ప్రకటిం చాయి.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 02(నినాదం)** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.శనివారం ముత్తారం పి.హెచ్.సి సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను,స్టాఫ్ అటెండెన్స్ పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఎంత మంది ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని, ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని,సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.ల్.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అమరేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**చెన్నూర్ ఆగస్ట్ 2 (నినాదం న్యూస్)** చెన్నూర్ పట్టణంలోని ఐదవ వార్డ్ జోగిని కాలనీకి చెందిన మాల్లో రమేష్ తల్లి ఇటీవలే అనారోగ్యంతో మరణించగా రమేష్ కుటుంబ సభ్యుల దగ్గరికి వచ్చి పరామర్శించి దినకర్మకు తగిన సహాయం కింద 2000 రూపాయలు అందచేసిన ఆరవ వార్డ్ మాజీ కౌన్సిలర్ నాసిమా బేగం భర్త బిఆర్ఎస్ నాయకులు ఆరిఫ్ ఆర్థిక సహాయం అందజేశారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థిని ఎంపిక

**అభినందించిన ఐపిఎస్ అధినేతలు**

**మాటేటి కృష్ణప్రియ, సంజీవ్ కుమార్**

**సుల్తానాబాద్, ఆగస్టు 02(నినాదం):** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీ లకు ఐపీఎస్ పాఠ శాల విద్యార్థిని ఎంపికైనట్లు పాఠశాల యజమా న్యం పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననుంది. జులై 19న రామగుండంలోని జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా అ



థ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో 14 సంవత్సరాల బాలికల విభాగంలో కె శ్రీనిధి 60 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయింది. ఎంపికైన విద్యార్థినిని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఎంపికైన విద్యార్థిని ఈనెల 3వ తేదీన హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, సతీష్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్కే 5 గని.. ఆదర్శం

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 2 (నినాదం)** సింగరేణి భూగర్భ గనుల్లో ఆర్కే 5 గని జూలై మాసంలో 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి ఆదర్శంగా నిలిచిందని శ్రీరాంపూర్ జీయం శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం గని ఆవరణలో జూలై నెలలో 100 శాతం టార్గెట్ సాధించిన ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా గనికి ప్రత్యేక గుర్తింపు ఉంద న్నారు. ఉత్పత్తి, రక్షణలోనే కాదు స్వచ్ఛపక్వాడ్ , పర్యావరణ పరిరక్షణ ఇతర సామాజిక కార్యక్రమాల్లో ఉద్యోగులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. నిరంతరం సమీక్షిస్తూ గ్రూప్ ఏజెంట్ , మేనేజర్ లకు తగు సూచనలు చేస్తుండగా వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ టార్గెట్ సాధించటంలో ముఖ్య పాత్ర పోషించిన ఏజెంట్ , మేనేజర్ లకు శుభాకాంక్షలు తెలిపారు. జులై నెలలో అధిక ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన రిలే ఉద్యోగులను ప్రోత్సాహక బహుమతులతో అభినందించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, గ్రూప్ ఇంజనీర్ శ్రీనివాస భట్టాచార్య, రక్షణ అధికారి శివయ్య, సంక్షేమ అధికారి హరికృష్ణ, పిట్ ఇంజనీర్ శ్యామ్, అసిస్టెంట్ మేనేజర్లు రాందాస్ , వినయ్ రెడ్డి, పిట్ సెక్రెటరీ నర్సింగా రావ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక పాలనలో పారిశుధ్యం అస్తవ్యస్తం







**పేరుకుపోయిన వ్యర్థాలు, చెత్తాచెదారం**

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 2(నినాదం):** జిల్లాలో పాలకవర్గాల గడువు జనవరి 26న ముగిసింది. మంచిర్యాల కార్పొరేషన్, క్యాతనపల్లి, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, చెన్నూరులో ప్రత్యేక అధికారిగా కలెక్టర్ కుమార్ దీపక్ బాధ్యతలు చేపట్టారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు దిశా నిర్దేశం చేస్తారు. వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రత పాటిస్తే కలిగే ప్రయోజనాలను వివరిస్తారు. అదే యంత్రాంగం నిర్లక్ష్యంతో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా మారింది. కొన్ని ప్రాంతాల్లో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ లేకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే కనిపిస్తుంది. డ్రైనేజీల్లో వ్యర్థాలు నిండి కంపు కొడుతున్నాయి. వర్షాకాలం కావడంతో. దోమలు బెడద చెత్త కుప్పలతో పలు ప్రాంతాలు దుర్వాసన వెదజల్లుతున్నాయి. కొన్ని చోట్ల పందులు, కుక్కలు చెత్తకుప్పలను చిందరవందర చేస్తుండటంతో రోడపై చెత్తతో దర్శనమిస్తున్నాయి. దుర్వాసనతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**చెన్నూరులో..**

చెన్నూరు మున్సిపాలిటీలోని జగన్నాథ ఆలయం సమీపంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి చెత్త చెదారంతో మురికి కూపంగా మారాయి. దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. దీంతో భక్తులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**నస్పూర్‌లో ...**

నస్పూర్ పట్టణంలో పలు కాలనీలు బయట నుంచి చూస్తే బహుళ అంతస్తులు, అందాల మేడలు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. కానీ లోపలికి వెళ్లి పరిశీలిస్తే సమస్యలు అదే స్థాయిలో దర్శనమిస్తున్నాయి. పురపాలక సంఘం నుంచి కార్పొరేషన్ మారిన ఎక్కడి సమస్యలు అక్కడే కనిపిస్తున్నాయి పటేల్ కాలనీలో మురుగు కాలువలు లేక మురుగు నీరు నిలవడంతో పాటు చుట్ట ప్రక్కల నివాసాలకు చేరుతుంది. దీంతో దుర్వాసన వెలువడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయి.

## మృతి చెందిన కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్

**చెన్నూరు ఆగస్టు 2 (నినాదం న్యూస్):** మందమర్రి ఏరియా కే కే 5 గనిలో నిన్న రాత్రి సెకండ్ షిఫ్ట్ లో సైడ్ ఫాల్ కూలి మృతి చెందిన యాక్టింగ్ ఎస్డియల్ కార్మికుడు రాస ఎల్లి శ్రావణ్ కుమార్ బౌతిక ఖాయాన్ని రామక్రిష్ణపూర్ ఏరియా ఆస్పత్రిలో సందర్శిం చి నివాళులర్పించిన కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.మాట్లాడుతూ మృతి చెందిన కార్మికుని కుటుంబాన్నీ పరామర్శించి అండగా ఉంటానని భరోసా కల్పించిన మంత్రి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా తో పాటుగా సింగరేణి సంస్థ నుంచి అన్ని బెనిఫిట్స్ వచ్చేలా చూస్తామని హామీ కే కే 5 గనీ సందర్శించి ప్రమాదం జరిగిన తీరును...గనిలోపల రక్షణ ఏర్పాట్ల గురించి కార్మికులను అడిగి తెలుసుకున్న మంత్రి సింగరేణి జిఎం పై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి కార్మికుల రక్షణ తో కూడిన ఉత్పత్తి సాధించాలని సింగరేణి అధికారులకు ఆదేశాలు సింగరేణి సంస్థకు లాభాలే కాదు సింగరేణి కార్మికులు ప్రాణాలే ముఖ్యం గని పైన సింగరేణి కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మంత్రి త్వరలో సీఎం రేవంత్ రెడ్డి



సింగరేణి అధికారులతో కార్మికుల సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తాం అని అన్నారు..

# ఓబీసీ రిజర్వేషన్ల అమలుకు కట్టుబడి ఉన్నాం

**బీజేపీకి చిత్తశుద్ధి లేదు**

**దేశ రాజధానిలో అర్డినెన్స్ జాప్యంపై ధర్నా చేస్తాం**

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మల్హార్, (నినాదం):** ఓబీసీ 42శాతం రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం తాడిచెర్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్‌ల అమలుకు కేంద్రం అడ్డుపడుతోందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. వెనుక బడిన తరగతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి ఆమోదం కోసం రాష్ట్రపతికి పంపించగా ఇప్పటి వరకు ఆమోదం లభించలేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ కోసం కేబినెట్ లో శాసన సభ్యులంతా నిర్ణయించి ఆర్డినెన్స్ తెచ్చిన ఇంకా గవర్నర్ ఆమోదం లభించలేదని తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలకు బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే బీసీ బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీసీ బిల్లు, ఆర్డినెన్స్ ఆమోదంలో జాప్యానికి నిరసనగా ఈనెల 5,6,7న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని నిర్ణయించామని తెలిపారు. అయితే గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అప్పుడు బీసీ రిజర్వేషన్ చట్టం చేయకుండా ఇవాళ మొసలి కన్నీరు కారుస్తూ రాజకీయ లబ్ధి కోసమే నిందలు వేస్తూ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని బలహీనం చేసేలా వ్యవహరిస్తోందని ఆయన అన్నారు.

**రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...**

ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం తాడిచర్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మల్హార్ మండలంలో తాడిచర్ల ప్రధాన కేంద్రంగా ఉందని, ఈ గ్రామంలో రైతుల సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన సహకార సంఘ కార్యాలయం, గోదాం భవనం, రూ.25 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనం, రూ.7.80 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి రైతు వేదిక వరకు నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు, రూ.3.5 లక్షలతో పిఎసిఎస్ వద్ద నిర్మించనున్న ఆర్చిగేట్ నిర్మాణ పనులకు, 12 లక్షలతో నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయ ప్రహరి గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సహకార సంఘం కార్యాలయం ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంత రైతులకు బ్యాంకు సేవలు, వ్యవసాయ రుణాలు మంజూరు సులభతరం అవుతుందన్నారు. బ్యాంకులో లాకర్లు వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాడిచర్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తాడిచర్ల జూనియర్ కాలేజీలో చదువుకున్న విద్యార్థులు ప్రదానంగా బాలికలు పట్టణాలకు వెళ్లి ఉన్నత చదువుతున్నారని అభినందించారు. అధునాతన హంగులతో గ్రంథాలయం ఏర్పాటు ద్వారా విద్యార్థులకు, ప్రజలకు అవసరమైన పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ వనరులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, సింగిల్ విండో చైర్మన్ ఇర్పా మొండయ్య, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబూరావు, మహాదేవపూర్ ఏడీఏ శ్రీవ్యాల్, తహసీల్దార్ రవి, తదితరులు పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాలకు సైతం

# నాణ్యమైన విద్యుత్

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు2(నినాదం):** రాష్ట్రంలోని ప్రతి మారుమూల ప్రాంతాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం వనపర్తి జిల్లాలోని చిన్నంబావి మండలం వెలటూరు గ్రామంలో రూ.2.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫారుకి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ అందించడంలో భాగంగానే నేడు వెలటూర్ గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. దీనితో పాటు పానగల్ మండల పరిధిలో రూ.49.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి, పానగల్ మండలం జమ్మాపూర్ గ్రామంలో రూ.2.02 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి నేడు కొల్లాపూర్ లో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.పానగల్ మండలంలో 132/33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయి ప్రారంభిస్తే అక్కడి నుండి కొత్తగా మరో (15)33/11 సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుసంధానం చేయవచ్చన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని మైలారం, మాచుపల్లి, పస్పుల, పెద్దకొత్తపల్లి మండల పరిధిలో వెన్నంచర్ల, మరికల్ గ్రామాలకు సంబంధించిన మరో 4 సబ్ స్టేషన్లకు కొల్లాపూర్ లో శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. వెలటూర్ గ్రామంలో రూ.2.2 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 33/11 కెవి సబ్ స్టేషన్ ద్వారా 3 ఫీడర్ల తో 950 బోరుబావులు, 600 డొమెస్టిక్ కనెక్షన్లు ఇవ్వడానికి ఉపయోగపడుతుందని, మూడు ఫీడర్ల కింద 6 గ్రామాలు వెలటూర్, చిన్న మహదేవ్, అయ్యవారిపల్లి, కాలురు, వెంకటంపల్లి, సోలీపూర్ గ్రామాలకు మూడు ఫేజ్‌ల నాణ్యమైన విద్యుతు అందుతుం దని, ఆయా గ్రామాల పరిధిలోని గృహ, వ్యవసాయ భూములకు కరెంట్ కష్టాలు తీరనున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఇంచార్జి సుబ్రమణ్యం, టి.జి.ఎస్.పి.డి.సి ఎల్ ఎస్.ఈ యు. బాలస్వామి, డి.ఈ శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, జూపల్లి అరుణ్, రాజేంద్ర ప్రసాద్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**వెల్గటూర్, ఆగస్ట్02(నినాదం):** ప్రజా సంక్షేమం కోసం అవసరమైన పథకాలు అందించి ప్రజాభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ,కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.వెల్గటూర్,ఎండపల్లి మండలాలలోని సుమారు 2750 మంది లబ్ధిదారులకి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా అందించలేదని, పేదలకు కావలసిన సంక్షేమ పథకాల గురించి ఏనాడు పట్టించుకోలేదని, తెరాస ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు అందని ద్రాక్ష లాగే ఉండేవని,ఆ దిశగా గత ముఖ్యమంత్రి గాని, మంత్రులు గానీ,ఏ ఒక్క తెరాస నాయకుడు కూడా ఆలోచించలేదని విమర్శించారు.నేటి ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు.పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం,నూతన రేషన్‌కార్డుల మంజూరి, కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాని దేనని కొనియాడారు. జగిత్యాల జిల్లాలో సుమారు రెండు లక్షల మంది లబ్ధిదారులు రేషన్‌కార్డు ద్వారా ప్రయో జనం పొందుతున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు,200 యూనిట్ల ఉచిత కరెంటు, దివ్యాంగులకు ఉపకరణాలు, తదితర సంక్షేమ పథకాల అమలుతో పేద ప్రజలలో ఆనందం వెళ్ళువిరుస్తుందని,పదేళ్లు అధికారంలో ఉన్న తెరాస ప్రభుత్వం చేయలేని పనులను కేవలం అధికారంలోకి వచ్చి 18 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. అనంతరం ఆగస్టు 1నుంచి 7వరకు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాలు అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. మొక్కట్రావ్ పేట గ్రామానికి చెందిన దివ్యాంగునికి ప్రభుత్వం ద్వారా మంజూరైన నూతన స్కూటీ ని అందజేశారు.నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అర్హులైన అభ్యర్థులు మీ సేవా ద్వారా అప్లై చేసుకో వాలని, ఉమ్మడి మండలంలో దాదాపుగా 2750 నూ తన రేషన్‌కార్డుల మంజూరితో సుమారు11,000 మంది లబ్ధి పొందుతున్నారని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో కృపాకర్, ఆర్ఐలు, సిబ్బంది, మండల కాంగ్రెస్ నాయకులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రజలు,పాల్గొన్నారు.

NINADAM CINEMA

## అవార్డు గ్రహీతలకు చిరంజీవి శుభాకాంక్షలు



71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హనుమాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.. ' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు. అలానే బాలయ్య నటించిన భగవంత్ కేసరి చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తన పోస్ట్‌లో అవార్డులు గెలుచుకున్న వారికి సంబంధించిన లిస్ట్ కూడా పెట్టారు. తెలుగు సినిమా విజేతలకు ప్రత్యేక అభినందనలు. భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని చిరు అన్నారు.




దూసుకుపోతున్న

# సైయారా మూవీ

**సైలెంట్‌గా కలెక్షన్లు రాబడుతున్నట్లు వెల్లడి**

అహన్ పాండే, అనీత్ పడ్డా జంటగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్-టైనర్ 'సైయారా' మూవీ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. ఈ ప్రేమకథా చిత్రం ప్రస్తుతం మూడో వారంలోకి అడుగు పెట్టింది. శుక్రవారం 'సన్ ఆఫ్ సర్దార్ 2' , 'ధడక్ 2' విడుదలైనప్పటికీ 'సైయారా'కు ప్రేక్షకుల్లో ఆదరణ తగ్గలేదు. ఈ చిత్రం 15 రోజుల్లో దాదాపు రూ.284 కోట్లను రాబట్టింది. ఈ వారాంతానికి రూ.300 కోట్లు- వసూలు చేస్తుందని మార్కెట్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. 'సైయారా' రెండో వారంలో 107.75 కోట్లను రాబట్టింది. బాలీవుడ్‌లో రెండో వారంలో అత్యధిక వసూళ్లు సాధించిన పదో చిత్రంగా నిలిచి రికార్డు సృష్టించింది. 'ది కశ్మీర్ ఫైల్స్' (రూ.108.97 కోట్లు-), 'దంగల్' (రూ.115.96 కోట్లు-), జవాన్ (రూ.125.46 కోట్లు-) చిత్రాలు 'సైయారా' కంటే ముందున్నాయి. మొదటివారంతో పోల్చుకుంటే.. రెండో వారంలో కలెక్షన్లు కాస్త తగ్గినప్పటికీ.. మూడోవారమూ విజయవంతంగా ప్రదర్శితమయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అజయ్‌దేవ్‌గన్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2', సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్ర పోషించిన 'ధడక్ 2'కు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనే దక్కుతోంది. ఇది జులై 18న విడుదలైన 'సైయారా'కు కలిసివస్తోంది.

# చెప్పే తెగుద్ది..

**అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్**



టాలీవుడ్ నటి, యాంకర్ అనసూయ కొందరు యువకులకు అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కపూరంలోని ఓ షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన అనసూయని కొందరు ఆకతాయిలు కామెంట్లు- చేయడం మొదలుపెట్టారు. దీంతో అనసూయ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య కుటుంబసభ్యులను ఇలాగే కామెంట్లు చేస్తే ఊరుకుంటారా. పెద్దవాళ్లకి మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పలేదా అంటూ అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.



నా సామి రంగా..

# ఏం అందం

కన్నడ ముద్దుగుమ్మ ఆషికా రంగనాథ్ మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. తెలుగులో అమిగోస్, నా సామి రంగ సినిమాలతో అలరించిన ఈ అమ్మడు ఆ సినిమాలు నిరాశ మిగల్చడం తో మళ్లీ కన్నడంలో బిజీ అయింది. అక్కడ నుంచి తిరిగి టాలీవుడ్‌లో విశ్వంభర సినిమాతో ఎంట్రీ కి సిద్ధం అయింది. విశ్వంభర సినిమాలో త్రిష మెయిన్ లీడ్ కాగా, ఆషికా సెకండ్ హీరోయిన్‌గా కనిపించబోతున్నట్లు సమాచారం అందుతోంది. వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న విశ్వంభర సినిమా ఈ అక్టోబర్ లేదా నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ వర్క్ చివరి దశలో ఉన్నట్లు దర్శకుడు వశిష్ట ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. విశ్వంభర సినిమాపై ఆషికా చాలా ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఆషికా రంగనాథ్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఆషికా స్కిన్ షో చేయకుండానే చాలా అందంగా కనిపిస్తూ ఉంటుంది. సాధారణంగా హీరోయిన్స్ స్కిన్ షో చేస్తేనే ఆ ఫోటోలకు రీచ్ ఉంటుంది. కానీ ఆషికా ఇలా పద్దతైన ఔట్ ఫిట్‌లోనూ చాలా అందంగా కనిపించడం ద్వారా ఎక్కువ రీచ్‌ను సొంతం చేసుకుంటుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాలు చేసిన ఆషికా రంగనాథ్ ఆకట్టుకునే అందం కారణంగా మరిన్ని ఆఫర్లు సొంతం చేసుకుంటుంది. సింపుల్ పాత్రలకు మోస్ట్ వాంటెడ్ ఛాయిస్ ఆషికా అనడంలో సందేహం లేదు. అందుకే ఆమెను మళ్లీ మళ్లీ పలువురు ఫిల్మ్ మేకర్స్ తమ సినిమాల్లో నటింపజేయడం చూస్తూ ఉంటాం. ముందు ముందు టాలీవుడ్‌లో ఈమె బిజీ స్టార్‌గా మారడం ఖాయం.

# ఓజీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ విడుదల




టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ అభిమానులను అలరించాయి ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ ఓజీ ఫైర్ స్ట్రోమ్ ని విడుదల చేశారు మేకర్స్. థమన్ సంగీతం అందించిన ఈ పాటకు థమన్ ఎస్ , నజీరుద్దీన్ భరతరాజ్ , సిలంబరసన్ టిఆర్ (శింబు) , దీపక్ బ్లూ, రాజా కుమారి కలిసి పాడారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741